
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
30-8-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 209 పేజీలు: 12 వెల: 6.50

**నేతాజీ అస్థికలను భారత్‌కు రప్పించాలి: బోస్ కుమార్తె** 5లో

**పాట్నాలో బిజెపి, కాంగ్రెస్ బాహా బాహీ**


శుక్రవారం పోలవరం వద్ద గోదావరి ఉధృతి


విజయవాడ ప్రకాశం బ్యారేజ్ వద్ద కృష్ణమ్మ పరవళ్లు


చందాపురం రోడ్డులో కాజ్‌వేపై పొంగుతున్న నల్లవాగు

## వరద బీభత్సం
# భారీగా పంట నష్టం

**ఇంకా ముంపులో కాజ్‌వేలు, రవాణా బంద్**

**ప్రకాశం బ్యారేజ్ వద్ద ప్రమాద హెచ్చరిక ఉపసంహారణ**

**వాగుల నుంచి వరదనీటితో దెబ్బతిన్న పంటలు**

**తెలంగాణ, గుంటూరు మధ్య స్తంభించిన రాకపోకలు**

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలకు నదులు,ఉపనదులు, వాగులు పొంగిపొర్లుతున్నాయి.ప్రస్తుతానికి వానలు తెరపి ఇచ్చినా అక్కడ కురుస్తున్నాయి. గత నాలుగు రోజులుగా కురిసిన వర్షాలు అనుహ్యంగా పంటలు దెబ్బతిన్నాయి.పెసర, మినుము, కంది,పూత దశలో ఉన్న మిర్చి,పత్తి, వేరుశనగా తుడిచిపెట్టుకుని పోయాయి. పొలాల్లో వాన నీరు ఇంకా నిలిచివుంది. ఎన్టీఆర్ ,కృష్ణా,గుంటూరు జిల్లాలో వర్షం నీరును తొలిగించే పరిస్దితి లేకుండా పోయింది.వాగుల నుంచి నీరు ఇంకా పొలాల్లో చేరుతుంది. కృష్ణానది ఎగువ దిగువ వరద నీరుచేరి పంట నష్టం వాటిల్లింది.విజయవాడ-హైదారాబాద్ జాతీయ రహదారిలో వర్షాలకు రోడ్లు దెబ్బతిన్నాయి.ఈ క్రమంలో జాతీయ రహదారుల అధికృత సంస్దయుద్ధ ప్రతిపాదికన గతుకులు,గుంతలు సరిచేస్తుంది. విజయవాడ-ఛతీస్‌గడ్ జాతీయ రహదారిలో మైలవరం దగ్గర భారీగా గతుకులు పడి,వాహనాలు వెళ్ళలేని పరిస్దితి.ఈ దారి ఎండ్ల తరబడి గతుకులు పడి వున్నా,ప్రస్తుత వానలకు దారుణంగా దెబ్బతిన్నది, కృష్ణానది ఉపనది మున్నేరుకు వరద ప్రవాహం స్దిరంగానే ఉంది.ఈ నది ముంపుకు భారీగా కూరగాయల తోటలు, ఏటూరు తీరంలో భారీగా పత్తి, మిర్చి, పునాస,అక్కడక్కడ పసుపు దెబ్బతిన్నాయి.నీరు తీసాక మళ్ళీ సాగు ప్రారంభించాల్సిందేనని రైతులు వాపోతున్నారు.నల్లవాగుపై వరద కొనసాగుతుంది. కట్టలేరు కాజ్‌వేపై వరద నీరు తీయలేదు,దాంతో ఎన్టీఆర్, గుంటూరుజిల్లా,తెలంగాణ జిల్లాల మధ్య వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసాయి, ఎడతెరిపి లేని వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.శుక్రవారం వానలు తగ్గినా లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు ఇంకా తగ్గలేదు.అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా ఓ మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. ఇప్పటికే జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఎడతెరిపిల్లిని వర్షాల కారణంగా జనజీవనానికి ఆటంకం ఏర్పడింది. చవితి ఉత్సవాలు వర్షాల్లో జరుపుకుంటున్నారు. వర్షాలు నేపథ్యంలో అమలాపురం కలెక్టరేట్‌తో సహా అమలాపురం, రామచంద్రపురం కొత్తపేట రెవెన్యూ డివిజన్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. **ఎక్కడికక్కడే చెత్త:** కాకినాడ జిల్లాలోని కేంద్ర పాలిత యానాంలో ఏకధాటిగా పడిన వర్షానికి ప్రధాన రహదారులు, పట్టణంలోని వీధులు, గణేష్ మండపాలు జలమయమయ్యాయి. ఉదయంనుండి చిన్న చిన్నగా ఉన్న వర్షం 12గంటల నుంచి 2 గంటల వరకు >>2



# ప్రపంచం ఆశలు భారత్ పైనే..

**ఇండియా అభివృద్ధిలో జపాన్ భాగస్వామ్యం**

**టోక్యోలో జరిగిన ఇండో-జపాన్ ఎకనమిక్ ఫోరం సదస్సులో ప్రధాని మోడీ**

**గాయత్రి మంత్రం పఠిస్తూ మోడీకి స్వాగతం**

**జపాన్ పెట్టుబడులు 40 బిలియన్ డాలర్లు పైనే**

**టోక్యో, ఆగస్టు 29:** ప్రపంచం అంతా భారత్‌పైనే ఆశలు పెట్టుకుందని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. విదేశీ కంపెనీలు భారత్‌లో పెట్టుబడులు పెట్టడం పెరిగిందని, పెట్టుబడులు కేవలం పెరగడమే కాకుండా రెట్టింపు అవుతుందని అన్నారు. భారత్ జపాన్ వార్షిక సదస్సు కోసం ఆ దేశంలో పర్యటిస్తున్న ప్రధాని టోక్యోలో ఇండియా జపాన్ ఎకనామిక్ ఫోరంలో పాల్గొన్నారు. జపాన్ వ్యాపార దిగ్గజాలు హాజరైన ఆ సదస్సుకు మోడీని, జపనీయులు గాయత్రి మంత్రం పఠిస్తూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ప్రధాన మంత్రి భారత్ జపాన్ మధ్య లోతైన భాగస్వామ్యాన్ని ప్రస్తావించారు. భారత అభివృద్ధి ప్రయాణంలో జపాన్ కీలక పాత్ర పోషించిందని ప్రధాని మోడీ గుర్తుచేశారు. మెట్రోలు, సెమీకండక్టర్స్, స్టార్టప్‌లు, మాన్యుఫక్చరింగ్‌లు ఇలా అనేకరంగాల్లో తోడ్పాటు అందించిందన్నారు. ఇప్పటికే జపాన్‌సంస్థలు భారత్‌లో 40బిలియన్ డాలర్లకన్నా ఎక్కువ పెట్టు బడులు పెట్టినట్లు చెప్పారు. భారత్‌లో ఆర్థిక, రాజకీయ స్థిరత్వం నెలకొందన్న మోడీ ప్రపంచంలో 3వ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అవతరించబోతోందని వివరించారు. >>2



# ఉరకలేస్తున్న గోదావరి ఉపనదులు..

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగస్టు 29, ప్రభాతవార్త:** అల్పపీడన ప్రభావంతో ఎగువన కురు స్తున్న వర్షాలకు గోదావరికి భారీగా వరదనీరు చేర డంతో గోదావరి ఉపనదులు >>2



# వచ్చేస్తోంది బుల్లెట్ రైలు

**హైదరాబాద్-చెన్నై కారిడార్ వయా సిఆర్డీయే మీదుగా అమరావతికి రైలు**

**ఎలైన్‌మెంట్‌కు ప్రాథమిక ఆమోదం**

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీ రాజధాని అమరావతి మీదుగా బుల్లెట్ రైళ్ళు దూసుకువెళ్తాయి. ఈ రైళ్ళు పరుగులు పెట్టేందుకు వీలుగా హైదరాబాద్-చెన్నై మధ్య హైస్పీడ్ ఎలి వేటెడ్ రైలు కారిడార్‌నిర్మాణం చేపట్టనున్నారు. దీని ఎలైన్ మెంట్‌కు ప్రాథమిక ఆమోదం లభించింది. ఇది సీఆర్డీయే >>2

## 2.4 ట్రిలియన్ డాలర్ల
# ఆర్థిక వ్యవస్థ సర్కార్ లక్ష్యం

**నాలెడ్జి ఎకానమీలో చార్టర్డ్ అకౌంటెంట్లు భాగస్వాములు కావాలి**

**ఎఐ విప్లవంతో ఎన్నో అవకాశాలు, ఈజీఆఫ్ లివింగ్‌కు ప్రాధాన్యత: మంత్రి లోకేష్**


శుక్రవారం విశాఖలో అర్ధసమృద్ధి-2025ను ప్రారంభిస్తున్న మంత్రి లోకేష్

**విశాఖపట్నం, ప్రభాతవార్త:** దార్శనిక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఎపిలోని కూటమి ప్రభుత్వం నాలెడ్జ్ బేస్డ్ ఎకానమీని నిర్మిస్తోంది. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను 2047నాటికి 2.4ట్రిలియన్ డాలర్లకు చేర్చాలన్నది మా లక్ష్యం. ఈ ప్రయాణంలో చార్టర్డ్ అకౌంటెంట్లు కంట్రిబ్యూటర్లుగా మాత్రమే కాకుండా మార్గదర్శకులుగా నిలవాలని రాష్ట్ర విద్య,ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖలమంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఐసిఎఐ (Institute of Chartered Accountants of India) ఆధ్వర్యాన అర్థసమృద్ధి-2025 పేరిట వైజాగ్ కన్వెన్షన్స్‌లో జరిగిన సదస్సులో మంత్రి లోకేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ ప్రతి పారిశ్రామిక విప్లవానికి రెండు పార్శ్వాలు ఉంటాయి, ప్రతి పారిశ్రామిక విప్లవం కొత్త అవకాశాలను సృష్టిస్తుంది, గతంలో ఐటి విప్లవం వచ్చినపుడు భారతదేశం >>2



**విశాఖ బీచ్‌లో**
# డబుల్ డెక్కర్లు

**బస్సులను జెండా ఊపి ప్రారంభించిన సిఎం చంద్రబాబు**

**విశాఖపట్నం, ఆగస్టు 29 ప్రభాతవార్త:** విశాఖలో పర్యాటకానికి మరింత ఆకర్షణ జోడిస్తూ డబుల్ డెక్కర్ బస్సులను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. విశాఖ బీచ్ రోడ్డులో హాప్ ఆన్ -హాప్ అఫ్‌డబుల్ డెక్కర్ పర్యాటక బస్సులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇవాళ జెండా ఊపి ప్రారంభించారు. ఆర్కే బీచ్ నుంచి తొట్లకొండ వరకు 16 కిలోమీటర్ల మేర పర్యాటక ప్రాంతాల్లో తిరగనున్న ఈ ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సుల్లో స్వయంగా ప్రజా ప్రతినిధులతో కలిసి సీఎం కొంత దూరం ప్రయాణించారు. బస్సు నుంచే బీచ్‌లో ఉన్న పర్యాటకులకు అభివాదం చేశారు. పర్యాటకులకు కొత్త అనుభవం కలిగేలా ఈ బస్సులో ప్రయాణం ఉంటుందని సీఎం అన్నారు. ప్రత్యేకంగా పర్యాటకుల కోసం అందుబాటులోకి వచ్చిన ఈ బస్సులు 24 గంటలపాటు ఒకే టికెట్‌తో ప్రయాణించే సౌకర్యం కల్పించనున్నాయి. టికెట్ ఛార్జీ రూ. 500గా నిర్ణయించగా, అందులో సగం మొత్తాన్ని ప్రభుత్వం భరించనుంది. కేవలం రూ.250/లకే 24 గంటల పాటు హాప్ ఆన్ -హాప్‌ఆఫ్ బస్సులో >>2

# సమష్టిగా సైబర్ నేరాల కట్టడి

**తీరప్రాంత భద్రత పటిష్టతపై దృష్టి**

**దక్షిణ భారత ఐపిఎస్ అధికారుల సమావేశంలో పలు తీర్మానాలు**



**తిరుపతి,ఆగస్టు 29ప్రభాతవార్తప్రతినిధి:** రోజురోజుకూ తీవ్రమవుతున్న సైబర్‌నేరాలు, ఆర్థిక మోసాల నియంత్రణపై పోలీసుశాఖ సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుని అన్ని రాష్ట్రాలు సమన్వయంతో పనిచేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్త సూచించారు. ఇందుకు ఆంధ్రప్రదేశ్ పోలీసుయంత్రాంగం ఎప్పుడూ సంసిద్ధంగా ఉంటుందని అన్నారు. మరీ ప్రధానంగా సహకార ఫెడలరిజం ద్వారా >>2



## పిన్నెల్లి సోదరులకు హైకోర్టులో ఎదురుదెబ్బ

**జంట హత్యల కేసు**

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీపీ నేత పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి సోదరులకు హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది.జంట హత్య కేసులో రామకృష్ణా రెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లను కొట్టేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం గుండ్లపాడుకు చెందిన టీడీపీ నాయకులు జవిశెట్టి వెంకటేశ్వర్లు, జవిశెట్టి కోటేశ్వరరావుల హత్య ఘటనలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఏ6 ,వెంకట్రామిరెడ్డి ఏ7 నిందితులుగా ఉన్నారు. ఈ ఘటనలో పిన్నెల్లి సోదరుల పాత్ర ఉందని పోలీసుల తరఫున ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్ హైకోర్టులో వాదనలు వినిపిం చారు. హత్య ఘటనలో పిన్నెల్లి సోదరుల కుట్ర, ప్రోద్భలం ఉందన్నారు. >>2


శుక్రవారం విశాఖ పర్యటనలో భాగంగా రుషికొండ ప్యాలెస్‌ను సందర్శించిన డి.సిఎం పవన్, తదితరులు

**'రుషికొండ' నుంచి టూరిజానికి**
# లబ్ధి చేకూర్చాలి

**ఆదాయ మార్గాన్ని వెతకాలి: డి.సిఎం పవన్**

**విశాఖపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త:** విశాఖ పర్యటనలో ఉన్న జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శుక్రవారం గత ప్రభుత్వ హయాంలో రుషికొండపై నిర్మించిన ప్యాలెస్‌ను పరిశీలిం చారు. జనసేనకు చెందిన మంత్రులు ఎమ్మెల్యేలతో కలిసి రుషికొండ తిలకించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతితో పెట్టుకుంటే ఉన్నది పోద్ది ఇదే నిదర్శనం >>2



## రక్తహీనత నివారణలో రాష్ట్రానికి జాతీయ స్థాయి ప్రథమ స్థానం

**మంత్రి సత్యకుమార్ యాదవ్**

**విజయవాడ,ఆగస్టు 29,ప్రభాతవార్తప్రతినిధి:** రక్తహీనత (ఎనీమియా)నివారణ చర్యల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే తొలిస్థానంలో నిలి చింది. ఆరునెలల శిశువునుంచి చిన్న పిల్లలు, యువత, గర్భిణులు, బాలింతల్లో >>2

**రూ.2,600 కోట్లతో విజయవాడ-బందరు మధ్య**
# 6లేన్ల రహదారి నిర్మాణం

**మంత్రి కొల్లు రవీంద్ర**

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** ఆడబిడ్డలను ఆర్థికంగా బరోపేతం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం విజయవంతమైనందుకు శుక్రవారం ఉదయం నగరంలోని టీటీడీ కల్యాణ మండపంలో మహిళలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. తొలుత వ్యవహారిక భాష ఉద్యమ పితామహులు గిడుగు వెంకట రామమూర్తి పంతులుజయంతి సందర్భంగా వారి చిత్రపటానికి రాష్ట్ర మంత్రి, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావుతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గిడుగు తెలుగు భాష అభివృద్ధికి చేసిన సేవలను వారు కొనియాడారు.మంత్రి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఆడబిడ్డల్లో చైతన్యం తెచ్చి, మహిళలకు


ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

పద్మావతి విశ్వవిద్యాలయం నెలకొల్పి, రిజర్వేషన్లు, ఆస్తి హక్కును కల్పించిన ఘనత ఆనాటి ముఖ్యమంత్రి అన్న నందమూరి తారక రామారావుకే దక్కుతుందన్నారు. ఆడబిడ్డలను మరింత ముందుకు తీసుకుపోయిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కే దక్కుతుం దన్నారు. డ్వాక్రా సంఘాలను పెట్టడం, సాఫ్ట్వేర్ రంగంలో మహిళలకు ప్రోత్సహించి విదేశాలకు పంపడం, ఆడబిడ్డలు ఇబ్బంది పడ కుండా దీపంపథకం కింద సంవత్సరానికి >>2

30-08pg2exHMNWJQE.qxd:30-08pg2exHMNWJQE.qxd 1/1/02 7:11 AM Page 1





శుక్రవారం టోక్యోలో ప్రధాని మోడీకి ఓ ఆలయ పూజారి 'దరుమా డాల్'ను కానుకగా అందిస్తున్న దృశ్యం

## ప్రధానిమోడీకి 'దరుమా డాల్' బహుమతి!

**టోక్యో, ఆగస్టు 29:** భారత్‌జపాన్ వార్షిక శిఖరాగ్రసదస్సులో పాల్గొనేందుకు ప్రస్తుతం జపాన్ రాజధాని టోక్యోలో ఉన్న ప్రధాని మోడీకి ఒక ఆలయ పూజారి 'దరుమా డాల్'ను కానుకగా అందించారు. జపాన్ సాంప్రదాయంలో అదృష్టం పట్టుదలకు చిహ్నంగా భావించే ఈ బొమ్మను ఇరుదేశాలమధ్య సుహృద్భావానికి ప్రతీకగా అందించినట్లు తెలిసింది. జపాన్ సాంస్కృతిక చిహ్నాల్లో దరుమా డాల్‌కూడా ఒకటి. అదృష్టం, పట్టుదల, స్థిరత్వానికి ప్రతీకగా ఈ బొమ్మ ఉంటుంది. గుండటి ఆకారంలో కనిపించే ఈ ప్రతిమ ప్రకాశవంతమైన రంగులో ఉంటుంది. చాన్‌బద్ధమత స్థాపకుడిగా పేర్కొంటున్న బోధిధర్మ ఆధారంగా రూపొందించారని చెపుతారు. దాన్ని నెట్టినా నిటారుగా నిలబడటం దీని లక్షణం. ఇందుకు అనువైన బరువులోనే దీనిని తయారుచేస్తారు. ఏడుసార్లు కిందపడినా ఎనిమిదోసారి లేచి నిలబడాలనే అర్థం వచ్చే ఓ జపనీస్ సామెతను ఈ బొమ్మ ప్రతిబింబిస్తుందని జపనీయులు భావిస్తారు. ఈప్రతిమను కొనుగోలుచేసినపుడు దాని రెండుకళ్ళు తెలుపురంగులోనే వదిలేసి ఉంటాయి. కొనుగోలుచేసినవారు వ్యక్తిగతమైనా కోరిక లేదా లక్ష్యం నిర్దేశించుకుంటే తొలుత ఈ బొమ్మ ఎడమ కన్నును నల్లటిరంగుతో నింపాలి. ఆకోరిక లేదా లక్ష్యం నెరవేరి నపుడు మాత్రమే కుడికన్నును సిరాతోపూర్తిచేయాలి. దీనివల్ల నిబద్ధత లక్ష్యవేదనకు సజీవ సాక్ష్యంగా ఈప్రతిమ నిలుస్తుందనిభావిస్తారు. కుటుంబాలు, వ్యాపారులుతోపాటు రాజకీయ నేతలుకూడా తమ అభివృద్ధికి చిహ్నంగా దరుమా డాల్‌ను ఉపయోగిస్తారు.

# ఆర్థిక వ్యవస్థ సర్కార్ లక్ష్యం

>> అత్యధికంగా లబ్ధిపొందింది, అదేతరహాలో ప్రస్తుతం ఎఐ విప్లవంతో లబ్ధిపొందబోతున్నాం. రాజకీయ పార్టీగా మేం డిజిటల్ లైబ్రరీ, విశ్లేషణాత్మక సమాచారం కోసం ఎఐ వినియోగిస్తున్నాం, అసెంబ్లీలో అర్థవంతమైన చర్చల కోసం ఎఐ టూల్‌ను ఉపయోగిస్తాం. ఎఐ ఆధారిత గవర్నెన్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషిచేస్తున్నాం. ఈజ్ ఆఫ్ లివింగ్ కు ప్రాధాన్యతనిస్తున్నాం ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా నినాదం. ఇందులో భాగంగానే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్నాం. రాయలసీమలోని అనంతపురంలో ఆటోమోటివ్, కర్నూలులో రెన్యువబుల్ ఎనర్జీ, చిత్తూరులో ఎలక్ట్రానిక్స్, ప్రకాశం జిల్లాలో సిబిజి, గుంటూరు!! కృష్ణా జిల్లాలో క్వాంటమ్ వ్యాలీ, గోదావరి జిల్లాల్లో ఆక్వా, ఉత్తరాంధ్రలో ఐటి, ఫార్మా, లాజిస్టిక్స్ పరిశ్రమలకు ప్రాధాన్యత నిస్తున్నాం. దిత లు (చార్టర్డ్ అకౌంటెంట్స్) నైతికతతో మెరుగైన పాలసీలను అమలు చేయడంలో మాకు సహాయం అందించాలి. పాలసీలను సరైన దిశలో నడిపించడంలో, అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడంలో ముఖ్యమైన పాత్ర పోషించాలి. సిఎలు ఆంధ్ర ప్రదేశ్ బ్రాండ్ అంబాసడర్‌గా నిలవాలన్నారు. టారిఫ్ వార్ కారణంగా భారత్ నష్టపోకుండా కొత్త మార్కెట్లను అన్వేషించాలి. ఈజ్ ఆఫ్ లివింగ్ కు ప్రాధాన్యతనిస్తూ మనమిత్ర ద్వారా 700రకాల పౌరసేవలను వాట్సాప్ ద్వారా అందిస్తున్నాం. పరిపాలన వ్యవహారాల్లో ఎఐ వినియోగానికి సంబంధించి టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్ తో ఒప్పందం చేసుకున్నాం. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు మేం ఏర్పాటుచేసిన వర్కింగ్ గ్రూపులో చేరి మీవంతు సూచనలు, సలహాలు అందించాలన్నారు. ప్రస్తుత శాసనసభలో 50శాతం మంది కొత్తవారు, మంత్రివర్గంలో కూడా 17మంది కొత్తవారే. ఆంధ్రప్రదేశ్ ను నెం.1గా తీర్చిదిద్దేందుకు మేము సిద్ధంగా ఉన్నాం. రాష్ట్రాభివృద్ధిలో సిఎలు ప్రముఖ పాత్ర పోషించాలి. విశాఖపట్నంలో అకౌంటింగ్, ఆడిటింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ఏర్పాటు చేసేందుకు ఐసిఎఐ చొరవచూపాలి. సిటీ ఆఫ్ డెస్టినీ మాత్రమే కాదు...మీరు కేవలం రికార్డు కీపర్లు మాత్రమే కాదు... భారతదేశ నిర్మాణ రూపశిల్పులు. విశ్వసనీయమైన గణాంకాలు ఉన్న దేశం అన్నివిధాల అభివృద్ధి సాధిస్తుందన్నారు. సంపదను పరిరక్షించడమే కాదు దానిని సృష్టించే మార్గాలను అన్వేషించాలన్నారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, పారదర్శకత, ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలతో ముందుకు సాగుతోంది. ఐటి, గ్రీన్ ఎనర్జీ, ఏరోస్పేస్, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తోంది. రాష్ట్రాభివృద్ధికి మీ వంతు సహాయ, సహకారాలు అందించాల్సిందిగా మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు. రాబోయే నాలుగేళ్లలో విశాఖనగరం రూపురేఖలు మార్చేసి మీ రుణం తీర్చుకుంటామని మంత్రి నారా లోకేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎంఇ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఐసిఎఐ ఉపాధ్యక్షులు ప్రసన్నకుమార్, సదరన్ రీజియన్ వైస్ చైర్మన్ ముప్పాళ్ళ సుబ్బారావు,ఐసిఎఐ విశాఖ బ్రాంచి ప్రతినిధులు అందవరపు శ్రీధర్, రామానాయుడు, పట్నాల లోకేష్,ఉజ్వల, లీలా వరప్రసాద్, గురుమూర్తి, రాంబాబు, వృత్తి నిపుణులు పాల్గొన్నారు.

# భారీగా పంట నష్టం

>> ఏకధాటిగా కురవడంతో జనాలు ఇబ్బందులు పడ్డారు. జనాలు ఇంటి నుండి బయటకు వచ్చే పరిస్థితి లేకుండా ఉండడంతో తీవ్ర అసౌకర్యానికి గురి అవుతున్నారు.అల్లూరి జిల్లాలో కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. కొన్నిచోట్ల కొండచరియలు విరిగిపడటంతో రాకపోకలు స్తంభించాయి. పెదబయలు మండలం గిన్నెలకోట పంచాయతీ ఇనుపతీగల వద్ద కొండచరియ విరిగిపడింది. కొండచరియలు విరిగి పడటం వల్ల గిన్నెలకొట్ట -ఇనుపతీగల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.వాటిని పునరుద్దరించే పనిలో అధికార యంత్రాంగం పడింది.హుకుంపేట మండల కేంద్రంలో ఓ భారీ వృక్షం పాఠశాలపై పడింది.విద్యార్థులు సెలవు కారణంగా ఈ ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. మారేడుమిల్లి మండలం బొడ్లంక వద్ద పెళ్లిరేవు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దాదాపు 40 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. పెదబయలు మండలం కిమిడిపల్లి పంచాయతీ వద్ద గేదెగడ్డ పొంగి ప్రవహిస్తోంది. మెట్ట,మాగాణి,వాణిజ్య పంటలకు అనుహ్యంగా దెబ్బతగిలింది.ఎన్నడు లేని రీతిలో ఈ ఖరీఫ్ ఆరంభంలో పునాసను వానలు కారణంగా కొల్పోయిన రైతులు, అనుహ్యంగా మరో పర్యాయం వర్షాలు భారీగా కురవడంతో ఢీలా పడ్డారు.అరటి తోటలు దారుణంగా దెబ్బతిన్నాయి.తమలపాకు,కూరగాయ తోటలు,మిర్చి.పత్తి దారుణంగా దెబ్బతిన్నాయి. ప్రాథమిక అంచనాల మేరకు ఉమ్మడిజిల్లాలో 2000హెక్టారుల్లో మెట్ట,వాణిజ్య పంటలు దెబ్బతిన్నాయి. మొక్కజొన్న వేరుశనగ తుడిచి పెట్టుకుని పోయాయి.గుంటూరు జిల్లాలో 300 హెకార్డుల్లో పంట నష్టం జరిగిందంటున్నారు. ఉమ్మడి గోదావరి జిల్లాలో మాగాణి,చెరకు దెబ్బతిన్నాయి. ఉత్తరాంధ్రలో దాదాపు అన్ని రకాల పంటలకు నష్టం వాటిల్లింది.కృష్ణా,గోదావరి ఉమ్మడి జిల్లాల్లో వరదల ప్రభావం ఆక్వారంగంపై తీవ్రంగా ఉంది.

**తగ్గుముఖం పడుతున్న వరద:** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కృష్ణా నదిలో వరద ప్రవాహం తీవ్రమవుతోంది. ఈ నేపథ్యంలో విజయవాడలోని ప్రకాశం బ్యారేజ్‌కు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ నిన్న మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసారు. తాజాగా శుక్రవారం కృష్ణానది వరద ప్రవాహం తగ్గటంతో ప్రమాద హెచ్చరికను ఉపసంహరించినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం బ్యారేజ్‌లోకి 3,94,790 క్యూసెక్కుల నీరు వచ్చిందని తెలిపారు. ఈ వరద నీటిని నియంత్రించేందుకు ప్రకాశం బ్యారేజ్‌లోని 66 గేట్లను ఎత్తి నీటిని విడుదల చేసినట్లు పేర్కొన్నారు. శ్రీశైలం డ్యాం వద్ద ఇన్ ఫ్లో 2.95, ఔట్ ఫ్లో 3.37 లక్షల క్యూసెక్కులు, నాగార్జునసాగర్ వద్ద ఇన్ ఫ్లో 2.52, ఔట్ ఫ్లో 2.47 లక్షల క్యూసెక్కులు, పులిచింతల వద్ద ఇన్ ఫ్లో 2.29, ఔట్ ఫ్లో 2.10 లక్షల క్యూసెక్కులు, ప్రకాశం బ్యారేజ్ వద్ద ఇన్ ఫ్లో ,ఔట్ ఫ్లో 3.94 లక్షల క్యూసెక్కులు, ధవళేశ్వరం వద్ద ఇన్ ఔట్ ఫ్లో 6.59 లక్షల క్యూసెక్కులుగా ఉన్నట్లు ఎండీ ప్రఖర్ జైన్ చెప్పుకొచ్చారు. భద్రాచలం వద్ద ప్రస్తుతం 35.3 అడుగుల నీటిమట్టం, కూనవరం వద్ద 17.06 మీటర్లు, పోలవరం వద్ద 11.45 మీటర్లు నీటిమట్టం ఉన్నట్లు తెలిపారు. భారీ వర్షాలు, నదుల ప్రవాహం దృష్ట్యా వినాయక నిమజ్జనాల్లో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని ఎండీ ప్రఖర్ జైన్ సూచిస్తున్నారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పెరుగుతున్న గోదావరి, కృష్ణా నదుల ప్రవాహం నేపథ్యంలో నది పరివాహక ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు.. ఏదైనా.. సమస్య ఉంటే.. వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని స్పష్టం చేశారు. అలాగే.. అటవీ ప్రాంతాల ప్రజలు వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదని ఆయన వెల్లడించారు.

## ఉరకలేస్తున్న గోదావరి ఉపనదులు..

>> గౌతమి, వైనతేయ, వశిష్టలు వరద నీటితో ఉరకలెత్తి ప్రవహిస్తున్నాయి. వీటి ప్రభావంతో కోనసీమ మరోసారి వరద గుప్పెట్లో చిక్కుకోనుంది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పి. గన్నవరం నియోజకవర్గంలో ఈ ఏడాదిలో మూడోసారి వరద పోటు తొంగి చూస్తోంది. దీంతో పశ్చిమగోదావరి జిల్లా కనకాయలంక, కోనసీమ జిల్లా చాకలిపాలెం కాజ్వేల పైకి వరద నీరు చేరడంతో లంక గ్రామాల వాసులు పడవలపై ప్రయాణం సాగిస్తున్నారు. మామిడికుదురు మండలం అప్పనపల్లి కాజ్వే,అయినవిల్లి మండలం ఎదురు బిడియం కాజ్వేల పైకి వరద నీరు చేరేందుకు సిద్ధంగా ఉంది.

# ప్రపంచం ఆశలు భారత్‌పైనే..

>> ప్రపంచవ్యాప్తంగా పారదర్శకమైన విధానాలను అవలంబిస్తున్నట్లు పేర్కొన్నారు. భారత్ మార్కెట్లు భారీ రాబడిని అందిస్తున్నాయని, తమకు బలమైన బ్యాంకింగ్ రంగం, 700 బిలియన్ డాలర్ల విదేశీ మారక నిల్వలు ఉన్నాయని వివరించారు. అణుశక్తి, గ్రీన్ ఎనర్జీ, ఆటోమొబైల్లో రెండు దేశాలు మరింత కలిసికట్టుగా పనిచేయాలని మోడీ సూచించారు. జపాన్ ఓ టెక్ పవర్‌హౌస్, భారత్ ప్రతిభకు కేంద్రమని ప్రధాని మోదీ అన్నారు. ఈ రెండు కలిసిపోతే ఈ శతాబ్దపు సాంకేతిక విప్లవానికి నాయకత్వం వహించగలవని పేర్కొన్నారు. ఏఐ, సెమీకండక్టర్, క్వాంటం కంప్యూటింగ్, బయోటెక్, అంతరిక్ష రంగాల్లో భారతదేశం సాహసోపేతమైన, ప్రతిష్టాత్మకమైన చర్యలు తీసుకుంది. జపాన్ సాంకేతికత, భారతదేశ ప్రతిభ కలిసి పనిచేస్తే ఈ శతాబ్దపు సాంకేతిక విప్లవానికి నాయకత్వం వహించగలవు. 2030వరకు 500 గిగావాట్ల పునరుత్పాదక శక్తి, 2047 కల్లా 100 గిగావాట్ల అణువిద్యుత్ సాధనను లక్ష్యంగా భారత్ నిర్దేశించుకుంది. సోలార్ సెల్స్ అయినా, గ్రీన్ హైడ్రోజన్ అయినా భాగస్వామ్యం కోసం అపార అవకాశాలు ఉన్నాయి. స్వచ్ఛ ఇంధనం, పర్యావరణ అనుకూల భవిష్యత్తుపై సహకారం కోసం జాయింట్ క్రెడిట్ మెకానిజంపై భారత్‌జపాన్ ఒక ఒప్పందంపై సంతకం చేశాయని ప్రధాని మోడీ పేర్కొన్నారు. జపాన్ ఆధునిక సాంకేతికత, భారత ప్రతిభ కలిస్తే రెండు దేశాల ఆర్థిక సంబంధాలను విస్తృతంగా అభివృద్ధి చెందుతాయని జపాన్ ప్రధాని షిగెరు ఇషిబా అన్నారు. అనేక జపాన్ కంపెనీలు మేక్ ఇన్ ఇండియాలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ సహకారం ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తోంది. నేడు సంతకం చేసిన కొత్త ఒప్పందాలు జపాన్ భారత్‌లో పెట్టు బడులు పెంచాలన్న సంకల్పానికి నిదర్శనం.ఇది రెండుదేశాలపై ఆధారపడి ఉన్న బలమైన సరఫరా గొలుసును నిర్మిస్తున్నట్లు స్పష్టం చేస్తోందని అన్నారు. జపాన్ ప్రధాని ఇషిబా ఆహ్వానం దాదాపు ఏడు సంవత్సరాల తర్వాత ప్రధాని మోడీ ఈపర్యటనకు వచ్చారు.

# వచ్చేస్తోంది బుల్లెట్ రైలు

>> మీదుగా వెళ్ళనుంది. కర్నూలు,నంద్యాల,అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లాల మీదుగా కూడా బుల్లెట్ రైళ్ళు పరుగులు పెట్టేలా హైదరాబాద్-బెంగుళూరు హైస్పీడ్ రైలు కారిడార్ ఎలైన్‌మెంట్‌కూ ప్రాథమిక ఆమోదం లభించింది. ఈ రెండింటి నిర్మాణంతో రెండు తెలుగు రాష్ట్రాల ముఖ చిత్రమే మారిపోనుంది. మెట్రో నగరాల మధ్య బుల్లెట్ రైళ్ళు నడిపేందుకు కేంద్రం హైస్పీడ్ ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తుండగా,ఇందులో ఏపీ మీదుగా హైదరాబాద్-చెన్నై ,హైదరాబాద్-బెంగుళూరు కారిడార్లకు చోటు కల్పించారు. ఈ రెండు కారిడార్ల లోనూ హైదరాబాద్ నుంచి శంషాబాద్ వరకు 38.5 కి.మీ. కామన్‌గా ఉండనుంది. అక్కడి నుండి చెన్నై,బెంగుళూరు వైపు వేర్వేరు కారిడార్లు ఉంటాయి. హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ కారిడార్ కోసం 744.57 కి.మీ.,839.5 కి.మీ.,749.5 కి.మీలతో మూడు ఎలైన్‌మెంట్లను పరిశీలించి, ఇందులో 744.5కి.మీ ఎలైన్‌మెంట్‌ను ప్రాథమికంగా ఖరారు చేశారు.ఇందులో తెలంగాణాలో ఆరు,ఏపీలో ఎనిమిది,తమిళనాడులో ఒక స్టేషన్ నిర్మిస్తారు ఇది హైదరాబాద్ పరిధిలోని...హైదరాబాద్-ముంబయి హైస్పీడ్ రైలు కారిడార్ నుంచి మొదలై శంషాబాద్,నార్కట్‌పల్లి,సూర్యాపేట,ఖమ్మం,కోదాడ మీదుగా వచ్చి సీఆర్డీయే మీదుగా గుంటూరు వైపు వెళ్తుంది.అక్కడ నుండి చీరాల వైపు వెళ్ళి విజయవాడ-చెన్నై రైల్వేలైన్‌కు సమాంతరంగా చెన్నై వెళుతుంది.తెలంగాణలో 236.48కి.మీ.,ఏపీలో448.11 కి.మీ.తమిళనాడులో 59.98 కి.మీ. వెళ్తుంది.ఇది నేరుగా చెన్నైకి కాకుండా తిరుపతి మీదుగా వెళ్ళేలా ఎలైన్‌మెంట్‌లో మారిస్తే తిరుపతి వెళ్ళే వారికి ప్రయోజనకరమనే చర్చ వచ్చింది.గూడూరు నుంచి తిరుపతి మీదుగా చెన్నై వెళ్ళేలా మారిస్తే...కారిడార్ పొడవు మరో 53.5కి.మీ. పెరగనుంది. అప్పుడు నాయుడుపేట,తడలు ఈ పరిధిలో ఉండవు.ఈ ప్రాజెక్ట్‌లో రెండు వరసల లైన్(డబుల్ ట్రాక్),లూప్‌లైన్లు,సైడింగ్స్ కలిపి మొత్తం 1419.4కి.మీట్రాక్ నిర్మించాలి.హైదరాబాద్-బెంగుళూరు హైవేకి సమాంతరంగా. లైన్ ఉంటుంది, హైదరాబాద్-బెంగుళూరు హైస్పీడ్‌రైలు కారిడార్‌కు 576.6కి.మీ.,558.2 కి.మీ.,621.8 కి.మీతో మూడు ఎలైన్‌మెంట్‌లు పరిశీలించారు. ఇందులో 576.6 కి.మీ.ఎలైన్‌మెంట్‌ను ప్రాథమికంగా ఎంపిక చేశారు. ఇదిచాలా వరకు ప్రస్తుతమున్న హైదరాబాద్-బెంగుళూరు హైవేకి సమాంతరంగా వెళ్తుంది. తెలంగాణలో 4,ఏపీలో 6,కర్ణాటకలో 3స్టేషన్లు నిర్మిస్తారు.శ్రీ సత్యసాయి జిల్లా పెనుగొండ సమీపంలో కియా పరిశ్రమ,అనుబంధ పరిశ్రమలు ఉండటంతో అక్కడ దుద్దేబండ వద్ద స్టేషన్‌ను ఏర్పాటు చేయనున్నారు.ఇందులో తెలంగాణలో 218.5కి.మీ.,ఏపీలో 263.3కి.మీ.,కర్ణాటకలో 94.80 కి.మీ. మేర ట్రాక్ నిర్మిస్తారు.హైదరాబాద్-అమరావతి-చెన్నై,హైదరాబాద్-బెంగుళూరు మధ్య బుల్లెట్ రైళ్ళ కారిడార్లు పూర్తయ్యి.బెంగుళూరు-చెన్నై మధ్య చేపట్టే బుల్లెట్ రైలు ప్రాజెక్టులు అందు బాటులోకి వస్తే హైదరాబాద్,అమరావతి,చెన్నై,బెంగుళూరునగరాల మధ్య బుల్లెట్ రైళ్ళ చతుర్భుజి వచ్చినట్లు అవుతుంది. దీనివల్ల ఈ నగరాల మధ్య గంట నుంచి రెండు గంటల్లోనే చేరుకునే అవకాశం కలగనుంది.

## రుషికొండపై మంత్రివర్గ ఉప సంఘం

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖలోని రిషికొండలో గత ప్రభుత్వం నిర్మించిన రిసార్ట్ వినియోగానికి అధ్యయనం చేసి, సిఫార్సులు చేసేందుకు ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. మంత్రివర్గ ఉపసంఘంలో పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్, ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి, విశాఖ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామిని నియమించారు. పర్యాటక, యూత్ అడ్వాన్స్‌మెంట్, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మంత్రి వర్గ ఉపసంఘానికి కన్వీనరుగా వ్యవహరిస్తారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# 6లేన్ల రహదారి నిర్మాణం

>> 3 ఉచిత గ్యాస్ సిలిండర్ ల సరఫరా, తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అందరికీ 15 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు., తల్లికి వందనం పథకం కింద రాష్ట్రంలో 68 లక్షల మంది మహిళలు లబ్ధి పొందుతున్నారన్నారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం కింద రాష్ట్రంలో ఉన్న బస్సులలో 74 బస్సులను కేటాయించారని, చిన్న చిన్న పనులు చేసుకునే మహిళలు రూ.1500 నుంచి రూ.2000 నెలవారీ ఖర్చులు ఆదా కావాలని, ఆ డబ్బులు వేరే విధంగా ఉపయోగించుకోవాలన్నారు గతంలో మచిలీపట్నం -విజయవాడకు నాలుగు వరుసల జాతీయ రహదారిని నిర్మించేందుకు కృషి చేశామన్నారు. అలాగే నేడు మచిలీపట్నం -విజయవాడకు ఆరు వరుసల జాతీయ రహదారి నిర్మించేందుకు కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీతో మాట్లాడామన్నారు.రూ. 2600 కోట్ల వ్యయంతో ఆ రహదారి మంజూరు చేయడం జరిగిందన్నారు. మచిలీపట్నం నుండి రేపల్లె వరకు 45 కిలోమీటర్ల రైల్వే లైన్ పొడిగింపు కార్యరూపం దాల్చిందని, ఇందుకోసం 3 నెలల క్రితం కేంద్ర మంత్రితో మాట్లాడామని అన్ని ప్రయత్నాలు చేశామని 2 సంవత్సరాలలో పూర్తి చేయడానికి కార్యాచరణ ప్రణాళికలు తయారు చేయడం జరుగుతుందన్నారు. ఈ రైల్వే లైన్ కోసం పోరాటం చేసిన బందరు నివాసి కొక్కిలిగడ్డ కోదండరామయ్య నేడు చనిపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తోందన్నారు. రాష్ట్రంలో 10,500 బస్సులు ఉండగా అందులో 75 8,500 బస్సులను మహిళల కోసం ఉచిత బస్సు పథకానికి కేటాయించామన్నారు. అనంతరం మహిళా లబ్ధిదారులకు మంత్రివర్యులు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి హరిహరనాథ్, ఆర్టిసి ఆర్ఎం వెంకటేశ్వర్లు, డిఎం పెద్దిరాజు, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్, కార్పొరేటర్లు అనిత, సమతాకీర్తి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్లు గొర్రెపాటి గోపీచంద్, రొండి కృష్ణ,మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మాజీ వైస్ చైర్మన్ కాశీ విశ్వనాథ్, పలువురు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పిన్నెల్లి సోదరులకు హైకోర్టులో ఎదురుదెబ్బ

>> నిందితులు ఓ రెస్టారెంట్‌లో సమావేశమై హత్యకు కుట్రపన్నారన్నారు. హత్య ఘటనలో పాల్గొన్న వ్యక్తులతో పిన్నెల్లి సోదరులు ఫోన్‌లో మాట్లాడారని, వాటికి సంబంధించి సాంకేతిక ఆధారాలున్నాయన్నారు. సర్పంచ్ పదవికి పోటీ చేస్తే తాము మద్దతిస్తామని ఏ1 నిందితుడికి పిన్నెల్లి సోదరులు హామీ ఇచ్చారన్నారు. వాస్తవాలను వెలికి తీయాలంటే వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డిలను కస్టడీలోకి తీసుకొని విచారించాల్సి ఉందన్నారు. బెయిలిస్తే సాక్షులను ప్రభావితం చేస్తారన్నారు. ముందస్తు బెయిలు పిటిషన్లను కొట్టేయాలని కోరారు. ఫిర్యాదు దారుడు తోట ఆంజనేయులు తరఫున సీనియర్ న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు వాదనలు వినిపించారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రంలోకి చొరబడి ఈవీఎంను పగలగొట్టిన చరిత్ర పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ఉందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. గండ్లపాడు గ్రామంలో 2022లో చోటు చేసుకున్న ఓహత్య కేసులో పిటిషనర్ల పాత్ర ఉందన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఎఫ్ఐఆర్‌లతో పేర్లు లేకుండా చేసుకున్నారన్నారు. పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి సార్వత్రిక ఎన్నికల తర్వాత పరారీలో ఉన్నారని తెలిపారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకొని ముందస్తు బెయిల్ పిటిషన్లను కొట్టేయండి అని కోరారు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే ఈ కేసులో పిటీషనర్లను ఇరికించారని పిటీషనర్ల తరపున న్యాయవాది వాదనలు వినిపించారు. వాదనలు విన్న అనంతరం పిన్నెల్లి సోదరుల ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది.

## రక్తహీనత నివారణలో రాష్ట్రానికి జాతీయ స్థాయిలో ప్రథమ స్థానం

>> రక్తహీనత తగ్గించేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికా బద్ధంగా తీసుకున్న చర్యలతో ఏపీకి జాతీయ స్థాయిలోనే ప్రత్యేక గుర్తింపు లభించింది.జాతీయ స్థాయిలో తొలి స్థానంలో రాష్ట్రాన్ని నిలిపిన వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందిని మంత్రి సత్యకుమార్ యాదవ్ అభినందించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్, మే,జూన్‌నెల (తొలి త్రైమాసికం)ల్లో రక్తహీనత నియంత్రణకు రాష్ట్ర ప్రభు త్వాలు, కేంద్రపాలిత రాష్ట్రాలు తీసుకున్న చర్యలను కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ సమీక్షించింది.ఐఎఫ్ ఏమాత్రలు, సిరప్ పంపిణీ ప్రాతిపదికన రాష్ట్రాల వారీగా ర్యాంకులను ప్రకటిం చింది. ఇందులో ఆంధ్రప్రదేశ్, హర్యానా, తెలంగాణ రాష్ట్రాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులు లభించాయి.



శుక్రవారం తిరుపతిలో జరిగిన సదస్సులో పాల్గొన్న దక్షిణభారత ఐపిఎస్ అధికారులు

# సమష్టిగా సైబర్ నేరాల కట్టడి

>> తీరప్రాంత భద్రతను పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రధాన మౌళిక సదుపాయాలు కల్పించుకుని తీరప్రాంత భద్రతపై ప్రత్యేక దృష్టి సారిద్దామన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆదేశాలమేరకు ప్రాంతీయ పోలీసు సమన్వయ కమిటీ (ఆర్పిసిసి)సమావేశం తిరుపతిలో శుక్రవారం సాయంత్రం ప్రారంభమైంది. తెలుగురాష్ట్రాల డిజిపిలు, అదనపు డిజిలతోబాటు తమిళనాడు, కర్నాటక, కేరళ, కేంద్రపాలిత ప్రాంతాలైన అండమాన్ నికోబార్ ,లక్షద్వీప్, పుదుచ్చేరిలకు చెందిన సీనియర్ పోలీసు అధికారులు, కేంద్ర ప్రభుత్వ సంస్థలు బిఎస్ఎఫ్, సిఆర్పిఎఫ్, సిబిఐ, ఎన్ఐఎ,ఎన్‌సిబి, ఇడి,ఎఫ్ఆర్ఆర్ఒ, ఐడి,డిఆర్ఐ,ఐ4సిలకు సంబంధించిన పోలీసు అధికారులు, అనంతపురం రేంజి డిఐజి షీముషి భాజ్‌పేయి, తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపి డిజిపి హరీష్‌కుమార్‌గుప్త మాట్లాడుతూ పోలీసు నేర కేసులకు సంబంధించి విచారణ,దర్యాప్తు త్వరితగతిన పూర్తిచేయడానికి ఫోరెన్సిక్ పరిశోధనలు ప్రాధాన్యత ఉందన్నారు. నేడు సమాజంలో ప్రజలను అమాయకులను పీడిస్తున్న సులభంగా మోసంచేస్తున్న సైబర్ నేరస్థులు, మోసాలపై పోలీసుశాఖ సాంకేతికతను వినియోగించుకుని ప్రజలకు న్యాయం చేయడంతోబాటు అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. పలు రకాల నేరాలపై అంతర్‌రాష్ట్రంలోని పోలీసు అధికారులు సమన్వయంగా సమాచారాన్ని అందిపుచ్చుకుని పనిచేయాలని, అప్పుడు అనుకున్న ఫలితాలను రాబట్టవచ్చన్నారు. దక్షిణభారతదేశంలో ఎదుర్కొంటున్న సవాళ్ళను పోలీసుశాఖ ధీటుగా పనిచేయాలన్నారు. అనంతరం ఆయా రాష్ట్రాల డిజిపిలు తమతమ రాష్ట్రాల పరిధిలో నేరాల కట్టడి, నేరస్థులకు చెక్ పెట్టడం వంటి అంశాలపై చర్చించారు. ఇలాంటి సమావేశాల ద్వారా భవిష్యత్తులో రాష్ట్రాల మధ్య సహకారం మరింత బలోపేతం అవుతుందని ,ప్రజల భద్రత పట్ల స్వస్థత,పరిరక్షణలో సమగ్ర ఫలితాలు సాధ్యమవుతాయని డిజిపి గుప్త తెలిపారు. ఈ సమావేశంలో కేరళ డిజిపి రావాడ చంద్రశేఖర్, పుదుచ్చేరి కేంద్రపాలిత డిజిపి శాలినీసింగ్, 8మంది అదనపు డిజిపిలు, 9మంది ఐజిలు, 12మంది డిఐజిలు,16మంది ఎస్పీలు పాల్గొన్నారు.

# విశాఖ బీచ్‌లో డబుల్ డెక్కర్లు

>> పర్యాటకులు ప్రయాణం చేయవచ్చని సీఎం చంద్రబాబు ప్రకటించారు. పౌరులు, పర్యాటకులు పర్యావరణ హితంగా ప్రవర్తించాలని, తీర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని పిలుపునిచ్చారు. విశాఖ బీచ్‌లను ప్రపంచ స్థాయి పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దేందుకు పౌరులంతా సహకరించాలని కోరారు. మరోవైపు గత పాలకులు విశాఖను రాజధాని చేస్తామని చెప్పినా, వారి అవసరం లేదని ప్రజలు తీర్పు ఇచ్చారని అన్నారు. రోడ్లపై గుంతలు పెట్టిన పాలకులు వాటిలోనే కొట్టుకుపోయారని విమర్శించారు. ప్రస్తుతం విశాఖ ఆర్థిక రాజధానిగా, ఆసియా టెక్నాలజీ హబ్‌గా ఎదగబోతోందని సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. విశాఖలో డేటా సెంటర్, సీ కేబుల్ ఏర్పాటు కాబోతున్నాయని, ఈ కేబుల్ ద్వారా విశాఖ ప్రపంచంతో అనుసంధానం అవుతుందని తెలిపారు. దీని ద్వారా విశాఖ భారత్‌కే టెక్నాలజీ హబ్‌గా ఎదుగుతుందని అన్నారు.మహిళలకు సురక్షిత నగరంగా విశామహిళలకు సురక్షిత నగరంగా విశాఖ ఎంపిక కావడం రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణమని సీఎం తెలిపారు. ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై వంటి మెట్రో నగరాలతో పోటీ పడుతూ విశాఖ మహిళలకు సురక్షిత చిరునామాగా మారిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, హోంమంత్రి శ్రీమతి వంగలపూడి అనిత, టూరిజం శాఖ మాత్యులు కందుల దుర్గేష్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు, వెలగపూడి రామకృష్ణ బాబు, వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఫిల్మ్ నగర్ భూ కేటాయింపుపై లోకేష్ హామీ

**మధురవాడ, ఆగస్టు 29:** వైజాగ్ ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ భూ కేటాయింపు దస్త్రంలో దొర్లిన పొరపాటు సరి చేస్తామని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు. మధురవాడ వి కన్వెన్షన్‌లో ఫిల్మ్ నగర్ ప్రతినిధులు శుక్రవారం లోకేష్‌ను కలిశారు. ఫిల్మ్ ఇండస్ట్రీ విశాఖ రావాలనే ఉద్దేశంతో 2015లో ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారని చెప్పారు. తిమ్మాపురం రామానాయుడు స్టూడియో వద్ద 5ఎకరాల భూమిని లీజు పద్ధతిన ఏడాదికి రూ.10లక్షలకు కేటాయించారు. అయితే లీజు గడువును ఆ ఉత్తర్వుల్లో ఎక్కడా పేర్కొనకపోవడంతో సాంకేతక సమస్య వచ్చింది. దీనిపైభీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఇప్పటికే తనతో మాట్లాడారని లీజు గడువును నిర్దేశిస్తూ 5 ఎకరాల భూమిని కేటాయిస్తామని లోకేష్ ప్రకటించారు. లోకేష్ ను కలిసిన వారిలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ అధ్యక్షుడు చంద్రమోళి ప్రసాద్ (కిన్ను), కోశాధికారి బాలాజీ, కమిటీ ప్రతినిధులు శ్రీహరి, హరివర్మ ఉన్నారు.

## లబ్ధి చేకూర్చాలి

>>అన్నారు. సంవత్సరానికి 7కోట్లు రాష్ట్రానికి ఆదాయం వచ్చే రుషికొండపై కోటి రూపాయలు కేవలం కరెంటుకే వెచ్చించే స్థితికి తెచ్చారని ఆయన పేర్కొన్నారు. ఈ ప్యాలెస్ నిర్మాణంలో అవకతవకలు జరిగాయిని తెలుగుదేశం, జనసేన పార్టీలు గతంలో ఆరోపణలు చేశాయన్నారు. ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. భవనంలోని బెడ్‌రూమ్స్ బాత్‌రూమ్‌లను ఆయన పరిశీలించారు. గతంలో హరిత రిసార్ట్స్ ఉన్నప్పుడు రూ.7కోట్ల ఆదాయం వచ్చేదని మంత్రి దుర్గేష్ తెలిపారు. నిర్వహణ కింద రూ.కోటి బకాయిలున్నాయన్నారు. ఎన్జీటీలో కేసు నడుస్తుందని అధికారులు తెలిపారు. రుషికొండ భవనంపై అసెంబ్లీలో చర్చ జరగాలని పవన్ సూచించారు. ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా పరిశీలించాలన్నారు. ప్యాలెస్‌ను అలాగే వదిలేస్తే ప్యాడెపోతుందన్నారు. సాధ్యమైనంత త్వరలో దీనిని వినియెఆగం లోకి తీసుకు వస్తామన్నారు. నిర్మాణం పూర్తయింది. కనుక దీనియోగిస్తే మంచిదన్నారు. రూ.450 కోట్లు దీనికి వెచ్చించారు.దానికి తగినట్లుగా వచ్చే ఆదాయమార్గాన్ని వెతకాలన్నారు.దీని ద్వారా టూరిజానికి ఆదాయం రావాలని తెలిపారు.

## తాడిపత్రి మాజీ ఎంఎల్ఎ కేతిరెడ్డి పెద్దారెడ్డికి సుప్రీం కోర్టులో ఊరట

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** తాడిపత్రి మాజీ ఎంఎల్ఏ కేతిరెడ్డి పెద్దారెడ్డికి సుప్రీం కోర్టులో ఊరట లభించింది.తాడిపత్రికి వెళ్లేందుకు కేతిరెడ్డి పెద్దారెడ్డికి సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులు కొనసాగుతాయని ఆదేశాలు ఇచ్చింది సుప్రీంకోర్టు. ఏపీ హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులపై స్టే ఇచ్చింది సుప్రీంకోర్టు. కేతిరెడ్డి పెద్దారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం. విచారణ చేపట్టింది ఈ సందర్భంగా పెద్దారెడ్డి పిటిషన్‌పై విచారణను ముగించింది సుప్రీంకోర్టు. పెద్దారెడ్డి భద్రతకు అవసరమైన అన్ని ఖర్చులు తామే భరిస్తామని కోర్టుకు చెప్పారు పెద్దారెడ్డి తరపు న్యాయవాదులు. ఈ విషయాన్ని ధర్మాసనం పరిగణనలోకి తీసుకున్నది. పెద్దారెడ్డి తాడిపత్రి వెళ్లేందుకు అనుమతి ఇస్తూ ఈ విచారణ ముగించింది.

### వారం - వర్జ్యం

30-08-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
సప్తమి రా.10.46
విశాఖ మ.2.36
వర్జ్యం : రా.7.07-8.51
దు.తె.5.57-7.33
రాహుకాలం - ఉ.9.00-10.30

### వార్తాఫలం

**మేషం :** శ్రమకు తగిన ఫలితాలు ఎక్కువగా చేతికి అందుతాయి. వాహనయోగం.

**వృషభం :** స్త్రీ సంతాన విషయమై విశేషంగా శ్రమించి సత్ఫలితాలు సాధిస్తారు.

**మిథునం:** చెప్పుకోదగిన మార్పు ఆలోచనాధోరణిలో ఏర్పడుతారు. వృత్తి, ఉద్యోగపరంగా రాణిస్తారు.

**కర్కాటకం :** ఎదుటివారిని బాగా అంచనా వేయగలుగుతారు. తద్వారా లాభపడతారు.

**సింహం:** జీవితభాగస్వామితో రాజీ ధోరణి అవలంభించడం మేలు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**కన్య :** ముఖ్యమైన కార్యక్రమాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. శుభవార్తలు అందుకుంటారు.

**తుల :** సన్నిహితుల నుండి సహాయ సహకారాలు అందుకుంటారు. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు.

**వృశ్చికం:** ఆస్తి వ్యవహారాలు మీకు అనుకూలంగా మారే అవకాశాలు సూచిస్తున్నాయి.

**ధనుస్సు:** ముఖ్యమైన వ్యవహారాలలో స్తబ్దత ఏర్పడినా చెప్పుకోదగ్గ నష్టం వాటిల్లదు.

**మకరం:** కోర్టుకేసులనుండి బయట పడతారు. దీర్ఘకాలిక సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుంటారు.

**కుంభం:** సంఘసేవా కార్యక్రమాలపై ఆసక్తి చూపుతారు. వివాదాలకు, కోప తాపాలకు దూరంగా ఉండండి.

**మీనం :** భవిష్యత్తులో వాటి తాలూకా లాభాలు అందుతాయి. వాహనాలు కొనుగోలుచేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

30-08Pg3exHMNWJQER.qxdO/P:30-08Pg3exHMNWJQER.qxd 1/1/02 6:33 AM Page 1



# తెలుగు వారిగా గిడుగు రామ్మూర్తికి రుణపడి ఉన్నాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగువారిగా మనమంతా గిడుగు రామ్మూర్తి పంతులు భాషాభ్యుతికి చేసిన సేవలు మరువలేని ఏపీ సిఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.,'ఎక్స్' వేదికగా తెలుగు వారందరికీ తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.సామాన్యుల వాడుక భాషలో గ్రంథ రచన జరగాలని ఉద్యమించిన గిడుగు వెంకట రామ్మూర్తి జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా నిర్వహించుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఆ మహానుభావుని కారణంగానే ఈ రోజు మనం ఎన్నో పుస్తకాలు,పత్రికలను మనకు అర్థమయ్యే తెలుగులో చదవగలుగుతున్నామన్నారు. తెలుగు వారిగా మనందరం ఆయనకు రుణపడి ఉన్నామని చెప్పారు. గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా ఆయన ఆశయాలను స్మరించుకోవాలన్నారు.

### తెలుగు వెలగాలి, తెలుగు భాష వర్థిల్లాలి : నారా లోకేష్

తెలుగు వెలగాలి,తెలుగు భాష వర్థిల్లాలి అని మంత్రి నారా లోకేష్ అన్నారు. తెలుగు భాషా ఉద్యమకర్త గిడుగు రామ్మూర్తి జయంతిని పురస్కరించుకొని తెలుగు వికాసానికి ఆయన చేసిన సేవలను స్మరించుకోవాలన్నారు. ప్రపంచ వ్యాప_ంగా ఉన్న తెలుగువారందరికీ తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



# సర్పంచ్‌ల ఖాతాల్లో త్వరలో రూ,1,121కోట్లు ఆర్థిక సంఘం నిధులు

### - గౌరవవేతనం పెంపునకు సిఎం చంద్రబాబు హామీ

**తిరుపతి,ఆగస్టు 29ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వం సర్పంచ్‌ల నిధులను రూపాయి కూడా విడుదల చేయకుండా పక్కదారి పట్టించిందని, కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత రెండవ విడతగా 1,121 కోట్లరూపాయలు నిధులు సర్పంచ్‌ల ఖాతాల్లో జమకానుందని రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షుడు వైవి బాబూ రాజేంద్రప్రసాద్ తెలిపారు. అంతేగాక సర్పంచ్‌లకు త్వరలోనే గౌరవవేతనం కూడా పెంచుతామని సిఎం చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారన్నారు. తిరుపతి పర్యటనలో భాగంగా శుక్రవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడారు. కేంద్రంనుండి ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘంద్వారా పంపిన నిధులు గత ప్రభుత్వం రూపాయి కూడా సర్పంచుల ఖాతాల్లో జమచేయలేదన్నారు. 8,669కోట్ల రూపాయలు దారిమళ్ళించి పంచాయతీలను ,సర్పంచ్‌లను భ్రష్టుపట్టించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత తొలివిడతగా 991కోట్ల రూపాయలు నిధులను సర్పంచుల ఖాతాల్లో జమచేసిందన్నారు. రెండోవిడతగా త్వరలోనే 1,121 కోట్ల రూపాయలు సర్పంచుల ఖాతాల్లో జమకానుందని రాజేంద్రప్రసాద్ తెలిపారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులైన సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జడ్పీటిసిలు, ఎంపిపిలు, జడ్పీఛైర్మన్‌లు గౌరవ వేతనం కూడా పెంచేందుకు సిఎం హామీ ఇచ్చారని తెలిపారు. రాష్ట్రంలోని సర్పంచులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, నిధులు విడుదల చేసే వరకు పంచాయతీరాజ్ ఛాంబర్ ,సర్పంచుల సంఘం కృషి చేస్తుందన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా సుమారు 4,600కోట్ల రూపాయలతో గ్రామాల్లో రోడ్లు,డ్రైనేజీ పనులుకు నిధులువిడుదల చేయడం పట్ల సిఎం చంద్రబాబుకు,

డిసిఎం పవన్‌కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షుడు చింపుల సత్య నారాయణరెడ్డి తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్ గౌరవ అధ్యక్షుడు పునులూరు నరేంద్ర, ఆంధ్రప్రదేశ్ పంచాయతీ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగంశెట్టి సుబ్బరామయ్య, సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి మురళి, చుక్కా ధనంజయ్‌యాదవ్, అనిల్ పాల్గొన్నారు.

# తెలుగువారందరికి చిరస్మరణీయుడు గిడుగు

### - కథల సంపుటిని ఆవిష్కరించిన ఎపి ఎన్జీఒ అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్

**విజయవాడ, ఆగస్టు29,ప్రభాత వార్తప్రతినిధి:** గ్రాంధిక భాషను సరళ భాషగా, జనం వాడుక భాషగా తీర్చిదిద్దిన వ్యావహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి తెలుగువారందరికీ చిరస్మరణీయుడేనని ఏపీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు అలపర్తి విద్యాసాగర్ అన్నారు. స్థానిక బందరు రోడ్డులో గల ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో గిడుగు జయంతి కార్యక్రమాన్ని గ్రంథాలయాధికారిణి కె.రమాదేవి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన విద్యాసాగర్ గిడుగు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవాలయాల్లో వున్న శాసనాల లిపిని స్వతంత్రంగా నేర్చుకుని ఎన్నో చారిత్రక అంశాల్ని వెలికి తీసిన భాషాపండితుడు గిడుగు అన్నారు. మల్లెతీగ సాహిత్య సేవాసంస్థ అధ్యక్షుడు కలిమిశ్రీ మాట్లాడుతూ తెలుగు మాసపత్రికను స్థాపించి శాస్త్రీయ వ్యాసాలతో నడిపి, వీరేశలింగం, చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రి వంటి ఉద్దండ కవుల్ని వ్యావహారిక భాషా ఉద్యమం వైపు నడిపించిన పత్రికా భాషోద్యమ నాయకుడు, సంఘసంస్కర్త గిడుగు వెంకట రామమూర్తి అని అన్నారు. ఈ సందర్భంగా కనుమరుగవుతున్న అనుబంధాలను ఉమ్మడి కుటుంబాల్లో పునరుజ్జీవింపజేసే 19 కథలతో జ్యోతి మువ్వల రచించిన అరవింద కథల సంపుటిని అలపర్తి విద్యాసాగర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ చొప్పా రాఘవేంద్రశేఖర్, ఏపీఎన్జీవో పశ్చిమ కృష్ణా అధ్యక్షుడు డి. సత్యనారాయణ రెడ్డి గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.



అరవింద కథల సంపుటిని ఆవిష్కరిస్తున్న ఏపీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్

# జాతీయ క్రీడాదినోత్సవం సందర్భంగా క్రీడాకారులకు భారీగా ప్రోత్సాహకాలు

### : మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి: అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహకాలను అందచేయనున్నట్లు మంత్రి రాంప్రసాద్‌రెడ్డి ప్రకటించారు. 43 మంది క్రీడాకారులకు రూ.4.09 కోట్ల ప్రోత్సాహకాలు ప్రభుత్వం ప్రకటించడం పట్ల మంత్రి రాంప్రసాద్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. క్రీడాకారుల విజయాలకు సిఎం చంద్రబాబునాయుడు పట్టం కట్టాకన్నారు. క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ క్రీడాకారులకు అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ ల క్ష్యమని ఆయన ప్రకటించారు. క్రీడాశాఖ తరపున సిఎం చంద్రబాబుకు ఆయన ధ్యవాదాలుతెలిపారు. ఈ సందర్భంగా క్రీడా కారుల కృషి,ప్రతిభను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం అభినందనీయమన్నారు. అంతర్జాతీయ వేదికపై తెలుగు రాష్ట్ర ప్రతిభ చాటిన క్రీడాకారులకు దక్కిన గౌరవం ఇదని ఆయన పేర్కొన్నారు. క్రీడాకారుల కోసం భవిష్యత్తులో మరింత ప్రోత్సాహక చర్యలను ప్రభుత్వం చేపడుతుందని ఆయన ప్రకటించారు.

# తిరుమల సమాచారం

## శేషాచలంలో ఔషధ వనాల అభివృద్ధి

### - యేడాదిలో 20వేల మొక్కలు నాటడం లక్ష్యం



**తిరుమల,ఆగస్టు 29ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంఅటవీప్రాంతాన్ని పూర్తిగా పచ్చదనం పెంపొందించడంతోబాటు పర్యావరణం పరిరక్షణకు తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీకారం చుట్టింది. సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో శేషాచలంఅడవిని, తిరుమల అటవీప్రాంతాన్ని మరింత పచ్చదనం పెంపొందించే చర్యలు చేపడుతున్నారు. తిరుమలలో అటవీ వృక్షసంపద,మానవ వన్యప్రాణుల సంఘర్షణ నివారణ చర్యలపై టిటిడి జెఇఒ వీరబ్రహ్మం,డిఎఫ్ఒ ఫణికుమార్‌నాయుడుతో ఇఒ శ్యామలరావు సమీక్షించారు. గత ఏడాది తిరుమలలో చేపట్టిన వృక్షారోహణ కార్యక్రమాలు, అకేసియా ఆరికులిఫార్మిస్ వృక్షాల స్థానంలో స్థానిక వృక్షజాతుల పెంపకం, ఔషధవనాల వృద్ధి, సుస్థిర అటవీపునరుద్ధరణ చర్యలపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. గత ఏడాదిలో లక్ష్యంగా పెట్టుకున్న 20వేల మొక్కల్లో ఇప్పటివరకు రావి, తాండ్ర, ఉసిరి,వెలగ,జువ్వి, మర్రి,నేరేడు,ఎర్రచందనం వంటి జాతులు 7వేల మొక్కలు నాటడం జరిగిందన్నారు. వన్యప్రాణుల కదలికల్లో భాగంగా అలిపిరి–తిరుమల మార్గాల ఇరువైపులా 60 ట్రాప్‌కెమెరాలు, 31 సౌరశక్తితోనడిచే యాక్టివ్ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వన్యప్రాణుల కదలికలపై పర్యవేక్షణ ఉందన్నారు. తిరుమలకు సమగ్ర పర్యావరణ సుస్థిర ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు.


**EASTERN POWER DISTRIBUTION COMPANY OF A.P. LTD**
Corporate Office, P&T Colony, Seethammadhara, Visakhapatnam-13.

**e-Tender Notice**

The APEPDCL invites e-Tender for the work of Maintenance of newly constructed APEPDCL Training Institute building at Sagar Nagar, Visakhapatnam by Providing Housekeeping services on floor Area based contract which includes mopping, care taking, Lenin, garden maintenance, electrical & Plumbing maintenance and other related works etc." for a period of Two(2) Years. Further details can be viewed in **www.apeprocurement.gov.in**. Contact Phone No: **0891-2582107**.

Advt-68 **Sd/- Chief General Manager/OCS & Civil**



**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION**
**VISAKHAPATNAM**

**Engineering Section /SE (Works-II) / EE (Works-IV)**
**EXPRESSION OF INTEREST**

**Provide services to GVMC for a proposed "Provide Services to GVMC for the proposed "Study Tour for Hon'ble Ward Members on Developmental Activities taken up under Swachh Bharath Mission / Smart City** at Urban Local bodies Jaipur, Jodhpur, Jaisalmeer and Udaipur for a period of 8 days and 7 nights.

The documents containing terms & conditions may be downloaded from website of Further details at http://**www.apeprocurement.gov.in** **(Tender ID : 839798)**

Further details at **Superintending Engineer**, GVMC Main Office, Visakhapatnam, e-mail : **eegvmcpw3@gmail.com**,
**Cell No : 7729995941**. **For COMMISSIONER (GVMC)**



**ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY**
**Lenin Center, Governerpet, Vijayawada - 520002 (A.P.)**

**E Procurement Short Tender Notice**

**NIT No. 75/MAU61/736/2025-LEG-MAU61, Dated: 26.08.2025**
Name of Work : Tenders are Invited for Empanelment of Legal Firms for a Period of Two Years

**NIT No. 80/Proc/MAU61-USI0HB(BG)/10/2025-HB-Part (1), Dated: 26.08.2025**
Name of Work : RFP for Selection of an Agency for Conceptualization, Installation and Operation of Experience Centre @ APCRDA Project Office, Amaravati

The bid can be downloaded on AP e-procurement portal from **28.08.2025 to 06.09.2025 up to 14.00 Hrs.** Due date for submission of Bid is **06.09.2025 up to 15.00 Hrs,** Technical bid opening **06.09.2025 @16.00Hrs.** For further details Please refer to **www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in.**

**E Procurement Tender Notice**

**NIT No. 19/MAU61-USI0HB(OTH)/367/2025-HB Dt.28.08.2025.**
Name of Work: "Providing Un-Skilled workers for attending the services of cleaning and dusting the case records, placing in serial, making them available to the posting section and also other works in the High Court of Andhra Pradesh, Nelapadu, Amaravati for a period of 1 Year"– Estimate Cost **Rs.3,41,26,000/-**

The bid can be downloaded on AP e-procurement portal from **29.08.2025** to **12.09.2025 up to 14.00 Hrs.** Due date for submission of Bid **12.09.2025 up to 15.00 Hrs,** Technical bid opening **12.09.2025 @16.00 Hrs.** For further details please refer to **www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in**

**E Procurement short Tender Notice (Third Call)**

**NIT No. 12/MAU61-USI0HB(BG)/7/2025-IFR2/3rd call Dt.26.08.2025.**
Name of Work: "Providing Comprehensive Annual Maintenance Contract to Daikin make Air Conditioning Units Installed in the buildings of the High Court (Main building and Annexe building) of Andhra Pradesh, Nelapadu, Amaravati,for the period of 1 Year"– Estimate Cost **Rs.79,50,000/-**

The bid can be downloaded on AP e-procurement portal from **29.08.2025 to 02.09.2025 up to 14.00 Hrs**. Due date for submission of Bid **02.09.2025 up to 15.00 Hrs,** Technical bid opening **02.09.2025 @16.00Hrs**. For further details please refer to **www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in**

**Sd/- Commissioner, APCRDA, Vijayawada.**


# చంద్రబాబు లీడర్ షిప్ వల్లే రాష్ట్రానికి గ్లోబల్ పరిశ్రమలు: నారా లోకేష్

**విశాఖపట్నం, ఆగస్టు 29:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజనరీ లీడర్ షిప్ వల్లే ఆర్సెలర్స్ మిట్టల్, గూగుల్ వంటి గ్లోబల్ కంపెనీలు రాష్ట్రంలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. విడిభాగాల నుంచి పోటీతత్వం వరకు భారతదేశ ఏరో స్పేస్ తయారీ, ఎంఆర్ఓ రంగాలను వేగవంతం చేయడం అనే అంశంపై భారత విమానయాన మంత్రిత్వశాఖ, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (దిు), సొసైటీ ఆఫ్ ఇండియన్ డిఫెన్స్ మ్యానుఫాక్చరర్స్ సంయుక్త ఆధ్వర్యాన విశాఖ నోవా టెల్ హోటల్ జరిగిన సదస్సులో మంత్రి నారా లోకేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సదస్సులో పరిశ్రమ ప్రముఖులు, గ్లోబల్ ఒరిజినల్ ఎక్విప్ మెంట్ మ్యానుఫ్యాక్చరర్స్ (వీనిల్బీ), ఎంఎస్ఎంఇలు, విద్యావేత్తలు, ఏరోస్పేస్, రక్షణరంగ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... చంద్రబాబు గారు శంషాబాద్ ఎయిర్ పోర్టు నిర్మాణాన్ని ప్రారంభించినపుడు 5వేల ఎకరాలు ఎందుకని కొందరు విమర్శలుచేశారు, ఈరోజు తెలంగా రాష్ట్ర జిఎస్ డిపిలో 11శాతం ఒక్క శంషాబాద్ ఎయిర్ పోర్టు వల్లే ఆ రాష్ట్రానికి సమకూరుతోంది. ఇప్పుడు అదే విజనరీ నేతృత్వంలో మనకు భోగాపురం ఎయిర్ పోర్టు రాబోతోంది. దీనిద్వారా ఉత్తరాంధ్ర రూపురేఖలు మారబోతున్నాయి. ప్రధాని మోడీజీ, ముఖ్యమంత్రి చంద్రబాబు గారి నేతృత్వంలో ప్రస్తుతం ఎపిలో డబుల్ ఇంజన్ సర్కారు పనిచేస్తోంది, సుందరమైన విశాఖనగరంలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన ఎకో సిస్టమ్ అందుబాటులో ఉంది. విజన్ 2047 లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రతిఏటా 15శాతం వృద్ధిరేటు సాధించాల్సి ఉంది. స్పష్టమైన విజన్ తో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాభివృద్ధి కోసం అడుగులు వేస్తున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు.రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు మూడు ముఖ్యమైన అనుకూలతలు ఇక్కడ ఉన్నాయి. ఒకటి విజనరీ లీడర్ షిప్, రెండోది అనుభవజ్ఞులైన యువ నాయకత్వం, మూడవది స్టార్టప్ రాష్ట్రం. చంద్రబాబుగారి విజన్, సమర్థ నాయకత్వంలో ఎపి పెట్టుబడులకు గమ్యస్థానంగా మారుతుంది. ఎపి ఏరోస్పేస్, డిఫెన్స్ సలహాదారుగా సతీష్ రెడ్డి లాంటి ప్రముఖులు కీలకమైన సలహాలు అందిస్తుండగా, సాయికాంత్ వర్మ లాంటి యువ ఐఎఎస్ అధికారులు పెట్టుబడులను పర్యవేక్షి స్తున్నారు.భారతదేశ చరిత్రలో అత్యంత పిన్నవయస్కుడైన రామ్మోహన్ నాయుడు లాంటి యువనాయకత్వం ఎపిలో ఉంది. అక్టోబర్ లో ఆర్సెలర్స్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభం కాబోతున్నాయి. ఆసియా లోనే అతిపెద్దదైన గూగుల్ డాటా సెంటర్ కు రాబోతోంది. పునరుత్పాదక ఇంధన రంగంలో వేగంగా అడుగులు వేస్తున్నాం.

## కామన్వెల్త్ దేశాల వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో అజయ్‌బాబుకు బంగారు పతకం



వల్లూరు అజయ్ బాబు

**నెల్లిమర్ల (విజయనగరం జిల్లా), ఆగస్టు 29 ప్రభాతవార్త:** గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లో జరుగుతున్న కామన్వెల్త్ దేశాల వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండలం కొండవెలగాడ గ్రామానికి చెందిన వల్లూరు అజయ్ బాబు బంగారు పతకం సాధించి భారతదేశ కీర్తి ప్రతిష్టలు పెంచాడు. అజయ్‌బాబు ఈ పోటీలలో 79 కిలోల కేటగిరిలో పాల్గొని స్నాచ్‌లో 152 కేజీలు, క్లీన్ అండ్ జర్క్‌లో 183 కేజీలు మొత్తంగా 335 కిలోలు బరువు ఎత్తి ఈ బంగారు పతకం సాధించాడు. బంగారు పతకం సాధించిన అజయ్ బాబును గ్రామ పెద్దలు దంతులూరి అజయ్ బాబు, మొయిద సత్యనారాయణ (శ్రీను), గదల సన్యాసినాయుడు, బంగారమ్మ, వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రతినిధులు బెల్లాన లక్ష్మి, చల్లా రాము, సీనియర్ క్రీడాకారుడు, అంతర్జాతీయ పతక విజేత వల్లూరు శ్రీనివాసరావు తదితరులు అభినందించారు.



## ఎస్సీ వర్గీకరణ చేయడం రాజ్యాంగ విరుద్ధం

### - మహానాడు జాతీయ అధ్యక్షుడు రత్నాకర్

**రాజాం (విజయనగరం జిల్లా), ఆగస్టు 29 ప్రభాతవార్త:** రాజాం ప్రాంతీయ ప్రెస్ క్లబ్‌లో ఎస్సీలు వర్గీకరణ అంశంపై శుక్రవారం మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు రత్నాకర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ ఎస్సీలను వర్గీకరించడం రాజ్యాంగ విరుద్ధమని, అవేమి లెక్కచేయకుండా రాజకీయ సౌలభ్యం కోసం వారికి ఇష్టం వచ్చినట్లుగా రాజ్యాంగ సవరణ చేస్తూ ఎస్సీ ఉప కులాలుగా విభజించి వారి మధ్య చిచ్చుపెట్టే పరిస్థితులను సృష్టిస్తున్నారని ప్రభుత్వాలపై మండిపడ్డారు. ఈ ఎస్సీ వర్గీకరణ కుట్రలో భాగంగా కేవలం మాల కులస్తులు మాత్రమే నష్టపోయే పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఎస్సీ వర్గీకరణ విషయంలో ముఖ్య పాత్ర పోషించిన బిజెపి ముఖ్య నేతలు కక్ష కట్టి ఈ విధంగా చేస్తుండడం విడ్డూరంగా ఉందని ప్రభుత్వాలపై ధ్వజమెత్తారు.తక్షణమే ఎస్సీ వర్గీకరణ విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి వర్గీకరణ ఆపకపోతే రాష్ట్రంలో వాడవాడలా ఉద్యమాలు చేపడతామని ప్రభుత్వాలకు అల్టిమేటం జారీ చేశారు. ఈ సమావేశంలో దళిత సంఘ నాయకులు జరజాన నీలయ్య, రామప్పడు, తవిటయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభిమాని రాజేశ్వరి పట్ల మెగాస్టార్ చిరంజీవి ఆత్మీయ స్పందన



**ఆదోని ఆగస్టు 29 ప్రభాతవార్త :** మహోన్నతమైన వ్యక్తిత్వం, యెనలేని సేవాతత్వంతో కోట్లాది మంది అభిమానుల గుండెల్లో శాశ్వత స్థానాన్ని సంపాదించిన మెగాస్టార్ చిరంజీవి మరోసారి తన మానవత్వాన్ని చాటారు.ఆంధ్రప్రదేశ్‌లోని ఆదోని పట్టణానికి చెందిన చిరంజీవి వీరాభిమాని రాజేశ్వరి, మెగాస్టార్ ని కలవాలనే కలతో సైకిల్‌పై హైదరాబాద్‌కు సాహసోపేత ప్రయాణం మొదలుపెట్టారు. ఎన్నో శారీరక, మానసిక సవాళ్ళు ఎదురైనా చిరంజీవిపై వున్న అపారమైన అభిమానమే ఆమెను విజయవంతంగా ముందుకు నడిపింది. ఈ విషయం తెలుసుకున్న మెగాస్టార్ చిరంజీవి, రాజేశ్వరిని హృదయపూర్వకంగా ఆహ్వానించారు. ఆమె అంకితభావానికి, తనను చేరుకోవడానికి చేసిన కృషికి చలించిపోయిన చిరు, ఒక చిరస్మరణీయ జ్ఞాపకాన్ని ఇచ్చారు.

ఆ సందర్భంలో రాజేశ్వరి, మెగాస్టార్ కి రాఖీ కట్టగా, ఆమెకు ఆశీస్సులు అందించి అందమైన సాంప్రదాయ చీరను బహుమతిగా ఇచ్చారు.ఈ సమావేశంలో ప్రధాన ఘట్టం చిరంజీవి తన మానవతా విలువలను చాటిన విధానం. రాజేశ్వరి పిల్లల విద్య కోసం, వారి భవిష్యత్ లో వెలుగునింపడం కోసం పూర్తి స్థాయి ఆర్థిక సహాయం అందించనున్నట్లు హామీ ఇచ్చారు చిరు. తన అభిమానులను కేవలం అభిమానులుగానే కాక, కుటుంబ సభ్యుల్లా చూసుకునే చిరంజీవి గొప్ప మనసుకు ఇది మరొక ఉదాహరణగా నిలిచింది. సినిమాల్లోనే కాదు, నిజ జీవితంలో కూడా చిరంజీవి మెగాస్టార్ అని చాటి చెప్పింది.

## బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధుల నియామకం

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధులను నియమించిన ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ జాబితాను విడుదల చేశారు. వాకాటి నారాయణరెడ్డి(నెల్లూరు),పూడి తిరుపతిరావు(శ్రీకాకుళం),సాదినేని యామినీశర్మ,షేక్ బాజీ(ఎన్టీఆర్), పెద్దిరెడ్డి రవికిరణ్(కాకినాడ),ముళ్ళపూడి రేణుక(పశ్చిమ గోదావరి), వినూషారెడ్డి(కర్నూలు) కె.సుహాసినీ ఆనంద్(విశాఖపట్నం,నల్లా పవన్‌కుమార్(అంబేద్కర్ కోనసీమ),జల్లి మధుసూధన్(తిరుపతి),కెబీఎన్‌బీ నరసింగరావు(కర్నూలు),డి.శ్రీనివాస్(గుంటూరు),వంగల శశిభూషణ్‌రెడ్డి (కడప), చిరువోలు బుచ్చిరాజు(మచిలీపట్నం)లను నియమించినట్లు ప్రకటించారు.

## శ్రీవారి సేవలో హైకోర్టు జడ్జి - వెంకట జ్యోతిర్మయి ప్రతాప

**తిరుమల,ఆగస్టు 29ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి శుక్రవారం ఉదయం నైవేద్య విరామసమయంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప దర్శించుకున్నారు. కుటుంబంతో కలసి వచ్చిన ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం, తీర్థప్రసాదాలు అందజేశారు.

## మాజీ మంత్రి, దివంగత నందమూరి హరికృష్ణకు సిఎం చంద్రబాబు ఘన నివాళి

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి దివంగత నందమూరి హరికృష్ణ వర్ధంతి సందర్భంగా ఏపీ సిఎం చంద్రబాబు నివాళులర్పించారు. ఈ మేరకు ఎక్స్‌లో ఆయన పోస్ట్ చేశారు. 'నందమూరి హరికృష్ణ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తున్నాను. కేవలం బంధుత్వం మాత్రమే కాదు...అంత కంటే ఎక్కువగా ఆత్మీయతను,స్నేహాన్ని మేమిద్దరం పంచుకున్నాం. కుటుంబ సభ్యులకే కాదు... పార్టీ కార్యకర్తలు,ప్రజలు,నందమూరి అభిమా నులకు కూడా ఆత్మీయతను పంచిన మంచి మనిషి హరికృష్ణ' అని చంద్రబాబు పేర్కొన్నారు. ఆయన వ్యక్తిత్వం,నిక్కచ్చితనం మరువ లేని వన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.తెలుగుదేశం పార్టీ నిర్మాణంలో నందమూరి తారక రామారావుకు హరికృష్ణ ఎంతగానో సహకరించారన్నారు.

## నేటి నుంచి సీమలో డబ్లింగ్ రైలు మార్గం అనుసంధాన పనులు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 29,ప్రభాతవార్త** రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలోని పాణ్యం–నంద్యాల మధ్య పూర్తి చేసిన 14.53కి.మీల డబ్లింగ్, విద్యుత్ రైలుమార్గానికి రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధానపరిచే సాంకేతిక పనులను శనివారం నుంచి ప్రారంభించనున్నట్లు రైల్వే అధికారవర్గాలు తెలిపాయి.

గుంటూరు– గుంతకల్లు డబ్లింగ్,విద్యుత్ రైలు మార్గంలో అంతర్భాగమైన ప్రీ–ఎన్ఐ,నాన్ ఇంటర్లాకింగ్ పనులను ఈ నెల 30న శనివారం నుండి సెప్టెంబరు 4వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.


**DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM**
Gr & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayana Bhawan, Dabagardens, Visakhapatnam-530020.

**I.A. No.1531/2025 in I.A. No.1532/2025, in I.A. No.1536/2025 in OA.478/2025**

**Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules,**

**State Bank of India, SME, Dondaparthi Branch, Visakhapatnam, Rep.by it's Manager & Authorised Signatory ... Applicant**

**VS**

**M/s. Mani Industries, Rep.by it's Proprietrix: Smt. Chapala Raja Mani, and 2 others**

**To:**
**1. M/s. Mani Industries, Rep.by it's Proprietrix: Smt. Chapala Raja Mani,** W/o. Chapala Sudhakara Rao, Plot No.46 and 43, Gurrampalem Village, APIIC Lands, Pendurthi Mandal, Visakhapatnam - 531173.
**2. Smt. Chapala Raja Mani,** W/o. Chapala Sudhakara Rao, Proprietrix of M/s. Mani Industries, D.No.7-121/32, Sri Sai Nagar, RR Venkatapuram, Visakhapatnam - 530029.
**3. Andhra Pradesh Industrial Infrastructure Corporation Ltd., (APIIC), Rep.by it's Zonal Manager,** Regular Zone, APIIC, Visakhapatnam - 530007. **Regd. Office:** Parishrama Bhavan, 4th Floor, 5-9-58/B, B, Fateh Maidan Road, Basheerbagh, Hyderabad - 500004. **Corporate Office:** APIIC Towers, Plot No.1, IT Parks, Mangalagiri, Guntur District - 522503.

**SUMMONS TO DEFENDANTS BY PAPER PUBLICATION**

WHEREAS, **I.A. No.1531/2025 in I.A. No.1532/2025, in I.A. No.1536/2025 in OA.478/2025** was listed before Hon'ble Presiding Officer/Registrar on **22/09/2025.**
WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons / notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.1,01,12,531.11 Ps** (Application along with copies of documents etc.annexed).
In accordance with sub-section (4) of the section 19 of the Act, you, the defendant are directed as under : -
(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realised by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer/Registrar on **22-09-2025** at 10:30 A.M. failing the application shall be heard and decided in your absence.
**Given under my hand and the seal of this Tribunal on this 07th day of July, 2025.**

**Sd/- Signature of the Officer**
**Authorised to issue summons**

30-08pg6exHMNWJQEP.qxd:30-08pg6exHMNWJQEP.qxd 1/1/02 7:04 AM Page 1



# తిరుపతి ఐఐటిలో ఇండస్ట్రీ స్పాన్సర్డ్ ఎం టెక్ ప్రారంభం

## ఇంధన ప్రధాన లక్ష్యంగా ఏర్పాటు



సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 29 ప్రభాతవార్త : తిరుపతి** ఐఐటిలో మరో కొత్త డిగ్రీ కోర్సుకు శ్రీకారం చుట్టారు. తిరుపతి ఐఐటిలో డైరెక్టర్ ప్రొఫెసర్ సత్యనారాయణ సారధ్యంలో ఒక్కొక్క అడుగు ముందుకు నడుస్తుంది. ఈ నేపధ్యంలో శుక్రవారం అడ్వాన్స్ ఎనర్జీ స్టోరేజ్ టెక్నాలజీ ఇండస్ట్రీ-స్పాన్సర్ ఎంటెక్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమాలకు ఐఐటికి చెందిన అరుణ్‌కుమార్ తంగిరాల, శశిధర్ గుమ్మాలు ప్రారంభించారు. తిరుపతి ఐఐటిలో అడ్వాన్స్ ఎనర్జీ స్టోరేజ్ టెక్నాలజీలో మార్గదర్శక ఎంటెక్ ప్రోగ్రామ్‌లో తన మార్గదర్శక ఎంటెక్ ప్రోగ్రాం అధికారికంగా ప్రారంభించారు. ఇది స్థిరమైన మరియు తదుపరి తరం ఇంధన పరిష్కారాల వైపు ప్రపంచ ధోరణులకు అనుగుణంగా ఉండే ఒక ప్రధాన విద్యా కార్యక్రమం అని వక్తలు వివరించారు.

రెండు రోజులు ఓరియంటేషన్ కార్యక్రమాలు: తిరుపతి ఐఐటిలో రెండు రోజుల ఓరియంటేషన్ ప్రోగ్రాం కెరీర్ డెవపల్‌మెంట్ అండ్ ఔట్రీచ్ డీన్ ప్రొఫేసర్ అరుణ్ కుమార్ తంగిరాల కార్పొరేట్ రిలేషన్స్ డీన్ ప్రొఫేసర్ శశిధర్ గుమ్మ ప్రారంభం వ్యాఖ్యలతో ప్రారంభించారు. డైరెక్టర్ ప్రొఫేసర్ కె.యన్ సత్యనారాయణ కొత్తగా వచ్చిన విద్యార్థులకు సంస్థ లక్ష్యాలను, విలువలు, విజయాల గురించి వివరించారు. విద్యానైపుణ్యాలు పరిశ్రమల ఔచిత్యం గురించి అంచనాలు నిర్దేశించారు. ఈ కార్యక్రమాల్లో ఒక ప్రత్యేక ఎహైలెట్ పరిశ్రమ నాయకుల చురుకైన భాగస్వామ్యం వారు ఇందన నిల్వ యొక్క ప్రస్తుత మరియు భవిష్యత్తు డిమాండ్లపై విభిన్న దృక్కోణాలను అందించారు. గ్రూప్ అపరేషన్స్ జేయస్‌డబ్ల్యు అధిపతి అశ్విన్ బజాజ్ మాట్లాడుతూ భారత దేశ పునరుత్పాదక ఇంధన పరివర్తనలో అధునాతన ఇంధన నిల్వఅత్యవసర అవసరానిన వివరించారు. అమర్‌రాజా ఎనర్జీ మరియు మొబిలిటి లిమిటెడ్ విజయానంద్ ఎస్ మాట్లాడుతూ వేగవంతమైన సాంకేతిక మార్పులు, బ్యాటరీలు, హైబ్రిడ్ వ్యవస్థలపై దృష్టి సారించటం కార్యాచరణ, పర్యావరణ లక్ష్మాలను చేరుకోవటానికి అవిష్కరణ లక్ష్యాలను చేరుకోవటానికి అవిష్కరణ ప్రాముఖ్యత గురించి చర్చించారు. జేయస్‌డబ్ల్యు వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ యశోధన్ ప్రమోద్ మాట్లాడుతూ ప్రపంచ ఉత్తమ పద్దతులను తాజా సాంకేతిక, నియంత్ర ప్రమాణాలతో పాఠ్యాంశాలను సమలేఖనం చేయవలసిన అవసరాన్ని పంచుకున్నారు.

# తడిపొడిచెత్త విభజన లేకుండా ఘనవ్యర్థాల నిర్వహణపై ప్రణాళికలు

## - తడిచెత్తతో టిటిడి బయోగ్యాస్, ఎరువులు తయారీ

**తిరుమల,ఆగస్టు 29ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలకు ప్రతిరోజూ లక్షలాదిమందివరకు వస్తున్న భక్తులు, భారీగా పోగవుతున్న చెత్తను తడి,పొడిగా విభజించే అవసరం లేకుండా వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా అమలుచేసే పద్ధతులపై టిటిడి వినూత్న ఆలోచన చేస్తోంది. ఇందుకోసం శాస్త్రవేత్త పద్మశ్రీ శరద్‌ఖలేతో కలిసి శుక్రవారం మధ్యాహ్నం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ,సిఇ సత్యనారాయణ, ఇఇ సుధాకర్, డిప్యూటీ ఇఒ సోమన్నారాయణతో సమావేశమయ్యారు. తిరుమలను పర్యావరణ హిత ప్రాంతంగా, కాలుష్యరహితంగా తీర్చిదిద్దే చర్యల్లో భాగంగా ఇప్పటికే ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా నిషేధించిన విషయం విదితమే. భక్తులు తమ వెంట తెస్తున్న వ్యర్థాల వల్ల తడి,పొడిగా వేరుచేసి సేకరించడం టిటిడి పారిశుధ్యవిభాగం, ఆరోగ్యశాఖకు కొంత ఇబ్బందికరంగా మారింది. ఇదే సమయంలో తడి,పొడి చెత్త విభజన లేకుండా ఘనవ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా అమలుచేసేందుకు ప్రణాళికలను అన్వేషించాలని ఇఒ శ్యామలరావు ఆదేశించారు. తిరుమలలో ఉత్పత్తి అవుతున్న తడి చెత్తను ఉపయోగించి బయో గ్యాస్ ,ఎరువులు తయారుచేయడం కోసం టిటిడి-ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంస్థ భాగస్వామ్యంతో బయో గ్యాస్‌ప్లాంట్ ఏర్పాటుచేసినట్లు తెలిపారు. బయోడిగ్రేడబుల్ వ్యర్థాలను ఉపయోగించి



బయోగ్యాస్ ఉత్పత్తి చేయడం పర్యావరణ అనుకూల పరిష్కారం అని శాస్త్రవేత్త ఖలే పేర్కొన్నారు. త్వరలో టిటిడికి అనువైన ప్రణాళికను అందజేస్తానని హామీ ఇచ్చారు. కూరగాయల వ్యర్థాలతో ఇళ్లలోనే సేంద్రీయ ఎరువులు తయారీ విధానాన్ని ఇఒ,అదనపు ఇఒల ముందు ప్రదర్శించారు.

# విశాఖలో ఆర్టీసి బస్సు దగ్ధం షార్ట్ సర్క్యూట్‌తో జాతీయ రహదారిపై ప్రమాదం

**విశాఖ క్రైమ్ ప్రభాత వార్త :** విశాఖలో ఆర్టీసీ బస్సు దగ్ధమైన ఘటన నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. శాంతి పురం వద్ద గల జాతీయ రహదారి వద్ద శుక్రవారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం జరిగినట్టు భావిస్తున్నారు. కూర్మన్నపాలెం నుంచి విజయనగరం వెళ్తున్న ఆర్టిసి బస్సు శాంతిపురం నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ జాతీయ రహదారి వద్దకు రాగానే బస్సు నుండి ఆకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన డ్రైవర్ బస్సును నిలిపివేసి ప్రయాణికులను కిందకు దింపేశారు. మంటలు వేగంగా వ్యాపించడంతో బస్సు పూర్తిగా దగ్ధమైంది. తామంతా పెను ప్రమాదం నుంచి బయట పడ్డామని ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సంఘటన జాతీయ రహదారి వద్ద గల స్థానిక పెట్రోల్ బంకు పక్కనే జరగడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. బస్సులోని ఇంజిన్ నుంచి పొగలు వచ్చి తర్వాత మంటలు రావడం గుర్తించి ప్రయాణికులను అప్రమత్తం చేసి కిందకి దింపేసామని ఆర్టీసీ డ్రైవర్ తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సహాయంతో మంటలను అదుపులోకి తీసుకున్నారు.

# పుల్లేటి కట్ట డ్రైన్‌పై ఆక్రమణలను తొలగింపచేసిన టిపిఒ 'వసీం బేగ్'

## - కమిషనర్ ఆదేశాల మేరకు వర్షపు నీరు సజావుగా ప్రవహించేలా చర్యలు - దశాబ్దాల సమస్యకు పరిష్కారం



**విజయవాడ కార్పొరేషన్,ఆగస్టు 29,ప్రభాతవార్త** విజయవాడ మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు ఆక్రమణలకు గురై తన అసలు రూపాన్ని కోల్పోయిన పుల్లేటి కట్ట డ్రైన్‌పై ఉన్న ఆక్రమణలను టిపిఓ వసీం బేగ్ శుక్రవారం తొలగించారు. భారీ వర్షాల నేపథ్యంలో విజయవాడ నగరం ముంపుకు గురి కాకుండా నగరపాలక సంస్థ అధికారులు అప్రమత్తమయ్యారు. ముఖ్యంగా తూర్పు నియోజక వర్గం, 3వ డివిన్ లోని కీలకమైన పుల్లేటి కట్ట డ్రైన్‌పై దృష్టి సారించారు. దశాబ్ధాలుగా ఆక్రమణలు గురై, అసలు రూపాన్ని కోల్పోయిన ఈ డ్రైన్, వర్షపు నీరు సజావుగా ప్రవహించకుండా అడ్డుకుంటోంది. దీని ఫలితంగా డ్రైన్ పరిసర ప్రాంతాలైన లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురై ప్రజా జీవనం అస్తవ్యస్తమవుతోంది. ఈ నేపథ్యంలో ఈ సమస్యపై తీవ్రంగా స్పందించిన కమీషనర్ ధ్యానచంద్ర ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, యుద్ధప్రాతికన ఆక్రమణలు తొలగించి డ్రైన్‌కు పూర్వ వైభవం తీసుకురావాలని ఆదేశించారు. ఈ మేరకు విఎంసి ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, హార్టికల్చర్ విభాగాల సమన్వయంతో ఆక్రమణల తొలగింపు ప్రక్రియను చేపట్టారు. ఈ తొలగింపు కార్యక్రమంలో సిపి సంజయ్‌కుమార్, ఏసిపి మోహన్‌బాబు, టిపిఓ వసీం బేగ్‌లతో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అక్రమంగా నిర్మించిన కట్టడాలను కట్టడాలను, చెత్తా చెదారాన్ని యంత్రాల సహాయంతో తొలగించి, డ్రైన్ ప్రవాహానికి మార్గాన్ని సుగమం చేశారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా ముంపు నివారణకు శాశ్వత పరిష్కారాలను అమలు చేస్తామని విఎంసి అధికారులు తెలిపారు.

# ఎల్‌హెచ్‌బి రైలు బోగీల బ్రేకింగ్‌పై మార్గదర్శకాలు

## - జారీ చేసిన రైల్వే జాతీయ ఆర్‌డిఎస్‌ఒ సంస్థ

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 29,ప్రభాతవార్త** గత నాలుగు రోజులుగా రైల్వే యంత్రాంగానికి కునుకు, విశ్రాంతి లేకుండా చేస్తున్న, మొరాయిస్తున్న బసవ ఎక్స్‌ప్రెస్ బ్రేక్ ప్రెషర్ డ్రాప్ సమస్యపై, రైలు యాంత్రిక, సాంకేతిక లోపాలపై లక్నోలోని రైల్వే జాతీయ పరిశోధన సంస్థ రీసెర్చ్ డిజైన్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్(ఆర్‌డిఎస్‌ఓ)ప్రత్యేకంగా మార్గదర్శకాలను రూపొందించింది. రాయలసీమ జిల్లాల మీదుగా మైసూరు-బాగల్‌కోట్-మైసూరు మధ్య తిరిగే 17307/08బసవ ఎక్స్‌ప్రెస్‌లో ఏర్పడిన యాంత్రిక, సాంకేతిక సమస్యలతో గత నాలుగు వారాలుగా ఈ నెల 5నుండి రైల్వే యంత్రాంగానికి ముఖ్యంగా యాంత్రిక విభాగానికి అంతుబట్టని సమస్యగా తయారైంది. బసవ ఎక్స్‌ప్రెస్‌లో ఏర్పడిన బ్రేకింగ్ లోపంతో ఫార్మేషన్ రేక్‌ను రైల్వే ఉన్నతాధికారుల ఆదేశాలతో హుబ్లీ డివిజన్ కోచింగ్ డిపోకు తరలించిన విషయం పాఠకులకు విధితమే. జర్మనీ దేశపు అత్యాధునిక యాంత్రిక, సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన లింక్ హాఫ్ మెన్ బుష్(ఎల్ఎచ్‌బి) బోగీలు కలిగిన బసవ ఎక్స్‌ప్రెస్ ఫార్మేషన్‌లో 50కి.మీల వేగానికి తేరుకునేలోగా బ్రేక్ ప్రెషర్ తగ్గిపవడంతో రైలు మొరాయించి ఆగిపోవడం వంటి సమస్యలతో ప్రయాణికులు, రైల్వే సిబ్బంది పడ్డ అవస్థలు, ఇబ్బందులు వర్ణణాతీతం. రైల్వే అధికార యంత్రాంగం ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో బోర్డు ఆదేశాల మేరకు లక్నోలోని ఆర్‌డిఎస్‌ఓ కోచింగ్ డైరెక్టర్, డైరెక్టరేట్ బృందం బసవ ఎక్స్‌ప్రెస్ బ్రేకింగ్ విధానంలో ఏర్పడిన లోపాన్ని గుర్తించి ఈ తరహా సమస్యలను ఉత్పన్నం అయిన సమయంలో రైల్వే లోకోపైలట్‌లు, గార్డులు, సిఅండ్‌డబ్ల్యూ సిబ్బంది, రైల్వే కోచింగ్ నిర్వహణ విభాగం సిబ్బందికి మార్గదర్శకాలను, సూచనలను చేసింది. ఎల్‌హెచ్‌బీ బోగీల ఫార్మేషన్ బ్రేకింగ్ విధానంలో బ్రేకింగ్ కంట్రోల్ ప్యానెల్, పైప్‌లైన్లు, బ్రేకింగ్ ప్రెషర్, ఎఫ్‌పి, బ్రేకింగ్ డిస్కులు ఎఫ్ఎస్‌డిఎస్, ఇబిపివి, పిఇఎవి, మిస్‌క్రియేంట్‌ల అలారం చైన్ పుల్లింగ్(ఏసిపి ), ఫేయిలూర్ ఇండక్షన్ బ్రేక్ అప్లికేషన్ (ఫిబా), ఫైర్ డిడక్షన్ యూనిట్ (ఎఫ్‌డియు), బ్రేక్ అగ్జిలేటర్ యూనిట్(బిఏసి)లలో బ్రేకింగ్ సమస్యలు ఏర్పడిన సమయంలో ఏఎల్‌సి/టిఎంఆర్ ఎమర్జెన్సీ, ఎయిర్ సప్లై యూనియన్(ఏఎస్‌పి)వంటి కీలక అంశాల పనితీరుపై ఆర్‌డిఎస్‌ఓ కోచింగ్ విభాగం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనిల్‌కుమార్ సింగ్, డైరెక్టరేట్ బృందం, రైల్వే బోర్డు మెకానికల్ కోచింగ్ విభాగం ఇడీలకు దిశానిర్ధేశం చేస్తూ మార్గదర్శకాలు జారీచేశారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయి

## డిఆర్ఎం సిఎస్ గుప్తా



జాతీయ కీడ్ర దినోత్సవం సందర్భంగా కార్యక్రమంలో మాట్లాడుతున్న డిఆర్ఎం సిఎస్ గుప్తా

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 29,ప్రభాతవార్త** క్రీడలు మానసిక ఒత్తిడిని తగ్గించి, ప్రశాంతతను ఉల్లాసాన్ని కలిగిస్తాయని డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా అన్నారు. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక రైల్వే క్రీడామైదానంలో జాతీయ కీడ్రా దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా డిఆర్ఎం గుప్తా, అదనపు డిఆర్ఎం సుధాకర్, డివిజనల్ స్పోర్ట్స్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్, సీనియర్ డిఎంఇ మణికుమార్ తదితరులు మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాత అంతర్జాతీయ హాకీ క్రీడాకారుడు అయిన మేజర్ ధ్యాన్‌చంద్ 1925ఆగస్టు 29న అలహాబాద్‌లో జన్మించారన్నారు. పంజాబ్ రేంజిమెంట్‌లో మేజర్‌గా పనిచేసి పదవీ విరమణ చేశారన్నారు. ఆయన కీడ్రా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కీడ్రల ప్రోత్సాహనికి రైల్వే అనేక పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. క్రీడలు వ్యక్తిలోని ఆత్మవిశ్వాసాన్ని, స్వాతంత్ర్య భావాలను, నాయకత్వ లక్షణాలను, క్రీడాస్ఫూర్తి ద్వారా స్నేహ సహకారాలను పెంపొందిస్తాయన్నారు. క్రీడల ద్వారా శారీరక ఆరోగ్యం, శక్తి సామర్థ్యాలు లభిస్తాయన్నారు. ఈ సందర్భంగా క్రికెట్, వాలీబాల్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పరుచూరి రాజేంద్ర బాబు

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** పార్టీ బలోపేతం కొరకు పనిచేసే ప్రతి ఒక్కరికి సరైన సమయంలో సరైన గుర్తింపు వస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన పరుచూరి రాజేంద్ర బాబు అన్నారు. ఇటీవల ఒంగోలులో జరిగిన సిపిఐ రాష్ట్ర 28వ మహాసభల్లో ఈ ఎన్నిక నిర్వహించినట్లు ఎన్నిక ద్వారా తమకు సముచిత స్థానం అందించిన పార్టీ అధిష్టానానికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. దివంగత నేత సూర్యదేవర నాగేశ్వరరావు ప్రోత్సాహంతో విద్యార్థి నాయకునిగా ఏఐఎస్ఎఫ్ లో జాయిన్ అయి నియోజకవర్గ కార్యదర్శిగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా . రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పనిచేసి అఖిల భారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా, జాతీయ కార్యదర్శిగా పలు విద్యార్థి యువజన సమస్యలపై గొంతెత్తి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించి పనిచేసిన పరుచూరి రాజేంద్ర బాబు నేడు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పార్టీ నాయకత్వం ఎన్నిక చేసిందని తెలిపారు.

# దుర్గమ్మ ఆలయంలో వేదోక్తంగా వినాయకచవితి పూర్ణాహుతి



ఫోన్ల డిపాజిట్‌కౌంటర్లో డిపాజిట్ చేస్తున్న విఐపిలు

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 29, ప్రభాతవార్త :** దుర్గమ్మవారి ఆలయంలో వినాయక చవితి ఉత్సవాలకు శుక్రవారం పూర్ణాహుతి నిర్వహించి శ్రీ స్వామివారిని ఆలయం నుండి ఊరేగింపుగా మేళ తాళాలు, మంగళవాయిద్యాలతో తొడ్కొని వచ్చి పవిత్ర కృష్ణానదిలో నిమజ్జనం నిర్వహించారు. కార్యక్రమం లో ఇఒ వికె శీనా నాయక్, వేదపండితులు పాల్గొన్నారు. దుర్గమ్మ ఆలయంలో శుద్ధ షష్టిసందర్భంగా శ్రీ వల్లీ దేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివార్ల కల్యాణం వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాద వితరణ చేశారు. కనకదుర్గానగర్ నుండి మహామండపం వరకు వున్న బిటి రోడ్డు నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. ఇఒ ప్రత్యేక శ్రద్ధతో వేగవంతంగా నిర్మాణం చేసేలా చర్యలు తీసుకున్నారు. దుర్గమ్మ దర్శనానికి వచ్చే విఐపిలు, సిఫార్సు లెటర్లున్న విఐపి లు శుక్రవారం తమ సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్స్ వస్తువులను పెద్ద ఎత్తున డిపాజిట్ చేసి దర్శనానికి వెళ్ళారు.

# అన్నమయ్య కీర్తనలపై రాష్ట్రస్థాయి పోటీలు : టిటిడి ఇఒ శ్యామలరావు



**తిరుమల,ఆగస్టు 29ప్రభాతవార్తప్రతినిధి:** పదకవితాపితామహుడు తాళ్లపాక అన్నమయ్య కీర్తనలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించాలని ,ఇందుకు ముందుగా అడిషన్లు చేపట్టాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు సూచించారు. హరికథకు పూర్వవైభవం తీసుకురావడానికి 31వతేదీ ఆదివారం నిర్వహించనున్న 'హరికథవైభవం"కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు. శుక్రవారం సాయంత్రం టిటిడి పరిపాలన భవనంలో జెఇఒ వీరబ్రహ్మాం, అన్నమాచార్యప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ మేడసాని మోహన్, ఆకెళ్లవిభీషణశర్మ, డిప్యూటీ ఇఒ గోవిందరాజు తదితరులుతో కలసి ఇఒ సమీక్షించారు. టిటిడి ఆధ్వర్యంలోని అన్ని ధార్మిక ప్రాజెక్టుల పనితీరు మెరుగపడాలని, అన్నమయ్య సాహిత్యాన్ని కళాశాలలు, విశ్వవిద్యాలయాలలో పరిశోధనలకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. పిల్లలకు, యువత అన్నమయ్య కీర్తనల పట్ల మక్కువ పెంచేందుకు వినూత్న కార్యక్రమాలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. హిందూ ధర్మప్రచారపరిషత్ ఆధ్వర్యంలో కొత్త కార్యక్రమాలను ప్రారంభించాలని ఆదేశించారు. ప్రతి ప్రాజెక్టుకు ఈవెంట్స్‌తో రూపొందించిన క్యాలండర్ సిద్ధంచేయాలని ఇఒ శ్యామలరావు ఆదేశించారు. ఎస్వీరికార్డింగ్ ప్రాజెక్టు ద్వారా అన్నమయ్యకీర్తనలను సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం చేసి యువతకు చేరువచేయాలని సూచించారు.

# వరల్డ్ లీడర్స్ సమ్మిట్‌లో ఎపి శాట్ ఎం.డి శ్రీకాంత్‌కు పురస్కారం

**విజయవాడ,ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** వరల్డ్ లీడర్స్ సమ్మిట్ ప్రకటించిన పురస్కారాల్లో పబ్లిక్ ట్రాన్స్‌ఫరెన్సీ, గవర్నెన్సీ లీడర్‌షిప్‌కు ఆంధ్రప్రదేశ్ సొసైటీ ఫర్ సోషల్ ఆడిట్ అకౌంటబిలిటి అండ్ ట్రాన్స్‌ఫరెన్సీ (ఎపి శాట్) మేనేజింగ్ డైరెక్టర్ శ్రీకాంత్ గొన్నాబత్తుల ఎంపికయ్యారు. లండన్ ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో ఈ నెల 31న ఈ అవార్డు ప్రదానం చేయనున్నారు. ఎపి శాట్ ఎమ్‌డిగా ఉపాధి హామీ పనుల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడంలో ఆయన కృషి చేశారని ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. ప్రపంచంలో వ్యవస్థలను నడిపే నాయకుల్లో సమర్ధత, ప్రతిభ, సరికొత్త విధానాలు, సాంకేతికత వినియోగం, పారదర్శకత, సామాజిక ప్రభావం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని వరల్డ్ లీడర్స్ సమ్మిట్ ఈ అవార్డులు ప్రకటించినట్లు పేర్కొంది. ఉపాధి హామీ పథకంలో జీవన భద్రత కల్పించేందుకు వినియోగించే రూ.వేలకోట్ల నిధులు దుర్వినియోగం కాకుండా చూసేలా సోషల్ ఆడిట్ వ్యవస్థ పనిచేస్తోందని వెల్లడించింది. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి దిశానిర్దేశంతో రాష్ట్రాన్ని సోషల్ ఆడిట్‌లో జాతీయ స్థాయిలో మొదటి స్థానంలో నిలిపారని పేర్కొంది.

# గత ప్రభుత్వ అవకతవకలపై నివేదిక ఇవ్వండి

## - పలు శాఖల విభాగాధిపతులకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు దిశా నిర్దేశం చేసిన మంత్రి నారాయణ



**నెల్లూరు కార్పొరేషన్,ఆగస్టు 29,ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఎమ్మెల్యేలు, నుడా, కార్పొరేషన్ ,జిల్లా అధికారులతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. పలు శాఖల విభాగాధిపతులతో కీలక అంశాలపై మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. ఈ క్రమంలో ఆయా నియోజకవర్గాల్లో వైఎస్సార్సీపీ చేసిన అక్రమాలను మంత్రికి ఎమ్మెల్యేలు వివరించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలపై విచారణ చేసి నివేదిక సిద్ధం చేయమని మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వం అనేక అవకతవకలకు పాల్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నివ్యవస్థలను సర్వనాశనం చేసిందని మండిపడ్డారు. అర్బన్ డెవలప్మెంట్ ఆథారిటీలని నిర్వీర్యం చేసిందని, ఎలాంటి అభివృద్ధి పనులు జరగకుండానే డబ్బులు డ్రా చేసేసిందని దుయ్యబట్టారు. దీనిపై విజిలెన్స్ విచారణ చేపట్టాలని ఎమ్మెల్యేలు కోరారగా త్వరలో విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఎవరూ నష్టపోకూడదని ఎల్ ఆర్ ఎస్ ను అందుబాటులోకి తెచ్చామన్నారు. సెట్ బ్యాక్స్, లేఔట్లు, బిల్డింగ్స్ కి అనేక అనుమతులు, అవకాశాలు ఇచ్చామని తెలిపారు. దీన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ లో వచ్చిన మొత్తాన్ని ఆ నియోజకవర్గ ఆభివృద్ధికి ఖర్చు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ స్థలాలు అక్రమిస్తే చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. కొత్త లేఔట్స్ లో 10 శాతం స్థలం పార్క్, దేవాలయాలకు వదిలేయాలని స్పష్టం చేశారు. అనంతరం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, కందుకూరి ఎమ్మెల్యే ఇంటూరు నాగేశ్వరరావు, నూడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడారు.

# ఇండియా ఫుడ్ మాన్యుఫ్యాక్చరింగ్ సమ్మిట్

**విశాఖపట్నం, ఆగస్టు 29:** అవినాశ్ జోషి, కార్యదర్శి ఫుడ్ ప్రాసెసింగ్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా."మన దేశంలో ఆహార ప్రాసెసింగ్ రంగం ఉత్సాహభరితంగా ఉంది. అయితే దాని సామర్థం అపరిమితం. ఎందుకంటే ప్రస్తుతం భారతదేశంలో వ్యవసాయ ఉత్పత్తులలో కేవలం 12!! మాత్రమే ప్రాసెస్ అవుతున్నాయి. వియత్నాం, థాయిలాండ్ వంటి దేశాల్లో ఈ సంఖ్య 40-45!! వరకు ఉంది. అంటే, మనం కనీసం నాలుగు రెట్లు వృద్ధి సాధించగలం. మన ఆర్థిక వ్యవస్థ ఇప్పటికే !!4 ట్రిలియన్ దాటింది. ఈ నేపథ్యంలో ముందున్న అవకాశాలను ఊహించవచ్చు. ఆహార ప్రాసెసింగ్ రైతుల జీవితాలపై ప్రభావం చూపుతుంది. డిమాండ్‌లో ఖచ్చితత్వాన్ని సృష్టిస్తుంది. వృథాను తగ్గిస్తుంది. మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పిస్తుంది. విలువను జోడించడమే కాకుండా, వ్యవస్థీకృత రంగంలో అతిపెద్ద ఉపాధి దాతలలో ఒకటిగా నిలుస్తుంది. ఈ సామర్థ్యాన్ని వినియోగించుకోవడానికి, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రిత్వ శాఖ రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయం చేస్తూ పలు పథకాలను అమలు చేస్తోంది.

వాటిలో ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకం (శిలి), ప్రధాన మంత్రి కిసాన్ సంపద యోజన (శిలీరిలీ), ప్రధాన మంత్రి మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ లాంఛనీకరణ పథకం (శిలీనీలీని) ఉన్నాయి. ఇవి పెద్ద పరిశ్రమల నుండి గ్రామీణ స్థాయి స్వయం సహాయక బృందాలు, రైతు ఉత్పత్తిదారుల సంస్థల వరకు అందరికి ఉపయోగపడతాయి." "ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ముందంజలో ఉంది. శిలీరిలీ కింద దాదాపు రూ.3,500 కోట్ల విలువైన 77 ప్రాజెక్టులు ఆమోదం పొందాయి. శిలీనీలీని కింద 7,000 పైగా సూక్ష్మ సంస్థలు, రూ.150 కోట్లకు పైగా సబ్సిడీ ద్వారా లబ్ధి పొందాయి. ఇవి పెట్టుబడి మాత్రమే కాకుండా, గ్రామీణ స్థాయిలో సాధికారతకు నిదర్శనం. ఆంధ్రప్రదేశ్ వ్యాపార సౌలభ్యంలో కూడా ఆదర్శంగా నిలుస్తోంది. అనేక రాష్ట్రాల్లో ఇది కేవలం పత్రాలపైనే ఉంటే, ఇక్కడ వాస్తవంగా కనిపిస్తుంది. రెడ్ టేప్ లేకుండా పరిశ్రమలకు రెడ్ కార్పెట్ స్వాగతం లభిస్తోంది. సెప్టెంబర్ 25 నుంచి 28 వరకు న్యూఢిల్లీలో జరగనున్న వరల్డ్ ఫుడ్ ఇండియా 2025ను నిర్వహిస్తున్నాం.

# అమ్మ భాషకు మించిన కమ్మదనం మరొకటి లేదు

## - ఎన్టీఆర్‌జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ

**విజయవాడ.ఆగస్టు29,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు భాషను ఆధునిక పద్ధతిలో ఆలోచించి, తెలుగు భాష ఔనత్యాన్ని చాటి చెప్పండంలో తొలి భాషా విజ్ఞాని గిడుగు రామ్మూర్తి పంతులు అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు.

గిడుగు రామ్మూర్తి పంతులు జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళులు అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు భాష ఔనత్యాన్ని భావితరాలకు చాటి చెప్పాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, దేశ భాషలో గొప్పదైన కమ్మనైదెన తెలుగు భాషకు మించిన భాష మరొకటి లేదని అందుకే దేశభాషలందు తెలుగులెస్స అని అలనాటి చక్రవర్తి శ్రీ కృష్ణ దేవరాయలు అన్న విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. తెలుగు భాషను ఆధునిక పద్ధతిలో ఆలోచించిన భాషా విజ్ఞాని కీర్తి శేషులు గిడుగు రామ్మూర్తి పంతులు అని తెలుగు భాష ఔనత్యాన్ని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. గిడుగు రామ్మూర్తి జన్మదినమైన ఆగస్టు 29 న రాష్ట్ర ప్రభుత్వం తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహిస్తుందన్నారు. తెలుగు వ్యవహారిక భాషకు పితామహుడుగా గిడుగు రామ్మూర్తి పరిగణించబడతారన్నారు. అభినవ వాగమశాసనుడుని బిరుదు పొందిన గిడుగు రామ్మూర్తి గ్రాంధిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని వాడుక భాషలోకి తీసుకువచ్చిన మహనీయుడన్నారు. తెలుగు భాష గొప్పదనాన్ని కమ్మదనాన్ని చాటి చొప్పిన గిడుగు రామ్మూర్తి తెలుగు ప్రజల హృదయాలలో చిరస్మరనీయులుగా నిలుస్తారన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్నాటక, ఒరిస్సా రాష్ట్రాలతో కలిపి దాదాపు 15 కోట్ల మంది ప్రజలు తెలుగు భాషను మాట్లాడుతూ భాషలోని మాదుర్యాన్ని ఆశ్వాధిస్తున్నారన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం వచ్చే జూన్25 నాటికి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఎపి : ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్



విజయవాడ, ఆగస్టు29, ప్రభాతవార్తప్రతినిధి:వచ్చే ఏడాది జూన్ 5వ తేది ప్రపంచ పర్యావరణ దినోత్సవం నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహత రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో అడుగులు ముందుకు వేస్తున్నట్లు ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిపాలనాకేంద్రమైన సచివాలయంలో ఈనెల 15వతేదీ నుండి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని ప్రభుత్వం పూర్తిగా నిషేధించింది. ఈప్రక్రియలో భాగంగా ప్లాస్టిక్ తాగునీటి బాటిళ్ళ స్థానే స్టెయిన్ లెస్ స్టీల్, గాజు సీసాలతో సురక్షిత తాగునీటిని అందించేందుకు ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ ను శుక్రవారం 3వ భవనంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ప్రారంభించారు. ఒక సారి వినియోగించి పడవేసే(సింగిల్ యూజ్)ప్లాస్టిక్ నిషేధంలో భాగంగా రాష్ట్ర సచివాలయంలో పనిచేసే ప్రతి ఒక్కరూ స్టీల్ / గాజు సీసాల్లోనే మంచినీటిని తాగాలని సీఎస్ అన్నారు. ఉద్యోగులు అందరికీ ఉచితంగా స్టెయిన్ లెస్ స్టీల్ మంచినీటి బాటిళ్ళను పంపిణీ చేయడం జరిగింది. బయటి నుండి వచ్చే సందర్శకులు కూడా సచివాలయంలోకి ప్లాస్టిక్ మంచినీటి బాటిళ్ళు, ఇతర ప్లాస్టిక్ వస్తువులు తీసుకురాకుండా చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి ఒక్కరికీ సురక్షిత తాగునీరు అందించేందుకు సిఆర్డిఏ ఆధ్వర్యంలో రాష్ట్ర సచివాలయంలో ప్రత్యేకంగా 8ఆర్వో(రివర్సు ఆస్మాసిస్)ప్లాంట్లను ఏర్పాటు చేయమన్నారు.

# భారత కోచ్ నుంచి అంతర్జాతీయ విజేతగా చెయ్యనూరు సాయికుమార్ విజయయాత్ర

**గూడూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త** భారత బ్యాడ్మింటన్‌లో కోచ్‌గా తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్న చెయ్యనూరు సాయికుమార్, ఇప్పుడు అంతర్జాతీయ వేదికపై క్రీడాకారుడిగా కూడా విజయాలు సాధిస్తున్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా గూడూరుకు చెందిన సాయికుమార్, చిన్న వయసులోనే బ్యాడ్మింటన్‌పై ఆసక్తి పెంచుకుని, ఆ ఆసక్తిని వృత్తిగా మార్చుకున్నారు. కోచ్‌గా ఆయనకు ఉన్న గుర్తింపు వెనుక బాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ లెవల్ 1 కోచింగ్ సర్టిఫికేషన్, నేషనల్ అడ్మినిస్ట్రేషన్ కోర్స్ వంటి అర్హతలు అంతర్జాతీయ ప్రమాణాలతో శిక్షణ అందించే స్థాయికి చేర్చాయి. సాయికుమార్ శిక్షణలో ఉన్న క్రీడాకారులు స్టేట్ ఛాంపియన్ల నుంచి నేషనల్ మెడలిస్టుల వరకు ఎదగడం విశేషం. ఆయన శిష్యుల్లో కొందరు ఇప్పటికే భారతదేశానికి అంతర్జాతీయ వేదికపై ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభావంతులను ప్రోత్సహించడం జరిగింది.

30-8Pg5.qxd:30-8Pg5.qxd 1/1/02 6:00 AM Page 1



# భారత్ బాటలోనే జపాన్

## అమెరికాతో వాణిజ్య ఒప్పందం మరింత ఆలస్యం!



శుక్రవారం టోక్యోలో ప్రధాని మోడీకి స్వాగతం పలుకుతున్న జపాన్ అధికారులు

**టోక్యో, ఆగస్టు 29:** అధిక టారిఫ్‌లతో అమెరికా భయపెడుతున్నా.. అగ్రరాజ్యం ఒత్తిడికి భారత్ తలొగ్గట్లేదు. ఇప్పుడు జపాన్ కూడా అదే బాట పట్టినట్లు తెలుస్తోంది. వాణిజ్య చర్చల్లో భాగంగా టోక్యోతో పెట్టుబడుల ఒప్పందం చేసుకునేందుకు అమెరికా సిద్ధమైంది. అయితే, ప్రస్తుత పరిణామాలు చూస్తుంటే అది కుదిరే సంకేతాలు కన్పించట్లేదు. ఈ ఒప్పందం నిమిత్తం చేపట్టాల్సిన యుఎస్ పర్యటనను చివరి నిమిషంలో జపాన్ మంత్రి రద్దు చేసుకోవడమే ఇందుక్కారణం. పైగా భారత ప్రధాని మోడీ టోక్యో పర్యటన వేళ ఈ పరిణామం చోటుచేసుకోవడం మరింత చర్చనీయాంశంగా మారింది.

రెండు రోజుల పర్యటన నిమిత్తం భారత ప్రధాని నరేంద్రమోడీ జపాన్ చేరుకున్నారు. శుక్రవారం ఉదయం ఆయన టోక్యోలో దిగారు. ఈ పర్యటనలో భాగంగా శుక్రవారం సాయంత్రం జపాన్ ప్రధాని ఇషిబాతో మోడీ ద్వైపాక్షిక చర్చల్లో పాల్గొననున్నారు. మరోవైపు, ఈ పర్యటన వేళ జపాన్ వాణిజ్య మంత్రి ర్యోసీ అకజవా అమెరికా టూర్‌ను రద్దు చేసుకున్నారు. దీంతో ఈ రెండు దేశాల మధ్య జరగాల్సిన 550 బిలియన్ డాలర్ల పెట్టుబడి ప్యాకేజీ ఒప్పందం ఆలస్యం కానుంది. అమెరికా టారిఫ్‌ల వేళ.. అగ్రరాజ్యంలో పెట్టుబడులు పెట్టేందుకు టోక్యో సిద్ధమైంది. దీంతో జపాన్‌పై టారిఫ్‌లను 25 శాతం నుంచి 15 శాతానికి తగ్గించాలని అగ్రరాజ్యం నిర్ణయించింది. ఇందుకోసం వాణిజ్య మంత్రి గురువారం అమెరికా వెళ్లాల్సి ఉంది. ఈ పర్యటనలో అధికారికంగా ఒప్పందం కుదరాల్సి ఉండగా ప్రస్తుతం అది రద్దయ్యింది. ఈ పెట్టుబడులకు సంబంధించి అడ్మినిస్ట్రేషన్ స్థాయిలో ఇంకా కొన్ని అంశాలను చర్చించాల్సి ఉన్నందున.. ర్యోసీ తన పర్యటనను రద్దు చేసుకున్నారని జపాన్ వాణిజ్య మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి వెల్లడించారు.

ఈ ఒప్పందంలో భాగంగా లాభాల్లో అత్యధిక వాటా అమెరికాతీసుకోవాలని భావిస్తోంది. దీనిపై టోక్యో అంగీకారానికి రాలేకపోతోందని తెలుస్తోంది. జపాన్‌లో ఈ నెల 29, 30 తేదీల్లో పర్యటిస్తారు. ఇరుదేశాల 15వ వార్షిక శిఖరాగ్ర సదస్సులో ఆయన పాల్గొంటారు. అనంతరం జపాన్ ప్రధాని ఇషిబాతో భేటీ కానున్నారు. ఎఐ, సెమీకండక్టర్లు, బుల్లెట్ రైలు, పెట్టుబడులే అజెండాగా వీరి మధ్య ద్వైపాక్షిక చర్చ జరగనుంది. అక్కడి నుంచి ప్రధాని మోడీ నేరుగా చైనా వెళ్లనున్నారు. ఈ నెల 31, సెప్టెంబరు 1వ తేదీల్లో తియాంజిన్ వేదికగా జరిగే షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సులో ఆయన పాల్గొంటారు. 2020లో లద్దాఖ్ సరిహద్దుల్లో భారత్-చైనా సైనికుల మధ్య ఘర్షణల తర్వాత ప్రధాని మోడీ చైనాను సందర్శిస్తుండటం ఇదే మొదటిసారి. ఆ దేశంలో చివరిసారి 2018లో పర్యటించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలతో భారత్‌పై విరుచుకుపడుతున్న వేళ ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

ఆపరేషన్ సిందూర్

# ఉగ్రపోరులో సువర్ణాధ్యాయం

### రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** ఉగ్రవాదంపై మానవాళి పోరాటంలో ఆపరేషన్ సిందూర్ ఓ సువర్ణాధ్యాయమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. స్వదేశీ ఆకాశ్‌తీర్ వైమానిక రక్షణ రిపోర్టింగ్ వ్యవస్థను నిర్మించడంలో ప్రభుత్వ రంగ సంస్థల సహకారాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసించారు. భారత్‌పాకిస్తాన్ మధ్య సైనిక వివాదంలో ఆకాశ్‌తీర్ వైమానిక రక్షణ వ్యవస్థ కీలకపాత్ర పోషించింది. స్కోప్ ఎమినెన్స్ అవార్డుల ప్రదానోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తూ, 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం అనే లక్ష్యాన్ని సాధించడంలో ప్రభుత్వ రంగ సంస్థల పాత్ర గురించి మాట్లాడారు. ఆదాయం, లాభం వంటి కీలకమైన ఆర్థిక పారామితులలో ప్రభుత్వ రంగ సంస్థలు బాగా పనిచేశాయని రాష్ట్రపతి పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో మూడింట ఒక వంతు లాభాలను ఆర్జిస్తున్నాయని, గత దశాబ్దంలో ప్రభుత్వ రంగ సంస్థల నికర లాభం గణనీయంగా పెరిగిందన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలు సుపరిపాలన, పారదర్శకత రంగంలో ప్రమాణాలను నిర్దేశించాయని ముర్ము తెలిపారు. మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం ప్రాముఖ్యతపై స్పందిస్తూ స్వయం సమృద్ధ భారతదేశాన్ని నిర్మించడంలో ప్రభుత్వ రంగ సంస్థలు ప్రభావవంతమైన పాత్ర పోషిస్తున్నాయన్నారు. దేశ రక్షణ రంగం గురించి ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ ఆపరేషన్ సిందూర్ సమయంలో ఉగ్రవాద శిబిరాలు పూర్తిగా ధ్వంసమయ్యాయని భారతదేశంపై దాడి చేసే ప్రయత్నాలు విఫలమయ్యాయి. స్వదేశీ ఆకాశ్‌తీర్ వైమానిక రక్షణ వ్యవస్థ తన సామర్థ్యాన్ని ప్రదర్శించిందన్నారు. ఈ వ్యవస్థ సృష్టికి ప్రభుత్వ రంగ సంస్థలు దోహదం చేశాయని ఇది వారికి చాలా గర్వకారణంగా నిలుస్తుందన్నారు. ఆవిష్కరణలు, పెరుగుతున్న సాంకేతిక నైపుణ్యం ద్వారా జాతీయ భద్రతలో స్వావలంబన సాధించడంలో పీఎస్‌యూలు ప్రధాన పాత్ర పోషించాయని రాష్ట్రపతి నొక్కి చెప్పారు. వ్యవసాయం, మైనింగ్, అన్వేషణ, తయారీ, ప్రాసెసింగ్, సేవలు వంటి అనేక రంగాల్లో పీఎస్‌యూలు కీలకపాత్ర పోషించాయని మహిళల నేతృత్వంలోని అభివృద్ధి ప్రభుత్వ జాతీయ ప్రాధాన్యతల్లో ఒకటని రాష్ట్రపతి పేర్కొన్నారు.

# బ్రిక్స్‌కూటమిని బలోపేతం చేస్తున్న ట్రంప్ టారిఫ్‌లు

### అమెరికన్ ఆర్థికవేత్త రిచర్డ్ వోల్ఫ్



**వాషింగ్టన్, ఆగస్టు 29:** భారత్ విషయంలో అమెరికా ప్రపంచానికే పెద్దన్నలా వ్యవహరిస్తోందని, కానీ ఈ చర్యలతో తన కాలిపై తానే గొడ్డలివేటు వేసుకుంటోందని ప్రముఖ అమెరికన్ ఆర్థికవేత్త రిచర్డ్ వోల్ఫ్ వ్యాఖ్యానించారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై అమెరికా విధించిన భారీ సుంకాలను ఆయన తప్పుబట్టారు. అమెరికా తీరు ఒక ఎలుక వెళ్లి ఏనుగును గుద్దినట్టుగా ఉందని ఆయన అభివర్ణించారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడాన్ని నిరసిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత్‌కు చెందిన పలు ఉత్పత్తులపై టారిఫ్‌లను 50 శాతానికి పెంచారు. ఈ నిర్ణయం బుధవారం నుంచి అమల్లోకి వచ్చింది. ఉక్రెయిన్‌తో యుద్ధం చేస్తున్న రష్యాకు ఆర్థికంగా నష్టం కలిగించేందుకే ఈ చర్యలు తీసుకున్నట్లు అమెరికా చెబుతోంది. రష్యా టుడేకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రిచర్డ్ వోల్ఫ్ మాట్లాడుతూ అమెరికా చర్యల వల్ల భారత్‌కు ఎలాంటి నష్టం జరగదని స్పష్టం చేశారు. అమెరికా మార్కెట్ మూసుకుపోతే, భారత్ తన ఉత్పత్తులను బ్రిక్స్ దేశాలకు అమ్ముకుంటుంది. గతంలో రష్యా తన ఇంధనాన్ని ఇతర దేశాలకు అమ్ముకున్నట్లే, భారత్ కూడా ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకుంటుందని ఆయన విశ్లేషించారు. అమెరికా చర్యలు పాశ్చాత్య దేశాలకు ఆర్థిక ప్రత్యామ్నాయంగా ఎదుగుతున్న బ్రిక్స్ కూటమిని మరింత బలోపేతం చేస్తాయని ఆయన హెచ్చరించారు. ప్రస్తుతం ప్రపంచ ఉత్పత్తిలో బ్రిక్స్ దేశాల (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా, ఈజిప్ట్, ఇథియోపియా, ఇండోనేషియా, ఇరాన్, యూఏఈ) వాటా 35 శాతానికి చేరిందని, అదే సమయంలో జీ7 దేశాల (కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, యూకే, అమెరికా) వాటా 28 శాతానికి పడిపోయిందని వోల్ఫ్ గుర్తుచేశారు. ఇది ఒక చారిత్రక ఘట్టం. పశ్చిమ దేశాలకు ప్రత్యామ్నాయంగా బ్రిక్స్ కూటమిని అమెరికాయే దగ్గరుండి పెంచి పోషిస్తోంది" అని ఆయన అన్నారు. గతంలో ట్రంప్ పలు సందర్భాల్లో బ్రిక్స్‌ను ఒక చిన్న బృందం అని, త్వరలో కనుమరుగైపోతుందని కొట్టిపారేశారు. ఉమ్మడి కరెన్సీని తీసుకొస్తే 100 శాతం టారిఫ్‌లు విధిస్తామని కూడా హెచ్చరించారు. అయితే, వోల్ఫ్ మాత్రం సోవియట్ కాలం నుంచి భారత్, రష్యాల మధ్య బలమైన సంబంధాలు ఉన్నాయని, అమెరికా ఇప్పుడు చాలా భిన్నమైన ప్రత్యర్థితో ఆడుతోందని హెచ్చరించారు.

### నేతాజీ అస్థికలను భారత్‌కు రప్పించాలి..

#### టోక్యో పర్యటనలో ఉన్న ప్రధాని మోడీకి బోస్ కుమార్తె వినతి

**బెర్లిన్, ఆగస్టు 29:** స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అస్థికలను భారత దేశానికి తీసుకురావాలని ఆయన కుమార్తె అనితా బోస్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు. ప్రధాని మోదీ ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్న నేపథ్యంలో ఆమె ఈ అభ్యర్థన చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. తన వయసు మీద పడుతున్నందున, ఈ సమస్యకు త్వరగా ఒక ముగింపు పలకాలని ఆమె విన్నవించారు. ప్రస్తుతం జర్మనీలో నివసిస్తున్న 82 ఏళ్ల అనితా బోస్ ఈరోజు ఓ జాతీయ మీడియా సంస్థతో మాట్లాడారు. ప్రధాని మోదీతో నేరుగా మాట్లాడే అవకాశం లభిస్తే, తన తండ్రి అస్థికలను స్వదేశానికి తీసుకురావాలని కచ్చితంగా కోరతానని ఆమె స్పష్టం చేశారు. గతంలో పీవీ నరసింహారావు ప్రభుత్వం నా తండ్రి అస్థికలను తీసుకురావడానికి ప్రయత్నించింది. ఆ ప్రయత్నాన్ని ఇప్పుడు మోదీ ప్రభుత్వం కొనసాగించాలి. నా వయసు రీత్యా ఈ విషయం నాకు మరింత అత్యవసరంగా మారిందని ఆమె భావోద్వేగంగా అన్నారు. ఈ సమస్యకు ఒక ముగింపు కావాలని నేను కోరుకుంటున్నాను. ఈ బాధ్యతను నా కొడుక్కి వారసత్వంగా ఇవ్వాలని నేను అనుకోవడం లేదని అనితా బోస్ చెప్పారు. ఇది కేవలం తన వ్యక్తిగత విషయం కాదని, తన తండ్రి యావత్ దేశానికి చెందిన వ్యక్తి అని ఆమె గుర్తుచేశారు. 1945 ఆగస్టు 18న తైవాన్‌లో జరిగిన విమాన ప్రమాదంలో నేతాజీ మరణించినట్లు పలు జాతీయ, అంతర్జాతీయ విచారణలు నిర్ధారించాయి. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయన, అక్కడి సైనిక ఆసుపత్రిలో కన్నుమూశారని నివేదికలు తెలిపాయి. ఆయన అస్థికలను జపాన్‌లోని టోక్యోలో ఉన్న రెంకోజీ బౌద్ధ ఆలయంలోని ఒక కలశంలో భద్రపరిచినట్లు బలంగా విశ్వసిస్తున్నారు.

# ప్రధాని మోడీ తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తి అరెస్టు

**పాట్నా, ఆగస్టు 29:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆయన తల్లిపై అసభ్య పదజాలంతో దూషణలకు పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు బీహార్ పోలీసులు తెలిపారు. అరెస్టైన నిందితుడు సింగ్వారాలోని బాపుర గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. దీనిపై విచారణ కొనసాగుతున్నట్లు పోలీసులు వెల్లడించారు. దర్భంగాలో ఇండియా కూటమి నిర్వహించిన రాజకీయ సభలో ఈ ఘటన చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వీడియో ఇంటర్నెట్‌లో వైరల్ కావడంతో తీవ్ర రాజకీయ దుమారం చెలరేగింది. మోదీ, ఆయన తల్లిపై చేసిన వ్యాఖ్యలను కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఖండించారు. ఈ ఘటనపై బీజేపీ నేతలు తీవ్రంగా స్పందించారు. ఇది 140 కోట్ల మంది భారతీయులను అవమానించడమేనని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నాయకుడు ప్రధాని మోదీ. ఇండియా కూటమి వేదికపై నుంచి ఇలాంటి అగౌరవకరమైన భాష వాడటం సిగ్గుచేటు. దీనికి బీహార్ ప్రజలు తగిన బుద్ధి చెబుతారు. ఇందుకు కాంగ్రెస్, ఆర్జేడీ నేతలు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ కూడా ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. రాహుల్ గాంధీ, తేజస్వి యాదవ్ ఉన్న వేదికపై నుంచి ప్రధాని తల్లిని అవమానించడం దేశంలోని మహిళలందరినీ కించపరచడమేనని అన్నారు. ఇండియా కూటమి భావజాలం ఎలాంటిదో ఈ ఘటన తెలియజేస్తోంది. భారత ప్రజాస్వామ్యంలో ఇలాంటి వాటికి చోటు లేదు. దేశం దీన్ని సహించదని ఆయన స్పష్టం చేశారు. కేవలం రాజకీయంగా ఎదుర్కోలేకనే కాంగ్రెస్, ఆర్జేడీ ఇలాంటి నీచస్థాయి వ్యక్తులను ప్రోత్సహిస్తున్నాయని ఆరోపించారు. ఇండియా కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఓటర్ అధికార్ యాత్ర'లో ఈ ఘటన జరిగింది. ఈ వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో రంగంలోకి దిగిన పోలీసులు, నిందితుడిని అరెస్ట్ చేసినట్లు దర్భంగా సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శుక్రవారం వెల్లడించారు.

# ఊహించని పరిస్థితే వస్తే నేనే అమెరికా అధ్యక్షుడిని

### ఉపాధ్యక్షుడు జెడివాన్స్ సంచలన ప్రకటన



**వాషింగ్టన్, ఆగస్టు 29:** అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికాలో ఏదైనా ఊహించని పరిస్థితి తలెత్తితే తాను అధ్యక్ష బాధ్యతలు స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నానంటూ సంచలన కామెంట్స్ చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోగ్యంపై ఊహాగానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో వాన్స్ వ్యాఖ్యలకు ప్రాధాన్యత సంతరించుకుంది. యూఎస్ఏ టుడేతో మాట్లాడిన జేడీ వాన్స్ ట్రంప్ ఆరోగ్యంపై మాట్లాడారు. 'అధ్యక్షుడు ట్రంప్ ఆరోగ్యంపై ఇటీవలే వచ్చిన కథనాలు అమెరికా ప్రజల్లో ఆందోళన రేకెత్తించాయి. అందులో వాస్తవం లేదు. ట్రంప్ ప్రస్తుతం ఆరోగ్యంగా, చాలా ఉత్సాహంగా ఉన్నారు. ఆయన ఆరోగ్యం విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కొన్నిసార్లు భయంకరమైన విషాదాలు చోటు చేసుకుంటున్నాయి. కానీ, వాటన్నింటినీ దాటుకొని తన పదవీ కాలాన్ని ట్రంప్ పూర్తి చేస్తారని ఆశిస్తున్నా. అమెరికా ప్రజలకు ఇంకా గొప్ప పనులు చేస్తారన్న నమ్మకం నాకు ఉంది. ఒకవేళ ఏదైనా ఊహించని పరిస్థితి తలెత్తితే అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించేందుకు నేను సిద్ధంగా ఉన్నాను' అంటూ వ్యాఖ్యానించారు. ప్రస్తుతం జేడీ వాన్స్ కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోగ్యంపై ఇటీవలే పలు ఊహాగానాలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. ఆయన చేతులపై కమిలిన గాయాలు కనిపించడం ఇటీవలే కలకలం రేపుతోంది. ట్రంప్ కుడిచేతి వెనుక భాగంలో ఓ తెల్లటి మార్క్ కనిపించింది. సోమవారం ఓవెల్ ఆఫీస్‌లో జరిగిన సమావేశం సందర్భంగా అది కెమెరాకు చిక్కింది. దీంతో ట్రంప్ ఆరోగ్యంపై ఆందోళన రేకెత్తించింది. ఇది చూసిన ట్రంప్ మద్దతుదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా, అమెరికా అధ్యక్ష ఎన్నికల సమయంలో ట్రంప్ వింత వ్యాధితో బాధపడుతున్నారంటూ వదంతులు వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఇటీవలే ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మానుయెల్ మాక్రాన్‌తో భేటీ సందర్భంగా ట్రంప్ చేతిపై కమిలిన గాయాలు కనిపించాయి. ఆ తర్వాత న్యూజెర్సీలో జరిగిన ఫిఫా క్లబ్ వరల్డ్ కప్ తిలకించేందుకు వచ్చిన ట్రంప్ కాస్త అనారోగ్యంతో బాధపడుతున్నట్లు కనిపించారు. కాళ్ల వద్ద నరాలు ఉబ్బిపోయినట్లుగా, కుడి చేతిపై పలు చోట్ల వాపు ఉన్నట్లు కెమెరా కంట పడింది. ఇప్పుడు మరోసారి ట్రంప్ కుడి అరచేతి వెనుక భాగంలో ఇలాంటి గాయాలే ఉండటం ఆందోళన కలిగిస్తోంది. ఆ కమిలిన గాయాన్ని దాచేందుకు అధ్యక్షుడు మేకప్‌తో కవర్ చేసినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన దృష్యాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.

### రష్యాకు మద్దతివ్వడంవల్లే భారత్‌కు ఈ గతి..

#### అమెరికా సెనెటర్ గ్రాహమ్ లిండ్సే వెటకారం

**వాషింగ్టన్, ఆగస్టు 29:** రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనా, బ్రెజిల్ వంటి దేశాలపై అమెరికా రిపబ్లికన్ పార్టీకి చెందిన సీనియర్ సెనేటర్ లిండ్సే గ్రాహం మరోసారి తీవ్రంగా విమర్శలు గుప్పించారు. ఈ దేశాల చర్యల వల్లే ఉక్రెయిన్‌లో రష్యా యుద్ధ యంత్రాంగం కొనసాగుతోందని ఆయన ఆరోపించారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు మద్దతు ఇస్తున్నందుకు భారత్ ఇప్పటికే మూల్యం చెల్లించుకుంటోందని, ఇతర దేశాలకు కూడా త్వరలోనే ఇదే గతి పడుతుందని ఆయన గట్టిగా హెచ్చరించారు. ఉక్రెయిన్‌లోని కీవ్ నగరంపై రష్యా జరిపిన భీకర దాడిలో 23 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన జరిగిన వెంటనే లిండ్సే గ్రాహం సామాజిక మాధ్యమం వేదికగా స్పందించారు. "రష్యా నుంచి చౌకగా చమురు కొనుగోలు చేస్తూ పుతిన్ యుద్ధానికి ఊతమిస్తున్న భారత్, చైనా, బ్రెజిల్ వంటి దేశాలకు ఇప్పుడెలా అనిపిస్తోంది? మీ కొనుగోళ్ల వల్లే పిల్లలతో సహా అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోతున్నారు. పుతిన్‌కు మద్దతిచ్చినందుకు భారత్ ఇప్పటికే మూల్యం చెల్లిస్తోంది. మిగతా దేశాలకు కూడా త్వరలోనే ఇదే గతి పడుతుందని ఆయన తన పోస్ట్‌లో పేర్కొన్నారు. గతంలో డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు భారత దిగుమతులపై 50 శాతం టారిఫ్‌లు విధించిన విషయాన్ని ఆయన పరోక్షంగా ప్రస్తావించారు. పుతిన్‌కు మద్దతివ్వడం వల్లే భారత్ ఇలాంటి పరిణామాలను ఎదుర్కొంటోందని వ్యాఖ్యానించారు. రష్యాతో వాణిజ్యం కొనసాగిస్తున్న ఇతర దేశాలు కూడా ఇలాంటి పర్యవసానాలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. లిండ్సే గ్రాహం చాలాకాలంగా రష్యా చమురు ఆదాయంపై విమర్శలు చేస్తున్నారు. "చమురు, గ్యాస్ ఆదాయం లేకపోతే రష్యా కుప్పకూలిపోతుంది. భారత్, చైనా, బ్రెజిల్ వంటి దాని వినియోగదారులను దెబ్బతీయడమే మా ప్రధాన లక్ష్యమని ఆయన గతంలో ఓ ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు. ఇతర దేశాల నుంచి వస్తున్న ఆదాయంతోనే రష్యా యుద్ధాన్ని కొనసాగిస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు.

# పాట్నాలో బిజెపి, కాంగ్రెస్ బాహా బాహీ



**పాట్నా, ఆగస్టు 29:** బీజేపీ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘర్షణ పడ్డారు. పార్టీ జెండాలతో బీహార్‌లోని పాట్నాలో ఒకర్ని ఒకరు కొట్టు కున్నారు. నిరసన ర్యాలీ భారీ విధ్వంసానికి దారి తీసింది. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఇటీవల ఓట్ అధికార్ యాత్ర నిర్వహించారు. ఆ ర్యాలీలో ఓ వ్యక్తి ప్రధాని మోదీపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. దీనికి నిరసన ఇవాళ బీజేపీ ర్యాలీ చేపట్టింది. అయితే ర్యాలీని అడ్డుకునేందుకు కాంగ్రెస్ నేతలు కూడా ర్యాలీ నిర్వహించారు. ఆ రెండు పార్టీలకు చెందిన నేతలు ఎదురుపడిన సమయంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసు కున్నట్లు తెలుస్తోంది. భారీ సంఖ్యలో కార్యకర్తలు పార్టీ జెండాలు ఉన్న కర్రలతో దాడి చేసుకున్నారు. ఓ దశలో కాంగ్రెస్ కార్యాలయం వద్ద కూడా దాడి జరిగింది. కాంగ్రెస్‌కు గట్టి బదులిస్తామని బీజేపీ నేత నితిన్ నాబిన్ అన్నారు. తల్లిని దూషించిన కాంగ్రెస్ పార్టీకి బీహారీలు గుణపాఠం చెబుతారని అన్నారు. దీనికి ప్రతీకారం తీర్చుకుంటామని ఆయన అన్నారు. నితీశ్ కుమార్ పాలన సరిగా లేదని, ఇదంతా ప్రభుత్వ జోక్యంతోనే జరుగుతోందని కాంగ్రెస్ నేత డాక్టర్ ఆశుతోష్ ఆరోపించారు. దర్భంగా జిల్లాలో జరిగిన ర్యాలీలో రఫీక్ అలియాస్ రాజా అనే వ్యక్తి అకస్మాత్తుగా మైక్‌ను అందుకుని ప్రధాని మోదీతో పాటు ఆయన తల్లిపై దుర్భాషలాడాడు. రఫీక్ అలియాస్‌ను భోపురా గ్రామస్థుడిగా గుర్తించారు. సిమ్రి పోలీసు స్టేషన్‌లో అతనిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. బితౌలీ వద్ద ర్యాలీ జరుగుతున్న సమయంలో ఈ ఘటన జరిగింది. చాలా తీవ్రమైన పదజాలంతో మోదీ, ఆయన తల్లిని తిట్టాడు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి అనుకూలంగా ఆ వ్యక్తి నినాదాలు చేశాడు. ప్రధాని మోదీపై దుర్భాషలాడిన వ్యక్తి రఫీక్ ను పోలీసులు అరెస్టు చేశారు.

# థాయ్‌మాజీ ప్రధాని షినవత్రాను తొలగించిన సుప్రీం కోర్టు



**బ్యాంకాక్, ఆగస్టు 29:** థాయ్‌ల్యాండ్ ప్రధాని పెటంగటార్న్ షినవత్రాకు గట్టి షాక్ తగిలింది. పొరుగుదేశమైన కాంబోడియా ప్రధానితో జరిపిన ఫోన్ సంభాషణపై షినవత్రాపై విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ చేపట్టిన ఆ దేశరాజ్యాంగ కోర్టు ఆమెను సస్పెండ్ చేస్తూ ఇటీవలే తీర్పు వెలువరించి తాజాచర్యల్లో భాగంగా ఆమెను పదవి నుంచి తొలగిస్తూ శుక్రవారం తీర్పు చెప్పింది. ఆమె నియమాలను ఉల్లంఘించారని, రాజ్యాంగం ప్రకారం ప్రధాన మంత్రి పదవికి అనర్హురాలని పేర్కొంది. ఓ ఫోన్ సంభాషణలో కంబోడియా మాజీ అధినేత హున్‌సేన్‌ను 'అంకుల్' అని సంబోధించిన పెటంగటార్న్ షినవత్రా తమ దేశ సైనిక కమాండర్‌ను తన విరోధి అని పేర్కొనడం వివాదానికి దారితీసింది. దేశ సరిహద్దుల్లో కంబోడియాతో ఉద్రిక్తతలు నెలకొన్న సమయంలో స్వయంగా ప్రధాని తమ దేశ సైనిక కమాండర్‌కు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేయడంపై ప్రజల్లో ఆగ్రహం పెల్లుబికింది. దీనిపై గత నెల విచారణ చేపట్టిన కోర్టు కంబోడియాతో జరిగిన దౌత్య వ్యవహారంలో ప్రధానమంత్రిగా నైతికతను ఉల్లంఘించారనిచెప్పడానికి తగిన ఆధారాలున్నా యని పేర్కొన్నది. ప్రధాన మంత్రి పదవి నుంచి సస్పెండ్ చేస్తూ రాజ్యాంగ కోర్టు తీర్పు చెప్పిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఆమెపై చర్యలు తీసుకుంది. పదవినుంచితొలగిస్తూ తీర్పు చెప్పింది. నైతిక ఉల్లంఘనలకు పాల్పడిన 62 ఏండ్ల ప్రధాని స్రెట్టాథావిసిన్ పదవి నుంచి దిగిపోయిన తర్వాత ప్రధాని బాధ్యతల నుంచి సస్పెండ్ అయిన రెండోవ్యక్తిగా షినవత్రా నిలిచారు.

# ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యా డ్రోన్ దెబ్బ: సముద్రంలో మునిగిన భారీ నౌక

**మాస్కో, ఆగస్టు 29:** ఉక్రెయిన్, రష్యా మధ్య యుద్ధం ఆపేందుకు ఓ వైపు చర్చలు జరుగుతున్నా రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు మాత్రం రోజురోజుకూ మరింత తీవ్రమవుతున్నాయి. తాజాగా కీవ్‌పై మాస్కో మరోసారి విరుచుకుపడింది. రష్యా జరిపిన సముద్ర డ్రోన్ దాడి కారణంగా ఉక్రెయిన్‌కు చెందిన అతిపెద్ద నౌక ధ్వంసమై మునిగిపోయింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలుసామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఉక్రెయిన్‌లోని ఒడెస్సా ప్రాంతంలో గత దనుబె నదిలో నిఘా నౌక సింఫెరోపోల్ మోహరించి ఉండగా రష్యా దానిపై దాడి చేసింది. సముద్ర డ్రోన్‌ను ప్రయోగించింది. ఈ దాడితో నౌక భారీగా ధ్వంసమై నీట మునిగినట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

## సంక్షిప్తంగా..

### కేరళ మంత్రి బంధువుల దారుణ హత్య



**కన్నూరు, ఆగస్టు 29:** కేరళలోని కన్నూర్ జిల్లా అలవిల్ లో దారుణం చోటుచేసుకుంది. ఇంట్లో ఒంటరిగా ఉంటున్న వృద్ధ దంపతులను దుండగులు దారుణంగా హతమార్చారు. పదునైన వస్తువుతో కొట్టి చంపి ఆపై మృతదేహాలను కాల్చేశారు. మృతులను కేరళ అటవీశాఖ మంత్రి ఏకే శశీంద్రన్ బంధువులుగా పోలీసులు గుర్తించారు. వివరాల్లోకి వెళితే మంత్రి ఏకే శశీంద్రన్ మేనకోడలు ఏకే శ్రీలేఖ (68), ఆమె భర్త ప్రేమరాజన్ (75) లు కన్నూర్ జిల్లాలోని అలవిల్ ప్రాంతంలో నివ సిస్తున్నారు. ఇద్దరు పిల్లలు విదేశాల్లో స్థిరపడడంతో ఒంటరిగానే కాలం గడుపుతున్నారు. ఈ క్రమంలో తల్లి దండ్రులను చూసేందుకు వస్తున్నట్లు ప్రేమరాజన్ కుమారుడు కబురు చేశాడు. ఆయనను ఎయిర్ పోర్ట్ నుంచి తీసుకువచ్చేందుకు కారు కోసం గురువారం సాయంత్రం డ్రైవర్ ఇంటికి వచ్చాడు. డోర్ కొట్టినా, ఎంత పిలిచినా స్పందించకపోవడంతో డ్రైవర్ పక్కింటి వారిని ఆశ్రయించాడు. బుధవారం తర్వాత ఆ దంపతులను తాము చూడలేదని వారు వెల్లడించారు. దీంతో ఇరుగుపొరుగు సాయంతో డోర్ బద్దలు కొట్టి లోపలకు వెళ్లిన డ్రైవర్‌కు కాలిన స్థితిలో శ్రీలేఖ, ప్రేమరాజన్‌ల మృతదేహాలు కనిపించాయి.

### మలేసియా వీసా ఫ్రీ ఎంట్రీతో భారతీయుల ఇక్కట్లు

**కౌలాలంపూర్, ఆగస్టు 29:** మలేషియా ప్రభుత్వం భారతీయులకు 30 రోజుల వీసా ఫ్రీ ఎంట్రీ సౌకర్యాన్ని కల్పించింది. అయితే, ఈ సదుపాయం అందుబాటులో ఉన్నప్పటికీ, చాలా మంది భారతీయ పౌరులు మలేషియా విమానాశ్రయాల్లో అడుగుపెట్టకుండానే వెనక్కి తిరిగి రావలసి వస్తోంది. అక్కడి ఇమ్మిగ్రేషన్ అధికారులు వారిని 'నాట్ టు ల్యాండ్' కేటగిరీ కింద చేర్చి, దేశంలోకి ప్రవేశాన్ని నిరాకరిస్తున్న ఘటనలు ఇటీవల పెరిగాయని భారత్‌లోని మలేషియా హైకమిషన్ వెల్లడించింది. భారతీయ ప్రయాణికులను వెనక్కి పంపడానికి గల ప్రధాన కారణాలను కూడా హైకమిషన్ స్పష్టంగా వివరించింది. ప్రయాణానికి సరిపడా డబ్బు లేకపోవడం, బస చేసేందుకు సరైన ఆధారాలు (హోటల్ బుకింగ్ వంటివి) చూపించకపోవడం, తిరుగు ప్రయాణానికి కచ్చితమైన విమాన టికెట్ లేకపోవడం వంటి కారణాలతో ఎంట్రీని నిరాకరిస్తున్నట్లు పేర్కొంది.

అంతేకాకుండా ఈ వీసా ఫ్రీ పదకాన్ని అడ్డం పెట్టుకుని ఉద్యోగాల కోసం వస్తున్నారని అనుమానం వచ్చినా కూడా వారిని అనుమతించడం లేదని తెలిపింది.

### ఇరాన్ ప్రయాణికులు విధిగా అనుమతులు పొందాలి

**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** ఇరాన్‌కు ప్రయాణించే భారత పౌరులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆ దేశానికి వెళ్లే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఎమిగ్రేషన్ క్లియరెన్స్ (వలస అనుమతి) తీసుకోవాలని స్పష్టం చేసింది. ఇప్పటివరకు ఇరాన్ ప్రయాణానికి ఈ క్లియరెన్స్ నుంచి మినహాయింపు ఉండేది. అయితే, ఆ మినహాయింపును రద్దు చేస్తూ భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. భారత పౌరుల భద్రత, వారి ప్రయోజనాలను కాపాడే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు విదేశాంగ శాఖ తన ప్రకటనలో పేర్కొంది.

ఎమిగ్రేషన్ చట్టం, 1983లోని సెక్షన్ 41(1) ప్రకారం కేంద్ర ప్రభుత్వానికి ఉన్న అధికారాలను ఉపయోగించి ఈ కొత్త నిబంధనను అమల్లోకి తెచ్చినట్లు వివరించింది. ఈ తాజా ఉత్తర్వులతో, 2006 డిసెంబర్ 28న జారీ చేసిన నోటిఫికేషన్ ద్వారా ఇరాన్ ప్రయాణానికి కల్పించిన మినహాయింపు పూర్తిగా రద్దయింది.

### పరువు హత్యల కట్టడికి సుప్రీంలో విజయ్ పిటిషన్

**న్యూఢిల్లీ, ఆగస్టు 29:** తమిళస్టార్ హీరో విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ ఓకీలక సామాజిక అంశంపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది. రాష్ట్రంలో పెరిగిపోతున్న పరువు హత్యలను అరికట్టేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరుతూ సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసింది. ఇటీవల తమిళనాడులో ఓ దళిత సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ దారుణ హత్యకు గురైన నేపథ్యంలో టీవీకే ఈ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. జులై 27న తిరునల్వేలిలో ఐటీ ఉద్యోగి కవిన్ సెల్వగణేషన్ పరువు హత్యకు గురయ్యారు. వేరొక సామాజిక వర్గానికి చెందిన యువతిని ప్రేమించడమే ఆయన హత్యకు దారితీసింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, యువతి సోదరుడు సుర్జిత్, తండ్రి శరవణన్‌ను అరెస్టు చేశారు. ఈ హత్య రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ నేపథ్యంలో బాధితుడికి న్యాయం చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి దారుణాలు పునరావృతం కాకుండా చూడాలని టీవీకే తన పిటిషన్‌లో పేర్కొంది.

Main tab page 8_Main tab page 8.qxd 8/29/2025 11:24 PM Page 1



## వినాయక మండపాల వద్ద విద్యుత్ భద్రతా జాగ్రత్తలు తప్పనిసరి

**- విశాఖపట్నం సర్కిల్ ఎస్ఈ జి శ్యాంబాబు**

**విశాఖపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త**

వినాయక చవితి మండపాల వద్ద విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని విద్యుత్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేసినట్లు విశాఖపట్నం సర్కిల్ ఎస్ఈ జి. శ్యాంబాబు తెలిపారు. ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి ఆదేశాల మేరకు ప్రజలకు, భక్తులకు, మండప నిర్వాహకులకు విద్యుత్



భద్రతా సూచనలు అందజేస్తున్నామని ఎస్ఈ చెప్పారు. విద్యుత్ శాఖ పేర్కొన్న సూచనలను పాటించి గణేష్ ఉత్సవాలను సురక్షితంగా, ఆనందకరంగా జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు. గణేష్ మండపాల వద్ద పాటించాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలు:.. అధికారిక కనెక్షన్లు: మండపాలకు తాత్కాలిక విద్యుత్ సరఫరా కోసం అధికారిక కనెక్షన్లు మాత్రమే తీసుకోవాలి. అనధికారిక కనెక్షన్లు లేదా విద్యుత్ దొంగతనం ప్రమాదకరం మరియు చట్టవిరుద్ధం. .. లైసెన్స్ ఉన్న ఎలక్ట్రీషియన్లు: విద్యుత్ పనులు లైసెన్స్ పొందిన ఎలక్టిషియన్లు లేదా నిపుణుల ద్వారా మాత్రమే చేయించాలి. .. ఫ్యూజ్ , సేఫ్టీ పరికరాలు: తగిన సామర్థం ఉన్న ఫ్యూజ్ వాడాలి. ఓవర్ లోడ్ అయ్యేంత ఎక్కువ పరికరాలు ఒకే లైన్లో పెట్టకూడదు. .. డిస్ట్రిబ్యూషన్ బోర్డు డి బి బోర్డు పెట్టి, అందులో తప్పనిసరిగా అమర్చాలి. వాటర్‌ప్రూఫ్ ఉండాలి. .. వైరింగ్ ఇన్సులేషన్: ఐ ఎస్ ఐ ప్రమాణాలు ఉన్న వైర్లు మాత్రమే వాడాలి. తెగిన వైర్లు, సడలిన జాయింట్లు వాడరాదు. అన్ని వైర్లు సరిగ్గా ఇన్సులేషన్ టేప్ తో కవర్ చేయాలి. .. సరైన ఎర్తింగ్: ప్రతి మండపానికి ప్రత్యేక ఎర్తింగ్ ఉండాలి. విద్యుత్ పరికరాలకు సరైన ఎర్తింగ్ ఉండేలా చూడాలి. మల్టీప్లగ్ ఓవర్ లోడింగ్ ను నివారించాలి. ఎర్తింగ్ రాడ్ తడి నేలలో సరిగ్గా పాతాలి. .. సురక్షిత దూరం: విద్యుత్ లైన్లకు, ట్రాన్స్ ఫార్మర్లకు కనీస దూరంలో మండపాలు ఏర్పాటు చేయాలి. బహిరంగ కేబుల్స్ లేదా విద్యుత్ లైన్ల నుండి సురక్షిత దూరంలో ఉండేలా చూడాలి. .. లైటింగ్ , డెకరేషన్: ఎల్ఈడి లైట్లు వాడాలి (తక్కువ వేడి, తక్కువ కరెంట్ వినియోగం). పాత బల్బులు వాడరాదు. లైట్లు, సీరియల్ సెట్ వైర్లు గోడలకు, లోహ వస్తువులకు నేరుగా తగలకుండా అమర్చాలి. .. పిల్లల భద్రత: పిల్లలను మీటర్లు, వైర్ల దగ్గరకి అనుమతించవద్దు. మండపాల్లో ఫ్యాన్లు, లైట్లు వాడేటప్పుడు ఓవర్ లోడ్ చేయకూడదు. .. విగ్రహాల తరలింపు సమయంలో జాగ్రత్త: గణేష్ విగ్రహాలను తరలించేటప్పుడు విద్యుత్ లైన్ల కు తగలకుండా జాగ్రత్త వహించాలి. .. అత్యవసర నంబరు: ఏపీ ఈపీడీసీఎల్ హెల్ప్ లైన్ నంబర్ 1912 కి అత్యవసర సమయాల్లో సంప్రదించాలి. .. వర్షాకాల జాగ్రత్తలు: వర్షాకాలంలో విద్యుత్ పరికరాలు తడవకుండా చూడాలి. తడి చేతులతో విద్యుత్ పరికరాలను తాకరాదు. .. షార్ట్ సర్క్యూట్ / స్పార్కింగ్ గమనించిన వెంటనే మెయిన్ స్విచ్ ఆఫ్ చేయాలి. పూలమాలలు, కాగితం, ప్లాస్టిక్ వస్తువులు విద్యుత్ లైట్ల దగ్గర ఉంచరాదు. అగ్ని ప్రమాద నియంత్రణ: అగ్నిప్రమాదాలను నివారించడానికి విద్యుత్ పరికరాలను భక్తుల చేరువలో పెట్టరాదు.

## హానికరమైన ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో కోటిలింగాల వినాయకుడు

**- నిర్వాహకులపై చిన్నారి సాహితి న్యాయపోరాటం**
**- జిల్లా కలెక్టర్, జివిఎంసి, పోలీస్ కమిషనర్, కాలుష్య నియంత్రణ మండలి, లంబోదర ట్రస్ట్‌కు లీగల్ నోటీసులు**
**- నా పోరాటం భావితరాల భవిష్యత్ కోసమే**
**: చిన్నారి గొంప సాహితి**

**గాజువాక,ఆగష్టు29,ప్రభాతవార్త**



గాజువాకకు చెందిన చిన్నారి గొంప సాహితి పర్యావరణ పరిరక్షణ కోసం గాజువాక డిపో కొత్త నక్కవాని పాలెంలో కోటిలింగాల వినాయకుడు పేరుతో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ కోటిలింగాలను తయారుచేసి వినాయకుడిగా అమర్చి దర్శనం, పార్కింగ్, చెప్పులు స్టాండ్, ఎగ్జిబిషన్, పేరుతో డబ్బులు వసూలు చేస్తున్న లంబోదర ట్రస్ట్ నిర్వాహకులపై న్యాయ పోరాటానికి సిద్ధమైంది. శుక్రవారం ప్రముఖ న్యాయవాది కాండ్రేగుల లీలా ప్రసాద్ తో జిల్లా కలెక్టర్,పోలీస్ కమిషనర్ కు పొల్యూషన్ బోర్డు అధికారాలకు, ప్లాస్ట్ ఆఫ్ పారిస్ తో తయారు చేసిన కోటి లింగాల వినాయకుడు మండపం నిర్వాహకులకు నోటీసులను పంపింది. ఎన్నిసార్లు పర్యావరణం కోసం ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వాడొద్దని చిన్నారి గొంప సాహితి ప్రాధేయపడిన నిర్వాహకులు స్పందించలేదని దీనితో చిన్నారి తన తండ్రి సహకారంతో న్యాయపోరాటాన్ని ప్రారంభించినట్లు తెలిపింది. అనుమతులు ఇచ్చిన సంబంధిత శాఖలకు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు, కోట్లింగాలు వాడటం వల్ల తీవ్రమైన పర్యావరణ కాలుష్యం కలుగుతోందని ఆమె ఆందోళన వ్యక్తం చేసింది. అంతే కాకుండా భక్తి ముసుగులో లంబోదర ట్రస్ట్ అనధికారంగా దర్శనం, పార్కింగ్, ఎగ్జిబిషన్, చెప్పులు స్టాండ్ పేర్లతో భక్తుల నుండి భారీ మొత్తాలు వసూలు చేస్తోందని తెలిపింది. ఇలాంటి కార్యక్రమాలకు



సంబంధిత శాఖలు ఎలా అనుమతులు ఇచ్చాయి? ఏ పత్రాలు తీసుకున్నారు? అనే అంశాలపై ఆర్ టీ ఐ దరఖాస్తులు కూడా వేశామని తెలిపింది. పి ఓ పి వ్యర్థాలను తొలగించి శాస్త్రీయంగా నిర్వర్తించాలని, అనధికారిక డబ్బు వసూళ్లను తక్షణం ఆపాలని డిమాండ్ చేసింది. నా పోరాటం భవిష్యత్ తరం బాగోగుల కోసమే నని, పర్యావరణ నష్టానికి పరిహారంగా లంబోదర ట్రస్ట్ ఒక కోటి చెట్లు నాటే బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. 15 రోజుల్లో చర్యలు తీసుకోకపోతే, ఈ అంశంపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్ (పిల్ )వేయనున్నట్లు ప్రముఖ న్యాయవాది కాండ్రేగుల లీలా హరిప్రసాద్ నోటీసులో హెచ్చరించారు.

## ఒంటికి నిప్పంటించుకుని వ్యక్తి ఆత్మహత్యాయత్నం

**ఆరిలోవ, ఆగస్టు 29, ప్రభాతవార్త**



ఆరిలోవ లాస్ట్ బస్టాప్ వద్ద ఉన్న సరిగమ బార్ అండ్ రెస్టారెంట్ సమీపంలో శుక్రవారం ఉదయం ఒక వ్యక్తి ఒంటికినిప్పంటించుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ విషయమై ఆరిలోవ సీఐ మల్లేశ్వర రావు ఇచ్చిన వివరాలు ఇలా ఉన్నాయి. హత్యాయ త్నానికి పాల్పడిన పుట్టా చిన్నారావు (40) తోటగరువు వద్ద ఉన్న వెంకటేశ్వర క్యాటరింగ్ లో వంట మాస్టర్ గా పనిచేస్తున్నాడు. తనకువచ్చిన ఆదాయాన్ని కుటుంబ పోషణకు తగినంత ఇవ్వక ఇబ్బంది పెట్టడం,ఈ విషయమై పలుమార్లు ఇంటిలో గొడవలు జరిగినపుడు చనిపోతానని బెదిరించేవాడని భార్య తెలిపింది.శుక్రవారం ఉదయం తాను చనిపోతానని కుటుంబ సభ్యులతో చెప్పి ఆరిలోవ లాస్ట్ బస్టాప్ వద్దఒంటికి నిప్పంటించుకున్నాడు. పలుమార్లు ఇంటిలో గొడవలు జరిగినపుడు చనిపోతానని బెదిరించేవాడని భార్య తెలిపింది.సమీపంలో ఉన్నవారు అతనికి రక్షించడానికి ప్రయత్నించడంతో కొన ఊపిరితో బయటపడ్డాడు. కుటుంబ కలహాలు కారణంగా చిన్నారావు ఈ దుర్ఘటనకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. చిన్నారావు కేజీహెచ్ లో చికిత్స పొందుతున్నాడు.

## మంత్రి ప్రసాద్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ పిఆర్ఓ గోపాల్‌రెడ్డి

**విశాఖపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త**



నగరానికి విచ్చేసిని రాష్ట్ర క్రీడలు రవాణా శాఖ మంత్రి మండపల్లి ప్రసాద్‌రెడ్డిని శుక్రవారం జిల్లా తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ కె గోపాల్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మంత్రి మండపల్లి గోపాల్‌రెడ్డిని నగరంలో పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

## సీఎం చంద్రబాబు మంత్రి లోకేష్ పర్యటన దృశ్యాలు..



## చంద్రబాబు విజనరీ లీడర్ షిప్ వల్లే రాష్ట్రానికి గ్లోబల్ పరిశ్రమల రాక

**విశాఖపట్నం ఆగస్టు 29 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజనరీ లీడర్ షిప్ వల్లే ఆర్సెలర్స్ మిట్టల్, గూగుల్ వంటి గ్లోబల్ కంపెనీలు రాష్ట్రంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. విడిభాగాల నుంచి పోటీతత్వం వరకు భారతదేశ ఏరో స్పేస్ తయారీ, ఎంఆర్ఓ రంగాలను వేగవంతం చేయడం అనే అంశంపై భారత విమానయాన మంత్రిత్వశాఖ, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ), సొసైటీ ఆఫ్ ఇండియన్ డిఫెన్స్ మ్యానుఫాక్చరర్స్ సంయుక్త ఆధ్వర్యాన విశాఖ నోవా టెల్ హోటల్ జరిగిన సదస్సులో మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సదస్సులో పరిశ్రమ ప్రముఖులు, గ్లోబల్ ఒరిజినల్ ఎక్విప్ మెంట్ మ్యానుఫ్యాక్చరర్స్, ఎంఎస్ఎంఇలు, విద్యావేత్తలు, ఏరోస్పేస్, రక్షణరంగ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... చంద్రబాబు గారు శంషాబాద్ ఎయిర్ పోర్టు నిర్మాణాన్ని ప్రారంభించినపుడు 5వేల ఎకరాలు ఎందుకని కొందరు విమర్శలుచేశారు, ఈరోజు తెలంగా రాష్ట్ర జిఎస్ డిపిలో 11శాతం ఒక్క శంషాబాద్ ఎయిర్ పోర్టువల్లే ఆ రాష్ట్రానికి సమకూరుతోంది. ఇప్పుడు అదే విజనరీ నేతృత్వంలో మనకు భోగాపురం ఎయిర్ పోర్టు రాబోతోంది. దీనిద్వారా ఉత్తరాంధ్ర రూపురేఖలు మారబోతున్నాయి. ప్రధాని మోడీజీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ప్రస్తుతం ఎపిలో డబుల్ ఇంజన్ సర్కారు పనిచేస్తోంది, సుందరమైన విశాఖ నగరంలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన ఎకో సిస్టమ్ అందుబాటులో ఉంది. విజన్ 2047 లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రతిఏటా 15శాతం వృద్ధిరేటు సాధించాల్సి ఉంది. స్పష్టమైన విజన్ తో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాభివృద్ధి కోసం అడుగులు వేస్తున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పారిశ్రామిక వేత్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు మూడు ముఖ్యమైన అనుకూలతలు ఇక్కడ ఉన్నాయి. ఒకటి విజనరీ లీడర్ షిప్, రెండోది అనుభవజ్ఞులైన యువ నాయకత్వం, మూడవది స్టార్టప్ రాష్ట్రం. చంద్రబాబుగారి విజన్, సమర్థ నాయకత్వంలో ఎపి పెట్టుబడులకు గమ్యస్థానంగా మారుతుంది. ఎపి ఏరోస్పేస్, డిఫెన్స్ సలహాదారుగా సతీష్ రెడ్డి లాంటి ప్రముఖులు కీలకమైన సలహాలు అందిస్తుండగా, సాయికాంత్ వర్మ లాంటి యువ ఐఎఎస్ అధికారులు పెట్టుబడులను పర్యవేక్షిస్తున్నారు. భారతదేశ చరిత్రలో అత్యంత పిన్నవయస్కుడైన రామ్మోహన్ నాయుడు లాంటి యువనాయకత్వం ఎపిలో ఉంది. అక్టోబర్ లో ఆర్సెలర్స్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభం కాబోతున్నాయి. ఆసియాలోనే అతిపెద్దదైన గూగుల్ డాటా సెంటర్ కు రాబోతోంది. పునరుత్పాదక ఇంధన రంగంలో వేగంగా అడుగులు వేస్తున్నాం. దేశంలోనే అతిపెద్ద హైబ్రిడ్ పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టును రెన్యూ సంస్థ రాయలసీమలో పనులు ప్రారంభించింది. మీరు ఆంధ్రప్రదేశ్ తో ఒప్పందం చేసుకున్నాక అది మీ ప్రాజెక్ట్ కాదు, పూర్తి బాధ్యత మాది. ఎపిలో పెట్టుబడులు పెట్టే ఏరోస్పేస్, డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరింగ్ సంస్థలకు సులభతరమైన అనుమతుల కోసం విధానపరమైన మార్పులు తెచ్చాం. ప్రధాని నరేంద్ర మోడీజీ వికసిత్ భారత్, చంద్రబాబుగారి విజన్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తున్నాం. ప్రస్తుతం 180 బిలియన్ డాలర్లు ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను నాటికి 2.4 ట్రిలియన్లకు చేర్చడమే మా లక్ష్యం. ఆంధ్రప్రదేశ్ లో విమానయాన, రక్షణరంగాల్లో పెట్టుబడులకు ఇద్దరు నాయుడులు (చంద్రబాబునాయుడు, రామ్మోహన్ నాయుడు) వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నారు. ప్రపంచ ఓఇఎంలు, ఎంఎస్ఎంఇలు, స్టార్టప్ లు, విద్యావేత్తలు మాతో కలిసి పనిచేయాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం. ఏరోస్పేస్ భవిష్యత్ ఆంధ్రప్రదేశ్ నేలపై నిర్మితమవుతోంది, ఇక్కడ పెట్టుబడులు పెట్టి, కొత్త ఆవిష్కరణలు చేయాల్సిందిగా మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర విమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర ఎంఎస్ఎంఇ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, సిఐఐ ఏపీ చైర్ పర్సన్ గన్నమని మురళీకృష్ణ, ఏపీ ఎకనామిక్ డెవలప్ మెంట్ బోర్డు సిఇఓ సాయికాంత్ వర్మ, ఏపీ ఏరోస్పేస్ ,డిఫెన్స్ సలహాదారు సతీష్ రెడ్డి, జిఎంఆర్ ఎయిర్ పోర్ట్స్ సిఇఓ కరణ్ బీర్ సింగ్ కల్రా, సిఐఐ డిప్యూటీ డైరెక్టర్ సోనాల్ బెనర్జీ, సయాంట్ ఫౌండర్ చైర్మన్ బివియర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్నా...ముందు నే మాట్లాడతా:రామ్మోహన్

*- రాముా....నువు కేంద్ర మంత్రివి*
*ఆఖరున మాట్లాడు నారా లోకేష్*
*- లోకేష్‌రామ్మోహన్ సరదా సంభాషణలతో*
*సభలో వెల్లి విరిసిన నవ్వులు*

**విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్ట్ 29, ప్రభాతవార్త**

దేశంలో ముఖ్యమంత్రి తర్వాత స్థానం ఆయన వారసునికే ఉంటుంది. ప్రొటోకాల్ పాటించడం అన్నది ఎక్కడా కానరాదు. సిద్ధాంతాలు, క్రమశిక్షణ నేపథ్యంలో ఏర్పడిన తెలుగు దేశం పార్టీలో మాత్రం అహంకారాలు, భేషజాలు కనిపించవు. ముఖ్యమంత్రి తనయుడైన నారా లోకేష్ శుక్రవారం విశాఖలో జరిగిన కార్యక్రమంలో ప్రొటోకాల్ కు విలువ ఇస్తూ సంస్కారాన్ని చాటుకోవడం అందరినీ ఆకట్టుకుంది. తెలుగుదేశం పార్టీ కోటిమంది సభ్యులుగల అతిపెద్ద కుటుంబం. ఎవరు ఏస్థాయి పదవుల్లో ఉన్నా వారికి గౌరవం ఇవ్వడం సాంప్రదాయంగా వస్తోంది. విశాఖ నోవాటెల్ లో జరిగిన ఏరోస్పేస్, డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరర్స్ సదస్సులో ప్రొటోకాల్ ను గౌరవిస్తూ, పరస్పర గౌరవంతో ఆత్మీయతను చాటుకున్న సన్నివేశం నారా లోకేష్, రామ్మోహన్ నాయుడు మధ్య జరిగింది. ప్రొటోకాల్ ప్రకారం కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు సదస్సులో చివరిగా మాట్లాడాల్సి ఉండగా, అంతకుముందుగా మంత్రి లోకేష్ ప్రసంగించడానికి ఉపక్రమించారు. అన్నా ముందు నేను మాట్లాడతాను అంటూ రామ్మోహన్ నాయుడు తన స్థానం నుంచి పైకి లేచారు. వెంటనే లోకేష్ వారిస్తూ... వద్దు రాము... ప్రొటోకాల్ ప్రకారం కేంద్ర మంత్రి స్థానంలో ఉన్న నువ్వు చివరగా మాట్లాడాలి, ఇప్పుడు నేనే మాట్లాడతానంటూ లోకేష్ ఉపన్యాసాన్ని ప్రారంభించారు. పదవులకు గౌరవం ఇస్తూ అన్నదమ్ముల్లా వారిద్దరి మధ్య సాగిన ఈ సరదా సంభాషణ సభకు విచ్చేసిన ప్రముఖులను అలరించింది.

## సీఎంకి బ్యాడ్జ్ పెడుతున్న జీవీఎంసీ కమిషనర్

**విశాఖపట్నం ఆగస్టు 29, ప్రభాతవార్త**

గురువారం విశాఖ నగరం ఆర్కే బీచ్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాప్ ఆన్ హాప్ ఆఫ్ డబుల్ డెక్కర్ ఎలక్ట్రికల్ బస్సులు ప్రారంభించిన కార్యక్రమంలో హాప్ ఆన్ హాప్ ఆఫ్ బ్యాడ్జి ను రాష్ట్ర ముఖ్యమంత్రి కి జీవీఎంసీ కమిషనర్ కేతన్ అతికించారు. బస్సులు ప్రారంభోత్సవం అనంతరం కమిషనర్ బస్సులో ప్రయాణించారు.



## వృద్ధులకు, నిరుపేదలకు అన్నప్రసాదం, పండ్లు పంపిణీ

**- పంపాన ఆనందరావు జన్మదిన వేడుకలు**

**విశాఖపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త**

పెదవాల్తేరుకు చెందిన పంపాన వంశస్తులు సమాజ సేవకుడు పంపాన ఆనందరావు (రాజు) జన్మదిన సందర్భంగా సమాజ సేవకుడు రెడ్ క్రాస్ సొసైటీలైఫ్ మెంబర్ అయిన ఆయన రెడ్ క్రాస్ సొసైటీ నిరాశ్రాయులు వసతి నందు నిరుపేదలకు వృద్ధులకు అనాధలకు అన్నసమర్పణ అంద జేశారు. ఈకార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



### ఎనర్జీ, టాలెంట్, డిటర్మినేషన్

## రాష్ట్ర యువకుల బ్లడ్‌లోనే ఉంది:మంత్రి లోకేష్

**విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్ట్ 29, ప్రభాతవార్త**

ఎనర్జీ, టాలెంట్, డిటర్మినేషన్ మన ఆంధ్ర రాష్ట్ర యువకుల బ్లడ్ లోనే ఉందని, ప్రభుత్వ పరంగా క్రీడాకారులను పోత్సహిస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. భారత హాకీ లెజెండ్, మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని శాప్ ఆధ్వర్యంలో విశాఖ ఆంధ్ర యూనివర్సిటీ కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మేజర్ ధ్యాన్ చంద్, తెలుగు భాషా వికాసానికి కృషిచేసిన గిడుగు రామ్మూర్తి చిత్రపటాలకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... కేబినెట్ మీటింగ్ లో స్పోర్ట్స్ గురించి చాలా చర్చించాం. ఉప ముఖ్యమంత్రి పవనన్న కూడా స్పోర్ట్స్ ను ప్రమోట్ చేయాలని, గ్రాస్ రూట్ మూమెంటమ్ క్రియేట్ చేయాలన్నారు. ఇప్పుడున్న పిల్లలు యూట్యూబ్, పబ్జీలకు అలవాటుపడ్డారు. వీటికి ఫుల్ స్టాప్ పెట్టాలంటే గ్రాస్ రూట్ మూమెంటమ్ క్రియేట్ చేస్తేనే సమాజంలో మార్పు వస్తుందని మేమందరం చర్చించాం, నమ్మాం అని అన్నారు. చంద్రబాబు నేతృత్వంలో ఒక గ్రాస్ రూట్ మూమెంటమ్ క్రియేట్ చేశారు, ఇది ప్రారంభం మాత్రమేనని అన్నారు. 24వేల మంది యువకులు దాదాపు పది క్రీడల్లో పాల్గొని.. జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు సుమారు 462 మంది విన్నర్స్ మనముందు ఉన్నారని, మిమ్మల్నందరినీ చూస్తే నాకు ఒకటి గుర్తుకువస్తుంది. ఎనర్జీ, టాలెంట్, డిటర్మినేషన్ మన ఆంధ్ర రాష్ట్ర యువకుల బ్లడ్ లోనే ఉందని అన్నారు. ఈ రోజు వేదికపైన కూర్చొన్న వారిని గమనిస్తే.. ఈ స్థాయికి రావడం వెనుక చాలా త్యాగం ఉందని అన్నారు. హంపీ తాను ఎదుర్కొన్న కష్టాల గురించి మాట్లాడారు. క్రీడల్లో తమ పిల్లలను తల్లిదండ్రులు కూడా ఎంకరేజ్ చేయని పరిస్థితి ఉంది, పట్టుదల, కమిట్ మెంట్ ఉంటే రాబోయే రోజుల్లో మీరు కూడా ఈ వేదికపై కూర్చొనే అవకాశం కలుగుతుందని అన్నారు.

**ప్రభుత్వపరంగా క్రీడాకారులను ప్రోత్సహిస్తాం**

ప్రభుత్వపరంగా క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తామని, దేశానికే కాదు.. ప్రపంచానికే ఏపీని క్రీడా రాజధానిగా మార్చాలనేది మా లక్ష్యం అన్నారు. మొదట విద్యావ్యవస్థలోనే మార్పు తీసుకువస్తామని, అందుకే ప్రతి శనివారం నో బ్యాగ్ డే ప్రకటించామన్నారు. లైఫ్ స్కిల్స్, స్పోర్ట్స్ ను ప్రోత్సహిస్తామని, తొలి అడుగు మాత్రమే వేశామని, అన్నీ సాధించామని చెప్పడం లేదని అన్నారు. చేయాల్సింది చాలా ఉందని, ఇది కేవలం ప్రభుత్వం వల్ల మాత్రమే సాధ్యం కాదు. ప్రైవేటు సంస్థలు కలిసికట్టుగా రావాలని పిలుపునిచ్చారు. మనం జేఎస్ డబ్ల్యూ, జీఎంఆర్ వంటి సంస్థలను చూశాం, అద్భుతంగా ఫండింగ్ చేస్తున్నారు, వాళ్లందరినీ ఒక ఫ్లాట్ ఫాం పైకి తీసుకువచ్చి పెద్ద ఎత్తున ఒక గ్రాస్ రూట్ మూమెంటమ్ క్రియేట్ చేయాలనేదే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు.

**క్రీడల కోసం ప్రపంచస్థాయి మౌలిక వసతులను కల్పిస్తాం**

క్రీడల కోసం ప్రపంచస్థాయి మౌలిక వసతులను కల్పిస్తామని చెప్పారు. మిమ్మల్నందరినీ ప్రమోట్ చేస్తామని, ఇది కేవలం మెడల్స్ కోసం మాత్రమే కాదు, ప్రజల ఆరోగ్యం కోసం కూడా అన్నారు. మంగళగిరిలో 45 పార్క్ లను నిర్మిస్తున్నామని, దీనివల్ల సోషల్ ఇంటిగ్రేషన్ కూడా ఏర్పడుతుందని అన్నారు.

**సాధించాలనే పట్టుదల, కసి ఉండాలి**

మనలో పట్టుదల, కసి ఉండాలి. అప్పుడే సాధించగలుగుతాం, జీవితంలో సక్సెస్ అంత సులభంగా రాదు, అనేక కష్టాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని, వాటన్నింటిని తట్టుకుని నిలబడాలని అన్నారు. మనల్ని అవమానించిన వారికి గుణపాఠం చెప్పాలనే కసి ఉండాలని అన్నారు. చంద్రబాబు, మోదీ జీవిత ప్రయాణం చూస్తే.. విజయాలు మాత్రమే కనిపిస్తాయని, దాని వెనుక అనేక వైఫల్యాలు కూడా ఉంటాయని అన్నారు.

**విద్యాశాఖ నుంచి ఎలాంటి మద్దతు కావాలన్నా అందజేస్తాం**

విద్యాశాఖ నుంచి ఎలాంటి మద్దతు కావాలన్నా ఇస్తామని మరోసారి స్పష్టం చేశారు. క్రీడల్లో బాగా రాణించాలని, ప్రభుత్వం ఏర్పాటుచేసిన పాలసీలో క్రీడాకారులు సాధించిన విజయాల పట్ల ప్రభుత్వం ఇవ్వాల్సిన నగదు బహుమతులు, రిజర్వేషన్లలో తగిన ప్రాధాన్యత కల్పించే బాధ్యత మేం తీసుకుంటాం అన్నారు. అనంతరం జాతీయ క్రీడా దినోత్సవంలో పాల్గొన్న ప్రముఖ క్రీడాకారులు పి.గోపీచంద్, ఎంఎస్ కే ప్రసాద్, కోనేరు హంపీని మంత్రి లోకేష్ ఘనంగా సత్కరించారు. వివిధ క్రీడల్లో రాణించిన సాకేత్ సాయి మైనేని, యర్రాజి జ్యోతి, ఈ.రజిని, డి.జ్యోతి కశ్రీ, షేక్ జెఫ్రిన్, పి.శివారెడ్డి, శ్రీమతి సత్యగీతతో పాటు పలువురు క్రీడాకారులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కె.రామ్మోహన్ నాయుడు, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎంపీ శ్రీభరత్, మంత్రులు వంగలపూడి అనిత, డోలా బాలవీరాంజనేయ స్వామి, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, ఎండీ పీఎస్ గిరీషా, ఎమ్మెల్యే గణబాబు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
శనివారం 30, ఆగస్టు 2025


## నాగశన గణపతిగా దర్శనం



విశాఖపట్నం, ఆగస్టు 29 ప్రభాతవార్త

శ్రీ సంపత్ వినాయక స్వామి శుక్రవారం నాగశన గణపతిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. వేకువ జాము నుండి స్వామివారికి అభిషేకాలు అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. నారాయణ సేవలో భాగంగా మధ్యాహ్నం సుమారు 2000 మంది భోజన ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం సాంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు.

## విశాఖ బీచ్‌లో డబుల్ డెక్కర్ బస్సులు

హాప్ ఆన్ హాప్ ఆఫ్ బస్సులకు జెండా ఊపి ప్రారంభించిన సీఎం చంద్రబాబు


12లో

## 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ కూటమి ప్రభుత్వ లక్ష్యం!


12లో

నాలెడ్జ్ బేస్డ్ ఎకానమీలో చార్టర్డ్ ఎకౌంటెంట్లు భాగస్వాములు కావాలి -ఐటీ మాదిరిగానే ఎఐ విప్లవంతో వచ్చే అవకాశాలను అందిపుచ్చుకుందాం -అసెంబ్లీలో అర్థవంతమైన చర్చల కోసం ఎఐ వినియోగిస్తున్నాం -అకౌంటింగ్, ఆడిటింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కు ఐసిఎఐ చొరవచూపాలి -రాబోయే నాలుగేళ్లలో విశాఖ రూపురేఖలు మార్చేసి రుణం తీర్చుకుంటాం -చార్టర్డ్ అకౌంటెంట్లకు రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి లోకేష్ పిలుపు

## విద్యార్థులే మన భవిష్యత్, ఆస్తి, సంపద!

సైయెంట్ ఫౌండేషన్ సహకారంతో విశాఖ జిల్లాలో 50 ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ ల్యాబ్స్ ఏర్పాటు -భవిష్యత్‌లో ఏఐ ఇండిస్ట్రియల్ రివల్యూషన్ రాబోతోంది -ఏఐ ద్వారా మనం ఎదుర్కొంటున్న ఏ సమస్యకైనా పరిష్కారం లభిస్తుంది -స్కూల్ ఎడ్యుకేషన్ అడ్వైజరీ కౌన్సిల్‌కు మోహన్ రెడ్డి ఛైర్మన్‌గా ఉండాలని కోరుతున్నా -విశాఖ రాడిసన్ బ్లూ రిసార్ట్‌లో 50 ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ ల్యాబ్స్‌ను వర్చువల్ ప్రారంభించిన మంత్రి నారా లోకేష్ -అంతకుముందు విశాఖ చంద్రంపాలెం జడ్పీ హైస్కూల్‌లో సైయెంట్ ఏఐ ల్యాబ్స్‌ను లాంఛనంగా ప్రారంభించిన మంత్రి


11లో

## ఏపీలో పుష్కలంగా
# ఫుడ్ ప్రాసెసింగ్‌కు అవకాశాలు



వచ్చే ఐదేళ్లలో రూ.1 లక్ష కోట్ల పెట్టుబడుల లక్ష్యం -మారుతున్న ఆహారపు అలవాట్లు, జీవనశైలితో పెట్టుబడి అవకాశాలు -విశాఖలో ఇండియా ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ సమ్మిట్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు -అమరావతిలో చాప్టర్ ఏర్పాటుపై ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రకటన


12లో

## ముందు నేను మాట్లాడుతా... వద్దు రాము, చివరి అవకాశం నీదే!


6లో

లోకేష్-రామ్మోహన్ సరదా సంవాదంతో సభలో నవ్వుల పువ్వులు

## విశాఖలో ఆర్టీసీ బస్సు దగ్ధం


12లో

## చంద్రబాబు విజనరీ లీడర్ షిప్ వల్లే రాష్ట్రానికి గ్లోబల్ పరిశ్రమల రాక!

శంషాబాద్ మాదిరిగానే భోగాపురం ఎయిర్ పోర్టు అభివృద్ధి చెందుతుంది -ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో పెట్టుబడులకు సులభతరమైన విధానం -ఒకసారి ఎంఓయుపై సంతకం చేశాక... ఆ పరిశ్రమ పూర్తి బాధ్యత మాదే -ఏరోస్పేస్, డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరర్స్ సదస్సులో మంత్రి నారా లోకేష్




6లో

## ఫిల్మ్ నగర్ భూ కేటాయింపుపై లోకేష్ హామీ


11లో

## ఎనర్జీ, టాలెంట్, డిటర్మినేషన్ ఆంధ్ర రాష్ట్ర యువకుల బ్లడ్‌లోనే ఉంది..

ప్రభుత్వపరంగా క్రీడాకారులను ప్రోత్సహిస్తాం -క్రీడల కోసం ప్రపంచస్థాయి మౌలిక వసతులను కల్పిస్తాం -విద్యాశాఖ నుంచి ఎలాంటి మద్దతు కావాలన్నా అందజేస్తాం -విశాఖ ఏయూ కన్వెన్షన్ హాల్‌లో జాతీయ క్రీడా దినోత్సవంలో పాల్గొన్న మంత్రి లోకేష్ -క్రీడాకారులను ఘనంగా సత్కరించిన మంత్రి



6లో

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత


11లో

## సింహాచలం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో సి.సి. కెమెరాలు

ప్రారంభించిన రవాణా శాఖ మంత్రి -స్త్రీ శక్తి పథకం విజవంతం -2.40 లక్షల స్త్రీలు ప్రయాణం, ఆర్టీసీకి రాష్ట్రం ప్రభుత్వం 96 కోట్లు చెల్లింపు -స్త్రీ శక్తీ పథకం రాష్ట్ర ప్రభుత్వంకి కష్టం కాదు, బాధ్యత


11లో

## రుషికొండ ప్యాలెస్‌ను సందర్శించిన పవన్‌కళ్యాణ్

ఈ భవనాలపై అసెంబ్లీ వేదికగా చర్చ జరగాలి -రూ. 450కోట్లు వెచ్చించారు.. దానికి తగ్గట్టుగా ఆదాయ మార్గాల్ని వెతుక్కోవాలి -టూరిజానికీ లబ్ధి చేకూరాలని వెల్లడి


11లో

## అర్బన్ మార్కెట్‌ను పరిశీలించిన కమిషనర్ ప్రసాద్ రాజు

**ఎలమంచిలి, ఆగస్టు 29, ప్రభాతవార్త**



పట్టణంలోని బ్యాంక్ ఆఫ్ బరోడా ఆవరణలోనే మెప్మా ఆధ్వర్యంలో అర్బన్ మార్కెట్ను నిర్వహించారు. ప్రతినెల జరిగే ఈ మార్కెట్లో 36 మంది ఎస్ హెచ్ జి సభ్యులు స్టాల్స్ ను నిర్వహిస్తారు. ఈ స్టాల్స్ లోని ఫ్యాన్సీ వస్తువులు, స్నాక్స్, బ్యాంగిల్స్,, ఫాన్సీ దుస్తులు, జ్యువలరీ ఐటమ్స్ కూడా అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు స్టాల్స్ ను పరిశీలించి సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి నెల నిర్వహించే ఈ అర్బన్ మార్కెట్ వలన ఎస్ హెచ్ జి సభ్యులు ఆర్థికంగా బలపడుతున్నారని వారు తయారు చేసుకునే ఉత్పత్తులకు గిరాకీ పెరుగుతుందని, అన్నారు. స్టాల్స్ ను పరిశీలించి సభ్యులతో మాట్లాడారు అందరూ రుణాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెప్మా సి ఎం ఎం పద్మావతి, డిపిఎంయు సిబ్బంది వరలక్ష్మి, సందీప్, జనసేన పార్టీ గాంధీనగర్ ఇన్చార్జ్ గుర్రాల శేఖర్, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఎస్బిఐ, ఏపీజీవీబీ సిబ్బంది పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం..

**ఎలమంచిలి ,ఆగస్టు 29, ప్రభాతవార్త**



హాకీ క్రీడాకారుడు ధ్యాన చంద్ జన్మదిన సందర్భంగా నిర్వహిస్తున్న జాతీయ క్రీడా దినోత్సవం పట్టణంలోని గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కే నరేష్, జీవి రెడ్డి, దాసరి మహేష్, జి రాంబాబు, సీనియర్ క్రీడాకారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## క్రీడలలో రాణిస్తే ఖ్యాతితోపాటు సంపాదన తథ్యం

**మాకవరపాలెం, ఆగస్టు 29, ప్రభాతవార్త**



విద్యార్థులు క్రీడలలో రాణిస్తే ప్రతిభతో పాటు ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని అవంతి ప్రిన్సిపాల్ సి. మోహన్ రావు అన్నారు. ఈ మేరకు స్థానిక అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రముఖ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యానచంద్ జన్మదినం పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించారు. అవంతి కళాశాలలో ఘనంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజాం కరాటే అకాడమీ చైర్మన్ కరాటే శిక్షకులు నారాయణ రావు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. శరీర దాదూర్యం కోసం వ్యాయామ కళాశాలకు వెళ్లడం కంటే క్రీడలలో పాల్గొనడంలో శారీరక దాడుర్యం తోపాటు మానసిక ధైర్యం ఆత్మవిశ్వాసం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో అవంతి కళాశాల ప్రిన్సిపల్ సి. మోహన్ రావు మాట్లాడుతూ క్రీడల కంటే చదివే ముఖ్యమని చెప్పే వారని, ప్రస్తుత తరుణములో చదువుతోపాటు క్రీడలు కూడా అత్యవసరంగా మారిందన్నారు. క్రీడలలో రాణించడం వలన ఉన్నతమైన శిఖరాలను అధిరోహించడమే కాకుండా ఆర్థిక పరిపుష్టి కూడా వృద్ధి చెందుతున్నారు. అవంతి ఫిజికల్ డైరెక్టర్ వి. శివ మాట్లాడుతూ మేజర్ ధ్యానచంద్ భారతదేశానికి మూడుసార్లు హాకీ క్రీడలో వరుసగా బంగారు పతకాలు సాధించి, భారతదేశ గొప్పతనాన్ని చాటి చెప్పారన్నారు. కార్యక్రమంలో జయకుమార్, జూనియర్ నేషనల్ బాక్సింగ్ ప్లేయర్ దివాకర్, నేషనల్ క్రీడాకారిని జ్యోతి, క్రీడాకారులను అవంతి ప్రిన్సిపాల్ మోహన్ రావు శాలువతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో అవంతి కళాశాల అధ్యాపక సిబ్బంది, పరిపాలనాధికారి డానియల్ రాజు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలుగు భాష సంస్కర్తల్లో అగ్రగణ్యులు గిడుగు కలెక్టర్ విజయ కృష్ణన్

**అనకాపల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త**



తెలుగు భాష సంస్కర్తల్లో గిడుగు రామమూర్తి అగ్రగణ్యులు అని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అన్నారు. గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి పురస్కరించుకొని శుక్రవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుబాషకు గిడుగు రామ్మూర్తి చేసిన సేవలు చిరస్మరనీయమని తెలిపారు. మాతృబాషను మరువకూడదన్నారు. తెలుగు సాహిత్యాన్ని సరళీకరించి, తెలుగు భాష తీయదనాన్ని సామాన్యుడికి చేరువ చేసిన రామ్మూర్తి పంతులు గారు తెలుగుభాషా సంస్కర్తల్లో అగ్రగణ్యులుగా నిలిచారన్నారు. వాడుకభాష ఉద్యమానికి ఆద్యులు, బహుముఖ ప్రజ్ఞాశాలి గిడుగు రామ్మూర్తి జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకోవడం ఎంతో సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింటు కలెక్టరు ఎం.జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి విజయ్ కుమార్, సూపరింటెండెంట్‌లు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదిగణపతి ఉత్సవాలు ప్రారంభం

**- ఆకట్టుకుంటున్న ఆది దేవుడు దర్శించుకున్న చోడవరం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు-చోడవరానికి ప్రత్యేక ఆకర్ష**

**చోడవరం, ఆగస్టు 29, ప్రభాతవార్త**



గణపతి నవరాత్రి ఉత్సవాలు లో భాగంగా చోడవరంలో ఈ ఏడాది నూతనంగా ప్రారంభించిన ఆది గణపతి ఉత్సవాలు ఆకట్టుకుంటున్నాయి.సీడీవీ ఏం సద్భావ టీం ఆధ్వర్యంలో స్తానిక హార్దింజ్ రెస్ట్ హౌస్ ప్రాంగణంలో ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా 63 అడుగుల గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.గత మూడు మాసాలుగా ఇందు కోసం సద్భావ టీం కొప్పాక రాజేష్ ఆధ్వర్యంలో తీవ్రంగా కృషి చేసి సత్ఫలితాలు పొందారు.దీంతో స్తానిక ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ రాజు తదితరులు ఆది గణపతి దర్శించుకొని నిర్వాహకులను అభినందించారు.దీంతో జిల్లా నలుమూలల నుంచి అనేక మంది భక్తులు స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరిస్తున్నారు.ఎక్కడ పండగ వాతావరణం నెలకుంది ఎగ్జిబిషన్ వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

## డిగ్రీ కళాశాలలో తెలుగు భాష, క్రీడల దినోత్సవ వేడుకలు

**చోడవరం, ఆగస్టు 29, ప్రభాతవార్త**



తెలుగు భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి జయంతి,ధ్యాన్చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడల దినోత్సవం" తెలుగు భాష దినోత్సవ వేడుకలు శుక్రవారం చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించుకున్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ తెలుగు భాషకు సరైన రూపాన్ని అందించిన గిడుగు రామ్మూర్తి సేవలను విద్యార్థులకు వివరిం చారు. ఆయన తెలుగు పితామహుడు అంటూ కొనియాడారు.ఈ సందర్భంగా గిడుగు చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే దేశానికి హాకీరంగంలో అంతర్జాతీయ ఒలం పిక్ క్రీడల్లో మూడు పథకాలు సాధించి దేశానికి అత్యున్నత పురస్కారాన్ని పొందిన వ్యక్తి ధ్యా న్చంద్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు.కార్యక్రమంలో జాతీయ సేవా పథ కం ప్రోగ్రాం ఆఫీసర్స్ బి పిచ్చమ్మ, డిమాల్యాద్రి, సమన్వయకర్త డాక్టర్ నారాయణ మూర్తి ,డాక్టర్ మల్లిబాబు, వి అప్పలనాయుడు, డాక్టర్ లక్ష్మీ మంగమ్మ, సిహెచ్ సుధీర్,డాక్టర్ జ్యోతి , డాక్టర్ సంధ్య శ్రీ,,డాక్టర్ కృష్ణారావు,వెంకటేష్, డాక్టర్ వాసు రాజు తదితరులు క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులను అభినందించారు.

## ధ్యాన్ చంద్ పుట్టినరోజు వేడుకలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**

భారత హాకీ క్రీడలో ఉన్నత శిఖరాలను అధిరోహించిన క్రీడాకారుడు ధ్యాన్ చంద్ పుట్టినరోజు పురస్కరించుకొని నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేషనల్ స్పోర్ట్స్ డే వేడుకలు జరిగాయి. పారా వాలీబాల్ ఒలంపిక్స్ కి ప్రాతినిధ్యం వహిస్తున్న అన్నం గణేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు క్రీడల పట్ల పలు ఆసక్తికర అంశాలను తెలియజేశారు. క్రీడలు శారీరక మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తా యని వైస్ ప్రిన్సిపల్ శ్రీమన్నారాయణ తెలిపారు.

# సర్వే డిపార్ట్మెంట్ అవినీతిపై విచారణ జరపాలి

**అనకాపల్లి, ఆగస్ట్ 29, ప్రభాతవార్త**



జిల్లా సర్వే డిపార్ట్మెంట్ లో జరుగుతున్న అవినీతి పై విచారణ జరపాలని ఆర్టీఏ ఉద్యమ కార్యకర్త ప్రవీణ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. అనకాపల్లి సర్వే డిపార్ట్మెంట్లో అవినీతి రాజ్యమేలుతోందని అన్నారు. అనకాపల్లి జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ విభాగానికి ఇంచార్జిగా ఎన్నో ఏళ్ల నుంచి కొనసాగుతున్న సుసర్ల గోపాలరాజ అవినీతి అక్రమాలకు అడ్డూ అదుపు లేకుండా పోతుందని అన్నారు. అనకాపల్లి మండలం కొత్తూరు పంచాయితీ రామాపురం కాలనీ సర్వే నెంబర్ 640/1 ని ఆనుకొని పిసినికాడ పంచాయితీ సరిహద్దు సర్వే నెంబర్ 21లో ఎటువంటి పట్టా, ప్లాన్ అప్రూవల్ లేకుండా అక్రమ నిర్మాణాలు జరుపుతున్న వారికి పూర్తి స్థాయిలో అండగా నిలిచారని అన్నారు. తన డిపార్ట్మెంట్ కే చెందిన అప్పటి గ్రామ సర్వేయర్ రాజేష్ తో అక్రమ నిర్మాణం జరుపుతున్న స్థలంలో ఇల్లు లేకుండానే ఇల్లు ఉందని తప్పుడు రిపోర్ట్ ఇప్పించారని తెలిసిందని అన్నారు. అలాగే 1999 లో వుడా అప్రూవల్తో వేసిన రామాపురం కాలనీ లేఔట్ సరిహద్దులకు దాదాపు 30 నుంచి 40 అడుగుల మేర వ్యత్యాసం ఉండేలా ఆయన ఇచ్చిన తప్పుడు రిపోర్టుల కారణంగా పిసినికాడ పంచాయితీలో భూములు ఉన్న దాదాపు 200 మందికి పైగా రైతులు, భూ యజమానులు తీవ్ర ఇబ్బందుల పాలవ్వడమే కాకుండా ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ కోర్టుల చుటూ తిరుగుతున్నారని అన్నారు. తమ ఆస్తులని కాపాడుకోవడంలో భాగంగా కొందరు ఆక్రమణదారుల బెదిరింపులకు లోనయ్యి ప్రాణాల మీదకి తెచ్చుకుంటున్నా ఈ విషయాన్నీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లినా ఎటువంటి ప్రయోజనం లేకుండా పోతుందని, వెంటనే అధికారులు ఇకనైనా మొద్దు నిద్ర వీడి విషయ పరిజ్ఞానం ఉన్న సర్వేయర్ల తో సర్వే జరిపి గ్రామాల సరిహద్దుల్ని ఉడా లేఔట్ ప్రకారం నిర్ణయించి వివాదాలు తలెత్తకుండా చూడాలని కోరుతున్నామన్నారు. ఇటీవల వ్రాత పరీక్షని నిస్సిగ్గుగా చెట్ల కింద నిర్వహించి సర్వే డిపార్ట్మెంట్ పరువు తీసేవిధంగా నిర్వహించి విమర్శల పాలైన విషయం ప్రజలందరికీ తెలిసిందేనని అన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే పీజిఆర్ఎస్ లో సర్వే డిపార్ట్మెంట్ తీరుపై ఫిర్యాదులు చేస్తే జిల్లా కలెక్టర్ తిరిగి ఈ అధికారినే విచారణ అధికారిగా నియమించడం, సమస్య పరిష్కారం అయిందంటూ జిల్లా అధికారులను ఈయన తప్పు దోవ పట్టించడం, సమస్య పరిష్కారం కాక ప్రజలు మళ్లీ పీజీఆర్ఎస్‌ను ఆశ్రయించడం ఒక ప్రహసనంగా మారుతుంది తప్ప సమస్యలు పరిష్కారం కావడం లేదని అన్నారు. జిల్లా అధికారులు న్యాయం చేయకుంటే న్యాయస్థానాలను ఆశ్రయించడం తప్ప వేరే మార్గం లేదని వాపోయారు. పరిస్థితి ఇంత అధ్వాన్నంగా ఉంటే ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు.

## ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు: కలెక్టర్ దినేష్‌కుమార్

**పాడేరు,ఆగస్టు29, ప్రభాతవార్త**




ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు, నో పార్కింగ్ జోన్ లపై దృష్టి సారించాలి, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలి అని జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ అన్నారు. రహదారి ప్రమాదాల నివా రణకు అన్ని వర్గాల వారికి అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జరిగిన రహదారి భద్రతా సమావేశంలో జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాలపై ఆరా తీశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నో పార్కింగ్ జోన్ లపై దృష్టి సారించాలి, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలి, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రమాదాల సమాచార నివేదికలను ఎప్పటికప్పుడు అందించి కేసులు పరిష్కార చర్యలు వెంటనే చేపట్టాలన్నారు. జాతీయ రహదారులు, ఆర్ అండ్ బి, వైద్య రవాణా తదితర శాఖలు పరస్పర సహకార సమన్వయంతో పని చేయాలని సూచించారు. లైసెన్స్ లేకుండా వాహనం నడపడం నేరమని ప్రత్యేక తనిఖీలు ఏర్పాటు చేసి నివారించాలన్నారు. నో పార్కింగ్ స్థలంలో పార్కింగ్ చేయకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలి, సంతలలో పార్కింగ్ కి ఏర్పాటు చేయాలన్నారు. జాతీయ రహదారుల్లో ప్రధాన రాదారుల్లో సంతలు జరుగుతున్నాయి వాటికి పంచా యతీ రాజ్, ఆర్అండ్ బి, పోలీస్, రెవిన్యూ, ట్రాన్స్పోర్ట్ శాఖలు సమన్వయంతో ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో చింతపల్లి ఎఎస్పి నవ జ్యోతి మిశ్రా, జిల్లా రవాణాధికారి కెవి ప్రకాష్ రావు, జిల్లా రహదారులు భవనాల ఈఈ బాల సుందర బాబు, అదనపు వైద్య ఆరోగ్య అధికారి డా టి ప్రతాప్,పంచాయతీరాజ్ డిఈ నరేన్ కుమార్, ఆర్టీసీ,జాతీయ రహదారుల అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలపై అర్జీఇస్తే సత్వర పరిస్కారం

**- చైర్‌పర్సన్ డా. బి. సత్యనారాయణ**

**రాజవొమ్మంగి, ఆగస్టు 29, ప్రభాతవార్త**



విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొనే సమస్యలపై అర్జీ రూపంలో ఇస్తే సత్వర పరి స్కారం చేయడం జరుగుతుందని సి. జి. ఆర్. ఎఫ్ చైర్ పర్సన్ డా. బి. సత్యనారాయణ అన్నారు. రాజవొమ్మంగి విద్యుత్ కార్యాలయం లో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక శుక్రవారం నిర్వహించారు . విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సు స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో జరిగింది అక్కడ విద్యుత్ సమస్యల పరిష్కరానికి సి. జి. ఆర్. ఎఫ్ ను ఎలా సంప్రదించాలనే విషయంపై విద్యార్థులకు అవగాహనను కల్పించారు. విద్యుత్ భద్రత, సౌర విద్యుత్ పై వివరించారు. రాజవొమ్మంగి విద్యుత్ కార్యాలయం వద్ద నిర్వహించిన సమావేశంలో విద్యుత్ వినియోగదారుల నుండి 5 ఫిర్యాదులు వచ్చాయి.ఈ సమావేశమునకు (సి.జి.ఆర్.ఎఫ్) చైర్ పర్సన్ డా. బి. సత్యనారాయణ, సాంకేతిక సభ్యులు యస్. రాజుబాబు, స్వతంత్ర సభ్యులు యన్. మురళీ కృష్ణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి. గాబ్రియేల్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ యల్ సిహెచ్ పాత్రులు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. గోపాలకృష్ణ పాల్గొని పలు విద్యుత్ సమస్యలను తెలిపారు..

## తండ్రిని హతమార్చిన తనయుడు...!

**కొయ్యూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త**



తండ్రి కొడుకుల మధ్య తరచూ జరుగుతున్న తగాదా చిలికి చిలికి పెద్దదై తండ్రి ప్రాణాలను బలిగొన్న సంఘటన ఇది. మంప ఎస్ఐ శంకర్రావు అందించిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని మఠం భీమవరం పంచాయతీ బొడ్డుమామిడి లంక గ్రామానికి చెందిన కెచ్చలి బొడ్డయ్య తరచూ తన భార్యతో గొడవ పడుతుండడంతో కుమారుడు కెచ్చలి లోవరాజు తన తండ్రి బొడ్డయ్య ప్రవర్తన నచ్చక తండ్రితో తరచుగా గొడవపడేవాడు. ఇందులో భాగంగా మృతుడు బొడ్డయ్య గురువారం రాత్రి తన భార్యతో కూర విషయంపై గొడవపడ్డారు దీనితో కోపగించిన కుమారుడు లోవరాజు రెడ్డి తండ్రిని చంపాలని నిర్ణయించుకొని పక్కనే ఉన్న చెక్క పీటతో బలంగా కొట్టడంతో బొడ్డయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. ముద్దాయి పరారీ లో ఉండగా, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు మంప ఎస్సై శంకర్రావు తెలిపారు.

## మూడు పి. హెచ్. సి లను జిల్లా వైద్యాదికారి తనిఖీలు

**రాజవొమ్మంగి, ఆగస్టు 29, ప్రభాతవార్త**



మండలంలో మూడు పి. హెచ్. సి లను గురువారం జిల్లా వైద్యాధికారి డా. టి విశ్వేశ్వరనాయుడు ఆకస్మికంగా తనిఖీలను నిర్వహించారు. రాజవొమ్మంగి పి. హెచ్. సి లో రికార్డులను తనిఖీ చేసి రోగులు వార్డులు, ల్యాబ్ రూమ్ ను చూసారు. బర్త్ వెయిటింగ్ హాలు ను చూసారు. లాగరాయి పి. హెచ్. సి లో అన్నీ పరిశీలించారు. ఇటీవల పాడేరులో జరిగిన సమావేశంలో లాగరాయి పి. హెచ్. సి పరిధిలో ఎక్కువగా కాళ్ళ వాపులుతో బాధపడుతున్నట్లు ఎంపిపి గోము వెంకటలక్ష్మి జిల్లా కలెక్టర్ దృష్టికి తేవడం జరిగింది. పి. హెచ్. సి లో కాళ్ళ వాపుతో ఉన్న రోగులను ఎంపిపి వెంకటలక్ష్మి చూపించారు. జడ్డంగి పి. హెచ్. సి లో రికార్డులను పరిశీలించి రోగులు వార్డులను చూసారు. జడ్డంగి పి. హెచ్. సి పరిధిలో రోగులు సంఖ్య ఎక్కువగా ఉంటుందని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు, మండల సర్పంచులు సమైక్య అధ్యక్షులు కొంగర మురళీకృష్ణ జిల్లా వైద్యాదికారికి తెలిపారు. జడ్డంగి పి. హెచ్. సి లో ప్రసవానికి వచ్చిన గర్భిణీలను రిఫర్ చేయడం వల్ల ఐదు పి. హెచ్. సి లకు తిప్పిన తరువాత శిశు మరణాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ప్రసవానికి వచ్చే వారికీ భోజన సౌకర్యం కల్పిస్తే ఇక్కడే ప్రసవాలు జరుగుతాయని రామారా వు, మురళీకృష్ణ అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి గోము వెంకటలక్ష్మి, సర్పంచులు లోతా రామారావు, కొంగర మురళీ కృష్ణ,, డా. శరత్ చంద్ర, సి.హెచ్.ఓ పి.సత్యవతి, యం.పి.హెచ్.ఇ ఓ గొడుగు నాగవాసు, స్టాఫ్ నర్స్ శిరీష, హెల్త్ అసిస్టెంట్ శ్యామ్యూల్, పార్మాసిస్ట్ దుర్గ, ప్రకాష్ పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

**అరకు రూరల్, ఆగస్టు; 29 ప్రభాతవార్త:**



అరకులోయ మండల కేంద్రంలోని శారద నికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా గిడుగు వెంకట రామ మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయురాలు డి నాగలక్ష్మి మాట్లాడుతూ గిడుగు వెంకట రామమూర్తి గొప్ప కవి అని అన్నారు ఆయన తెలుగు భాషాకు చేసిన సేవలను గౌరవించుసుకోవడానికి ఆగస్టు 29న తెలుగు దినోత్సవం జరుపుకుంటారన్నారు.ఈ తెలుగు భాషా గొప్ప తనాన్ని దాని ప్రాముఖ్యతను అను బంధాన్ని గుర్తు చేసుకోవాలని గిడుగు వెంకట రామమూర్తి ఆధునిక తెలుగు భాషా కు చేసిన సేవలను. ప్రాముఖ్యతని అతను చేసిన కృషి ని ఆయన చేసిన మార్పులు తెలుగు బాషా ను సామాన్యులకు దగ్గర చేసాయని తెలిపారు.

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

**నక్కపల్లి, ప్రభాతవార్త**



జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా స్థానిక హై స్కూల్ ప్రాంగణంలో బియస్ హాకీ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హాకీ క్లబ్ కార్యదర్శి కొల్నాటి తాతాజీ, క్రీడాకారులు సమక్షంలో మేజర్ ధ్యాన్ చంద్ 120 వ జన్మదినాన్ని పురస్కరించుకొని ముందుగా హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం క్రీడాకారులుకు పళ్ళు, స్వీట్స్ పంచి గ్రామపుర వీదుల్లో జాతీయ జెండా చేతపట్టి జై భారత్ జై జై భారత్ నినాదాలు తో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఇటీవల హాకీ టోర్నమెంట్ లో విజయాలు పొందిన క్రీడాకారులుకు హాకీ ఫౌండర్ బలిరెడ్డి సూరిబాబు, అధ్యక్షులు చిన్న అప్పారావు,సీనియర్ మాజీ క్రీడాకారుడు రామచంద్ర రావు, కోచ్ రాంబాబు,కొల్నాటి నానాజీ అద్దూరి రజిత్,శివాజీ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా తెలుగు భాషా, జాతీయ క్రీడా దినోత్సవాలు...

**అగనంపూడి, ప్రభాతవార్త**



వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు వెంకట రామూర్తి పంతులు, హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా మండలములోని ఇస్లాంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవాలు ఘనంగా జరిపించారు. ఈ సందర్భంగా తెలుగు భాష గొప్పదనం, తియ్యదనం తెలియజేస్తూ విద్యార్థులు భువన విజయం తో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. అలాగే తెలుగు కవులు, తెలుగు భాషను ప్రోత్సహించే పండితుల జీవిత చరిత్రలు తెలియజేసేలా ప్రదర్శన ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గేదెల ప్రమీల, సీనియర్ ఉపాధ్యాయులు ఆనందరావు, హక్ తెలుగు భాషోపాధ్యాయులు అప్పలనాయుడు, బ్రహ్మానందం, అశాలత, ఫిజికల్ డైరెక్టర్లు బీ.అన్నాజీ రావు, మహమ్మద్ నిజాముద్దీన్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు పంట కాలవలో పడి మహిళ మృతి...

**ఎలమంచిలి,ఆగస్టు 29, ప్రభాతవార్త**



మండలంలోని తురంగలపాలెం గ్రామానికి చెందిన నడిగట్ల రాము (50) ప్రమాదవశాత్తు కాలుజారి పంట కాలవలో పడి మహిళ మృతి చెందినట్లు రూరల్ ఎస్సై ఉపేంద్ర తెలిపారు. రూరల్ ఎస్సై ఉపేంద్ర తెలిపిన వివరాలు ప్రకారం తరంగలపాలెం గ్రామానికి చెందిన నడిగట్ల రాము (50) భర్తతో కలిసి గురువారం ఉదయం పొలం పనులకు వెళ్ళగా పని పూర్తయిన రాత్రి సమయంలో సుమారు 7 గంటల సమయంలో భర్త ముందుగా పాలు క్యాన్ తీసుకుని సైకిల్‌పై వెళ్లగా, భార్య నడుచుకుంటూ ఇంటికి రాకపోవడంతో చుట్టుపక్క ప్రాంతాలు గాలించగా శుక్రవారం ఉదయం పంట కాలువలో మహిళ మృతదేహం తేలడంతో ఆ మహిళను రాముగా గుర్తించి రూరల్ పోలీసులకు మృ తురాలి భర్త ఫిర్యాదు మేరకు కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై ఉపేంద్ర తెలిపారు.

## జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు నేత్రదానం చేయండి

**- ఇద్దరకు చూపునివ్వండి ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు**

**చోడవరం, ఆగస్టు 29, ప్రభాతవార్త**



జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు సందర్భంగా స్థానిక శాసనసభ్యులు కేఎస్ఎన్ఎస్ రాజు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు శుక్రవారం ఉదయం పార్టీ కార్యాలయంలోనూ గవర్నమెంట్ హాస్పిటల్ లోనూ నేత్రదానం చేయండి మరో ఇద్దరికి చూపునివ్వండి అని ప్రతిజ్ఞ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కళ్లను పరిరక్షించుకోవాలని అలాగే నేత్ర దానం చేయడం వలన మరో ఇద్దరికి వెలుగునిస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు నేత్రదానం చేయడం వలన భౌతికంగా మనిషి లేకపోవచ్చు గాని జీవితాంతం మరో ఇద్దరు జీవితంలో వెలుగులు నింపుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పెదబాబు, హాస్పిటల్ సూపరెండెంట్ దినేష్, హాస్పటల్ కమిటీ చైర్మన్ దేవరపల్లి వెంకట అప్పారావు, డైరెక్టర్లు పప్పు శ్రీనివాస్, పాలిబోయిన పార్వతీ దేముడు, బొబ్బిలి ఈశ్వరరావు, అనకాపల్లి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎలకా మల్లిబాబు, చోడవరం టౌన్ అధ్యక్షులు చిన్న, గుమ్మాల సత్తిబాబు, పార్థు, బొబ్బిలి శ్యాం, తెలుగు యువత నాయకుడు సకురు కోటేశ్వరరావు, శివాలయం చైర్మన్ గూనూరు సురేష్, కిలపర్తి శ్రీను, హాస్పటల్ సిబ్బంది అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం


**కసింకోట, ఆగస్టు 29, ప్రభాతవార్త**



మండలంలోని బయ్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవం ఘనంగా జరిపారు. ముందుగా గిడుగు రామమూర్తి చిత్రపటానికి తెలుగు ఉపాధ్యాయుడు ఎం. రాము నాయుడు, ఉపాధ్యాయ బృందం పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రామానాయుడు మాస్టారు మాట్లాడుతూ తెలుగు భాష యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు ఉపాధ్యాయులకు వివరించారు. మాతృభాష తెలుగులోనే అందరూ మాట్లాడాలని ఆయన కోరారు. మారుతున్న కాలంతోపాటు తెలుగు భాష యొక్క ఉనికి కోల్పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి దశ నుండి తెలుగును ఇష్టంగా చదివి తెలుగు భాష ప్రాముఖ్యతను పెంచాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.వి.రవి, నాగలక్ష్మి, ఈవీ లక్ష్మి, రత్నాకర్, ఎం, అప్పారావు, జి. కృష్ణమూర్తి, ఎన్. సత్యారావు, శ్రీదేవి, వీరమని, జోగి నాయుడు, విజయ తదితరులు పాల్గొన్నారు.

## ఒడ్డిమెట్టలో శానిటేషన్ పనులను పర్యవేక్షించిన ఎండిఓ" దెందుకూరి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని దేవవరం సచివాలయం పరిధిలో ఉన్న ఒడ్డిమెట్ట తోపాటు పలు వార్డుల్లో మంగళవారం ఉదయం జరుగుతున్న శానిటేషన్ పనులను ఎండిఓ దెందుకూరు సీతారామరాజు శుక్రవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా తడి చెత్త పొడి చెత్త సేకరించే విషయంలో పలు సూచనలు చేశారు. చెత్త సంపద కేంద్రాల నిర్వహణపై కార్యదర్శులతో మాట్లాడారు. పలు బావుల్లోని ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయించారు. గ్రామాల్లో ఎక్కడ కూడా చెత్త ఉండకుండా చూసుకోవాలని కార్యదర్శి తో పాటు సచివాలయం సిబ్బందికి తెలియచేశారు. ఆయనతోపాటు డిప్యూటీ ఎంపీడీవో చలపతిరావు, కార్యదర్శి ఉన్నారు.

Main tab page 62_Main tab page 62.qxd 8/29/2025 11:23 PM Page 1



## రాష్ట్రంలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు
# 3శాతం స్పోర్ట్స్ కోటా

**మహిళా క్రికెటర్ల విజయాలు స్ఫూర్తిదాయకం**
**రాబోయే పదేళ్లలో రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి ప్రణాళికలు**
**తల్లిదండ్రుల మైండ్ సెట్‌లో మార్పు రావాలి**
**భారత మహిళా జట్టు క్రీడాకారిణులతో మంత్రి లోకేష్ ముఖాముఖి**

**విశాఖపట్నం ఆగస్టు 29 ప్రభాతవార్త**

ష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించడానికే 3శాతం స్పోర్ట్స్ కోటా అమలు చేయాలని నిర్ణయించినట్లు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. బ్రేకింగ్ బౌండరీస్ విత్ నారా లోకేష్ పేరిట భారత మహిళా క్రికెటర్లతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... క్రీడలను ప్రోత్సహించడంలో చంద్రబాబునాయుడుకి ప్రత్యేకమైన చరిత్ర ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో ఆఫ్రో ఏషియన్ గేమ్స్ ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు, అంతర్జాతీయ ప్రమాణాలతో క్రీడా గ్రామాన్ని కూడా ఆయన నిర్మించారు. ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే పదేళ్లలో క్రీడల అభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపడతామని తెలిపారు. ఇటీవల ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు యోగాంధ్ర కార్యక్రమాన్ని



ఉద్యమంలా నిర్వహించాం. గ్రాస్ రూట్ లెవల్ లో క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక చర్యలు చేపడతామని తెలిపారు. అయితే క్రీడల్లో బాలికలను ప్రోత్సహించే విషయంలో తల్లిదండ్రుల మైండ్ సెంట్‌లో మార్పు రావాల్సి ఉంది.పదేళ్లలో క్రీడాభివృద్ధికి ప్రణాళికలుఇప్పటికిప్పుడు క్రీడలను అభివృద్ధి చేయడానికి మౌలిక సదుపాయాలు, ప్లేగ్రౌండ్ల కొరత ఉంది. రాష్ట్రంలో 43వేల పాఠశాలలు ఉన్నా తగినంతమంది పిఇటిలు లేరు. ఈ పరిస్థితుల్లో ఒక్కసారిగా క్రీడారంగాన్ని మార్చడం కష్టతరమైన పని అని అన్నారు. విభిన్న నేపథ్యాల నుంచి వచ్చి ఈస్థాయికి ఎదిగిన మీ ప్రయాణం అంత తేలికైనది కాదు, చాలా కాలం పాటు మహిళల క్రికెట్‌ను పురుషుల ఆటకు సబ్ సెక్టార్ గా మాత్రమే చూసేవారు. మీకు సరిపడా మీడియా కవరేజ్, సదుపాయాల కొరత, ప్రోత్సహం లేమి వంటి ఎన్నో సమస్యలను మహిళా క్రికెటర్లు ఎదుర్కొన్నారు. అయితే ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. మీ అసమాన ప్రతిభతో భారత క్రీడాభిమానులు తలెత్తుకునేలా చేశారని కొనియాడారు. గత వరల్డ్ కప్‌లలో మీ ప్రదర్శన అద్భుతంగా ఉంది, మీ మ్యాచులకు గు అభిమానులు హర్షధ్వానాలతో మద్దతు తెలిపారు. ఈసారి కూడా మీ ప్రదర్శన మరింత మెరుగ్గా ఉంటుందని భావిస్తున్నా. మీరు పొందిన ఆసియా గేమ్స్ బంగారు పతకం (2022), ఐసీసీ అండర్19 మహిళల టీ20 కప్ (2025), ఏడుసార్లు ఆసియా కప్ విజయం అద్భుతమైన విజయాలు మాత్రమే కాదు, అవి మీలో దాగి ఉన్న అద్వితీయమైన శక్తికి నిదర్శనం. బిసిసిఐ చొరవ అభినందనీయంలింగ అసమానతలను తొలగించేందుకు బిసిసిఐ చొరవ అభినందనీయం. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ మహిళా క్రికెటర్ మిథాలీరాజ్, భారత మహిళా క్రికెట్ జట్టు కెప్టెన్ అరుణ్ ప్రీత్ సింగ్, ఆర్ సిబి కెప్టెన్ శృతి, మిడిల్ ఆర్డర్ బ్యాటర్ జెమిన్, దీప్తి శర్మ, అంతర్జాతీయ క్రికెటర్ ఎంఎస్ కె ప్రసాద్, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కేశినేని చిన్ని, కార్యదర్శి సానా సతీష్, విశాఖపట్నం ఎంపి ముతుకుమిల్లి శ్రీభరత్ తదితరులు పాల్గొన్నారు

## కృష్ణాపురం రైతులకి న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు

**పద్మనాభం, ఆగస్టు 29, ప్రభాతవార్త**



మండలంలో కృష్ణాపురం గ్రామంలో ప్రభుత్వం చేపడుతున్న ఎం ఎస్ ఎం ఈ పార్కు భూసేకరణకి వ్యతిరేకంగా గత ఇరవై రోజుల నుండి రైతులు చేస్తున్న పోరాటం న్యాయం జరిగే వరకు ఆగదని జిల్లా సిపిఎం కార్యదర్శి జగ్గునాయుడు అన్నారు. సూదికొండ వద్ద రైతులు చేస్తున్న వంటావార్పు, నిరసన కార్యక్రమంను ఆయనతో పాటు సిపిఎం నాయకులు ఆర్ ఎస్ ఎన్ మూర్తి, అప్పలనాయుడు సందర్శించి సంఘీబావం తెలిపారు. ఈ సందర్భంగా వారు,రైతులు ధర్నా చేసి నినాదాలు చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులను సంప్రదించకుండా ఏళ్ల తరబడి సాగుచేసుకుంటున్న భూములను ప్రభుత్వం తీసుకోవడం సమంజసం కాదని దుయ్యబట్టారు. ఎటువంటి నష్టపరిహారం హామీ ఇవ్వకుండా పేదరైతుల నుండి భూములను తీసుకొని బడాబాబులకు అప్పగిస్తున్నారని ఆయన ఆరోపించారు. రైతులకు న్యాయం జరిగే వరకు నిరసన, వంటావార్పు జరుగుతాయని ఆర్ ఎస్ ఎన్ మూర్తి అన్నారు.

## ఎన్ఐఏ కోర్టుకు విజయనగరం ఉగ్ర కుట్ర నిందితుడు

- *వచ్చే నెల 12వ తేదీ వరకు రిమాండ్ విధింపు*
- *ఇప్పటికే కేసులో ముగ్గురు నిందితులు అరెస్ట్*
- *మరో 16 మంది ఆచూకీ కోసం ఎన్ఐఏ నిఘా*

**విశాఖ క్రైమ్ ప్రభాతవార్త**



విజయనగరం ఉగ్ర కుట్ర కేసులో కీలక నిందితుడు ఆరీఫ్ హుస్సేన్ అలియాస్ అబూ తలిబ్‌ను ఎన్ఐఏ అధికారులు శుక్రవారం విశాఖలోని జాతీయ పరిశోధన సంస్థ(ఎన్ఐఏ) ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపర్చారు. దీంతో హుస్సేన్‌కు ఎన్ఐఏ న్యాయమూర్తి వచ్చే నెల 12వ తేదీ వరకు రిమాండ్ విధించారు. వివరాల్లోకి వెళితే.. విజయనగరంలో ఉగ్ర కుట్ర కేసులో ఎన్ఐఏ అధికారులు గతంలో సిరాజ్ ఉర్ రెహ్మాన్, సయ్యద్ సమీర్ సిరాజ్ అనే ఇద్దరు ఉగ్రవాదులను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. వీరితో పాటు మరో 17 మంది ఈ కేసుతో ప్రమేయం ఉన్నట్లు ఎన్ఐఏ అధికారుల విచారణలో గుర్తించినట్లు సమాచారం. వారి కోసం ఎన్ఐఏ నిఘా పెట్టింది. ఇందులో భాగంగా ఎన్ఐఏకు చిక్కిన ఇద్దరి ఉగ్రవాదుల నుంచి సేకరించిన సమాచారం మేరకు అధికారులు బీహార్‌కు చెందిన ఆరీఫ్ హుస్సేన్‌పై నిఘా పెట్టారు. అయితే ఇన్నాళ్లు హుస్సేన్ అండర్ గ్రౌండ్‌లో ఉండడంతో దొరకలేదు. తాజాగా అతడు దేశం విడిచి పారిపోడానికి ప్రయత్నించాడు. ఇంతలో ఢిల్లీ విమానాశ్రయం వద్ద ఎన్ఐఏ అధికారులు హుస్సేన్‌ను పట్టుకున్నారు. నేపాల్ నుంచి భారత్‌లోకి మరణాయుధాలు అక్రమంగా తరలించడంలో హుస్సేన్ కీలక నిందితుడిగా ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే సౌదీ, ఒమన్ దేశాల నుంచి నిధులు తీసుకువచ్చి భారత్‌లో ఉగ్రవాద కార్యకలాపాలు చేసే వారికి అందించడంలో హుస్సేన్ కీలకంగా వ్యవహరిస్తున్నట్లు ఎన్ఐఏ గుర్తించింది. హుస్సేన్ నుంచి గతంలో అరెస్టు చేసిన సిరాజ్, సమీర్‌ల మధ్య లావాదేవీలు జరిగినట్లు తెలుస్తోంది. ఆ నిధులతో వారిద్దరూ బాంబు తయారీకి వినియోగించే ముడి సరుకు కొనుగోలు చేసినట్లు ఎన్ఐఏ గుర్తించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. మొత్తంలో ఈ కేసులో 19 మంది పాత్ర ఉన్నట్లు గుర్తించగా.. ఇప్పటి వరకు హుస్సేన్‌తో కలిపి ముగ్గురిని ఎన్ఐఏ అధికారులు అరెస్టు చేశారు. ఢిల్లీలో పట్టుకున్న హుస్సేన్‌ను ముందు అక్కడ పాటియాలా కోర్టులో హాజరుపర్చి తర్వాత విశాఖ ఎన్ఐఏ కోర్టుకు తీసుకువచ్చారు. అతడికి న్యాయమూర్తి రిమాండ్ విధించడంతో హుస్సేన్‌ను తిరిగి ఢిల్లీకి తీసుకువెళ్లినట్లు సమాచారం. అలాగే మిగిలిన నిందితుల కోసం కూడా ఎన్ఐఏ అధికారులు నిఘా పెట్టారు.

## కృష్ణాపురం గ్రామంలో పొలం బడి కార్యక్రమం

**పద్మనాభం, ఆగస్టు 29, ప్రభాతవార్త**

మండలంలో కృష్ణాపురం గ్రామంలో శుక్రవారం మండల వ్యవసాయ శాఖ అధికారి సింహాచలం ఆధ్వర్యంలో పొలం బడి కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ ఎ డి ఎ బి విజయకుమార్ హాజరై ప్రస్తుత వరిలో అవలంబించనున్న సస్యరక్షణ చర్యలను చేసి రైతులకు చూపించారు. వ్యవసాయంలో బాగా అనుభవం ఉన్న ఇరవై మంది రైతులను ఎంపికచేసినట్లు చెప్పారు. సేంద్రియ ఎరువులతో పండించిన పంటలకు ప్రభుత్వం మంచి ధర కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## యువతి ఆత్మహత్యాయత్నం

**- కనిపెట్టి కుటుంబ చెంతకు చేర్చిన మహారాణిపేట పోలీసులు**

**విశాఖ క్రైమ్ ప్రభాత వార్త**




కుటుంబ కలహాల తో ఇంట్లో నుండి ఆత్మ హత్య చేసుకోవడానికి వెళ్లిపోయిన యువతి ఆచూకీ కనిపెట్టి ఆమెను మహారాణిపేట పోలీసులు కుటుంబ చెంతకు చేర్చారు.ఎమ్మార్ పేట సిఐ దివాకర్ యాదవ్ తెలిపిన వివరాలు ప్రకారం.. మహారాణి పేట ,బీచ్ రోడ్ కు చెందిన భార్య భర్త ల మధ్య విభేదాలు కారణంగా భార్య ఇంట్లో నుండి ఆత్మ హత్య చేసుకోవడానికి వెళ్లిపోయింది.దీంతో ఆమె భర్త 112 కాల్ చేసి పోలీసులకు సమాచారం తెలియజేశారు.. సీఐ దివాకర్ యాదవ్ తమ సిబ్బందిని పంపించి సదరు యువతి ఆచూకీ కనిపెట్టారు.కుటుంబ సభ్యులకు సురక్షితంగా అప్పగించారు. మహారాణిపేట పోలీసు సిబ్బందిని, పోలీసు కమీషనర్ శంఖబ్రత బాగ్చి , డి.సి.పి1 అజిత వేజెండ్ల,ఈస్ట్ ఏసిపి లక్ష్మణమూర్తి తదితరులు అభినందించారు.

## ఎన్టీఆర్ యుగ పురుషుడు

**గోపాలపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త**



మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు యుగపురుషుడని, తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానుభావుడని విశాఖ పార్లమెంట్ సభ్యుడు శ్రీ భరత్ కొనయాడారు. స్థానిక విమాన దరిర డబల్ రోడ్ లో ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆయన ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యుడు పి గణబాబుతో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ మహిళలకు ఆస్తిలో సమాన హక్కును కల్పించిన ఎన్టీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టారన్నారు. ఆయన చూపిన బాటలోనే కూటమి ప్రభుత్వం నేడు వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తుందన్నారు. గణబాబు మాట్లాడుతూ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన విమాననగర్ కాలనీవాసులను అభినందించారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ బి రమణ తదితరులు పాల్గొన్నారు.

## మొదటి ప్రమాద హెచ్చరిక దాటిన గోదావరి, శబరి పరివాహక ప్రాంతాలకు వరద భయం

**చింతూరు ఆగస్టు 29 ప్రభాతవార్త**



గత నెల రోజులుగా శబరి గోదావరి నదులు దోబూచులాడుతున్నాయి. శుక్రవారం రాత్రి భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం మొదటి ప్రమాద హెచ్చరికను దాటింది. శనివారం రెండు మూడు ప్రమాద హెచ్చరికలు కూడా దాటే అవకాశం ఉన్నట్టు అధికారులు అంచనా వేస్తున్నారు. చింతూరు వద్ద శబరి నది నీటిమట్టం కాస్త తగ్గుముఖం పట్టిందని ప్రజలు సంతోషిస్తున్న నేపథ్యంలోనే గోదావరి నదికి వరద పోటు రావటంతో భద్రాచలం వద్ద గోదావరి నది పరవాళ్ళు తొక్కుతుంది. శుక్రవారం రాత్రి 7:30 గంటలకు మొదటి ప్రమాద హెచ్చరికైన 43 అడుగులను దాటింది. శనివారం నాడు మూడో ప్రమాద హెచ్చరికైన 53 అడుగుల వరకు గోదావరి నది నీటిమట్టం పెరిగే అవకాశం ఉన్నట్టు అధికారులు అంచనా వేస్తున్నారు. ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి అధికారులు సర్వం సన్నద్ధంగా ఉండాలని అధికారులను చింతూడి ఐటిడిఏ శుభం నొక్వాల్ అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో పాటు కూనవరం విఆర్ పురం మండలాల్లోని లోతట్టు ప్రాంతాల్లో ఆయన శుక్రవారం రాత్రి పర్యటించారు.

## బీసీ కులాల అభివృద్ధికి కృషి

**ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు**

**పాడేరు,ఆగస్టు 29,ప్రభాతవార్త**



అల్లూరి జిల్లాలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న బీసీ కులాల ఆర్థికాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు పేర్కొన్నారు.శుక్రవారం పాడేరు లో పర్యటించిన అయ న శ్రీ మోద కొండమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. శ్రీ ఉమా నీలకంఠేశ్వ రస్వామి ఆల యప్రాంగణంలో పాడేరులోని వివిధ బీసీ కులాలకు చెందిన నాయకులతో సమావేశమయ్యారు. జీవన బృతి సేవధ్యంలో 40, 50 ఏళ్లగా పాడేరు గిరిజన ప్రాంతంలో జీవనం సాగి స్తున్న బీసీ కులాల వారి స్థితిగతులు అంతంత మాత్రంగానే ఉన్నాయన్నారు. ఏజెన్సీ లో ప్రభుత్వ పథకాలను అందిపుచ్చుకోలేని పరిస్థితిలో బీసీ కులా లకు చెందిన వారు ఉన్నారన్నారు. దాంతో బీసీ విద్యార్థుల సరైన ప్రభుత్వ సౌకర్యా లను పొందలేకపోతున్నారన్నారు. ఇవ్వటికైనా అల్లూరి జిల్లాలో ఉన్న 22 మండలా లకు చెందిన అన్ని బీసీ కులాలు ఏకతాటిపైకి వచ్చి సంఘటితంగా సంమాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు.

## సిఎం చంద్రబాబును కలిసిన జిసిసి చైర్మన్ శ్రావణ్ కుమార్

**పాడేరు,ఆగస్టు29, ప్రభాతవార్త**



విశాఖపట్నం జిల్లాలో పలు కార్యక్రమాలుకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని మాజీ మంత్రి, అరకు పార్లమెంట్ అధ్యక్షులు, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కోస్టల్ బ్యాటరీ వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్ద మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గిరిజన ప్రాంతాల అభివృద్ధి, సహకార సంస్థ ద్వారా అమలు చేస్తున్న పథకాల పురోగతి, గిరిజనులకు ఉపాధి అవకాశాల పెంపు వంటి అంశాలపై ముఖ్యమంత్రితో చర్చించారు.

## రాష్ట్రస్థాయి బాక్సింగ్‌లో గోల్డ్ మెడల్

**అండర్14లో నేషనల్స్‌కి సెలెక్ట్‌యు.చీడిపాలెం సర్పంచ్ తనయుని ప్రతి**

**కొయ్యూరు ఆగస్టు 29 ప్రభాతవార్త**



ఈనెల 28న రాష్ట్ర స్థాయి ఈఎంఆర్ స్కూల్స్ విద్యార్థిని, విద్యార్థులకు అల్లూరి జిల్లా వై రామవరం ఈ ఎంఆర్ఎస్ నందు బాక్సింగ్ పోటీలు నిర్వహించగా యు. చీడిపాలెం సర్పంచ్ దడాల రమేష్ తనయుడు దడాల అభిలాష్ రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించి, జాతీయ పోటీలకు ఎంపికయ్యాడు.రాష్ట్రంలో అన్ని ఈఎంఆర్ ఎస్ విద్యార్డులు ఇందులో పాల్గొన్నారు. ఇందులో భాగంగా అదే పాఠశాల నుండి 30 మందికి పైగా నేషనల్స్ కీ సెలెక్ట్ అవగా, మండలంలోని మారుమూల పంచాయతీ సర్పంచ్ దడాల రమేష్ కుమారుడు అభిలాష్ కూడా ఈ కాంపిటేషన్ పాల్గొని, అండర్14 విభాగంలో గోల్డ్ మెడల్ సాధించి నేషనల్ బాక్సింగ్ సెలెక్ట్ అయ్యాడు,

## 350 కేజీలు గంజాయి స్వాధీనం

**బోలోరో పికప్.. ఒక బైక్.. మూడు సెల్ ఫోన్లు స్వాదీనం: జిల్లా ఏఎస్పీ కే.ధీరజ్**

**పాడేరు,ఆగస్టు29, ప్రభాతవార్త**





బోలోరో పికప్ వాహనంలో అక్రమంగా గంజాయి తరలిస్తున్నారనే ముందస్తు సమా చారంతో శుక్రవారం తెల్లవారుజామున జి.మాడుగుల ఎస్సై షణ్ముఖరావు ఆధ్వర్యంలో జి.మాడుగుల మండలం బీరం పంచాయతీ అనర్భ గ్రామ శివారులో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా బొలెరో వాహనంలో అక్రమంగా రవాణా చేస్తున్న 350 కేజీలు గంజాయి దొరికిందని, ఈ గంజాయి రవాణాకు పైలెట్ గా వ్యవహరిస్తున్న ఒక వ్యక్తిని బోలోరో ఇద్దరు వ్యక్తులను మొత్తం ముగ్గురు స్మగ్లర్లను అరెస్ట్ చేసి గంజాయి తో పాటు బొలోరో వాహనం, ఒక ద్విచక్ర వాహనం, మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని పాడేరు జిల్లా ఏఎస్పీ(అడ్మిన్) కే.ధీరజ్ వెల్లడించారు.శుక్రవారం జిల్లా పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఎస్పీ ధీరజ్ వివరాలను తెలియజేసారు. బొలోరో వాహనం తనిఖీ చేయగా అందులో 10 తెల్ల సంచుల్లో 350 కేజీలు గంజాయి రవాణా బయట పడిందన్నారు.ఒడిశా రాష్ట్రం నుండి పెదబయలు,జి.మాడుగుల మీదుగా అనకాపల్లి రవాణా చేస్తుండగా ముందస్తు సమాచారంతో అనర్భ గ్రామ శివారులో ఎస్ఐ ఆద్వర్యంలో పట్టుకోవడం జరిగిందనీ ఈ అక్రమ గంజాయి రవాణాలో మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారని వారిని త్వరలో అరెస్ట్ చేస్తామని ఏఎస్పీ ధీరజ్ స్పష్టం చేశారు. అలాగే ఏజెన్సీ ప్రాంతంలో ఎవరైనా గంజాయి పండించిన అక్రమ రవాణా చేస్తున్నారనే సమాచారం తెలిస్తే తక్షణమే సంబంధిత అధికారులకు సమాచారం అందజేయాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ధీరజ్ హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో హుకుంపేట సి ఐ సన్యాసినాయుడు, ఎస్ఐ శన్ముఖరావు పాల్గొన్నారు.

## బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి

**- బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి తీసుకువెళ్లండి**
**- వైసీపీ జిల్లా అధ్యక్షులు కె కె రాజు**

**విశాఖపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త**




విశాఖ జిల్లా వైసీపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె కె రాజు ఆధ్వర్యంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం కార్పొరేటర్లు వార్డు అధ్యక్షులు ముఖ్య నాయకులతో సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న వార్డు కార్పొరేటర్లు వార్డు అధ్యక్షులు సీనియర్ నాయకులు సమన్వయంతో కలిసి త్వరితగతిన వార్డు స్థాయి కమిటీ నిర్మాణం పూర్తి చేయాలని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజలు తరుపున పోరాటంఒ చేసినపుడే నిజమైన నాయకుడిగా ప్రజలు గుర్తిస్తారు అని 2024 ఎన్నికల ముందు టీడీపీ, బిజెపి, జనసేన ఒక కూటమిగా ఏర్పడి అనేక మోసపూరితమైన హామీలు ఇచ్చి ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చి న హామీలను అములు చేయకుండా ప్రజలను మోసగిస్తున్న తీరును ఎండగడుతూ వార్డు స్థాయిలో ప్రతి ఇంటికి వెళ్లి బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించాలని కోరారు. తల్లికి వందనం లాంటి పథకాలు అరకొ రగా అయిన ఇచ్చారని అన్నారు. రాష్ట్రంలో వార్డు స్దాయి నుంచి రాష్ట్రా స్దాయి వరకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడం విఫలం చెంది ప్రజలకు సమాధానం చెప్పుకోలేని స్దితిలో ఉన్నారని బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం ద్వారా కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ఇంటింటికి వెళ్లి తెలియజేయాలని అన్నారు.ఈకార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర రావు, స్టాండిరగ్ కమిటీ మెంబర్ సాడి పద్మారెడ్డి, కార్పొరేటర్లు కె అనిల్‌కుమార్ రాజు, వావిలపల్లి ప్రసాద్, బర్కత్ అలీ, కె వియస్ శశికళ, సేనాపతి అప్పారావు, మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## ఇంచార్జ్ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సీనియర్ న్యాయవాదిగా బట్టి రాజశేఖర్ నియామకం

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**



ఏడవ అదనపు జిల్లా కోర్టు కం సెషన్స్ ఇంచార్జ్ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా సీనియర్ న్యాయవాది గా బట్టి రాజశేఖర్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తరఫున డైరెక్టర్ రేట్ ఆఫ్ ప్రాసిక్యూటర్ బైరా రామ కోటేశ్వరరావు ఆదేశాలు జారీ చేశారు. తదుపరి ఆదేశాలు ప్రకటించే వరకు ఈయన ఈ పదవిలో ఉంటారు ఇప్పటికే ఫోక్సో పోక్సోకోటు కోర్టు అదనపు ప్రత్యేక అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా ఉన్నారు అలాగే 11వ జిల్లా కోర్టు కం ఎస్సీ ఎస్టీ కోర్ట్ ఇంచార్జ్ స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా కొనసాగుతున్నారు దీంతో మూడు జిల్లా కోర్టులకు తగు సమయం రాజశేఖర్ కేటాయించేలా చూడాలని ఈ మేరకు ఆయా న్యాయమూర్తులతో మాట్లాడి కేసులను వాదించాలని డైరెక్టర్ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూటర్ తమ ఆదేశాలలో పేర్కొన్నారు.

## అభిలాష్ యక్ష ప్రైడ్ ఆవిష్కరణ

**విశాఖపట్నం 28 ఆగస్టు 2025**




రియల్ ఎస్టేట్ రంగంలో గత 38 సంవత్సరాలుగా విశేష అనుభవం కలిగిన విశ్వసనీయమైన నిర్మాణ సంస్థ అభిలాష్ కనస్ట్రక్షన్స్ తమ మరో ప్రతిష్టాత్మకమైన ల్యాండ్ మార్క్ గేటెడ్ కమ్యూనిటీ˘ యక్ష ప్రైడ్˘ ను విశాఖపట్నంలోని ఆనందపురం జాతీయ రహదారికి సమీపంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కేటేడ్ కమ్యూనిటీ నందు మొత్తం 40 ప్రత్యేకత కలిగిన లగ్జరీ విల్లాలు 264 ప్రీమీయం అపార్టుమెంట్లు ఉంటాయి. అత్యంత ప్రతిష్టాత్మకమైన యక్ష ప్రైడ్ ఆవిష్కరణ కార్యక్రమంలో విశాఖపట్నం లోక్ సభ సభ్యులు శ్రీభారత్ మతుకుమిల్లి, స్థానిక ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాస రావు, పల్లా సింహాచలం, గణబాబు, వంశీకృష్ణ శ్రీనివాస్, వెలగపూడి రామకృష్ణ బాబు,విష్ణుకుమార్ రాజు విశాఖ మేయర్ పీలా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఈ ఓ ఐ తక్షణమే రద్దు చేయాలి

**- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ**

**గాజువాక,ఆగష్టు 29,ప్రభాతవార్త**



విశాఖ స్టీల్ ప్లాంట్‌లో యాజమాన్యం ప్రకటించిన 46 విభాగాల ఈఓఐ తక్షణమే రద్దు చేయాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు ప్రభుత్వ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ యాజమాన్యాలు ప్రకటించిన ఈఓఐ లను వ్యతిరేకిస్తూ స్టీల్ ప్లాంట్ మెయిన్ గేట్ నుండి పాత గాజువాక జంక్షన్ వరకు"బైక్ ర్యాలీ" నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ జరగదని పదేపదే చెబుతున్న స్టీల్ యాజమాన్యం ప్రకటించిన ఈఓఐ లను సమర్థించడం ఉత్తరాంధ్ర ప్రజలకు తీరని అన్యాయమే అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నగరంలోనే ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి,పవన్ కళ్యాణ్ స్టీల్ ప్లాంట్ లో వాస్తవ పరిస్థితులను వారికి విన్నవించడానికి అనుమతి ఇవ్వాలని వారు కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టి సారించి పూర్తిస్థాయి ఉత్పత్తికి అవసరమైన ముడి పదార్థాలను సమకూర్చడంలో సహకరించాలని వారు అభ్యర్థించారు. అలాగే కార్మికులకు చెల్లించాల్సి న వేతన బకాయిలను సౌకర్యాలను కల్పించే విధంగా యాజమాన్యంపై ఒత్తిడి చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు జె అయోధ్యరామ్, డి ఆదినారాయణ, పి వి రమణమూర్తి, గణపతి రెడ్డి, డివి రమణారెడ్డి, దేవిడ్, యు రామస్వామి, కె ఎస్ ఎన్ రావు, సుబ్బయ్య, ఎన్ రామారావు, కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ ప్రతినిధులు నమ్మి రమణ, మంత్రి రవి తదితరులతో పాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు అధిక సంఖ్యలో కార్మికులు, ఒప్పంద కార్మికులు పాల్గొన్నారు.

## తమిళ్ తలైవాస్‌దే తొలి విజయం

**- ఆఖరి క్షణాల్లో కెప్టెన్ పవన్ సెహ్రావత్ సూపర్ రైడ్‌తో గెలుపు**
**- ఆరంభ మ్యాచ్‌లో 35-38 తేడాతో ఓడిన తెలుగు టైటాన్స్**

**విశాఖపట్నం, ఆగస్టు 29 ప్రభాతవార్త**



ప్రో కబడ్డీ లీగ్ (పీకేఎల్) 12వ ఎడిషన్‌ను తమిళ్ తలైవాస్ ఉత్కంఠ విజయంతో ఆరంభించింది. సాగర తీర నగరం వైజాగ్‌లోని విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్‌లో శుక్రవారం రాత్రి జరిగిన సీజన్ ఆరంభ మ్యాచ్‌లో తలైవాస్ 38-35 తేడాతో ఆతిథ్య జట్టు తెలుగు టైటాన్స్‌ను ఓడించింది. అత్యంత హోరాహోరీగా సాగిన ఈ పోరులో టైటాన్స్ ఓ దశలో 27-20తో విజయం సాధించేలా కనిపించినా.. చివర్లో తడబడింది. ఆఖరి క్షణాల్లో తలైవాస్ కెప్టెన్ పవన్ సెహ్రావత్ తన మాజీ జట్టుపై చేసిన సూపర్ రైడ్‌తో తమిళ్ టీం విజయం అందుకుంది. తలైవాస్ తరఫున స్టార్ రైడర్ అర్జున్ దేశ్వాల్ 12 పాయింట్లతో సూపర్ టెన్ సాధించాడు. గత సీజన్‌లో టైటాన్స్‌కు నాయకత్వం వహించిన పవన్ 9 పాయింట్లతో రాణించాడు.తెలుగు టైటాన్స్ జట్టులో ఆల్‌రౌండర్ భరత్ 11 పాయింట్లతో సత్తా చాటగా, కెప్టెన్ విజయ్ మాలిక్ 6, డిఫెండర్ శుభం షిండే 4 పాయింట్లతో రాణించినా ఫలితం లేకపోయింది. కాగా, తొలి మ్యాచ్ ఆరంభానికి ముందు జరిగిన జాతీయ గీతాలపనలో కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు, ఐపీఎల్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ పాల్గొన్నారు. కాగా, శనివారం జరిగే తొలి మ్యాచ్‌లో యూపీ యోధాస్‌తో తెలుగు టైటాన్స్ తలపడనుంది. మరో పోరులో యు ముంబా జట్టుతో గుజరాత్ జెయింట్స్ పోటీ పడుతుంది.

## బాడంగిలో ఘనంగా తెలుగు భాషా, క్రీడా దినోత్సవం



బాడంగి, ఆగస్టు 29, ప్రభాతవార్త

బాడంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగుభాష, క్రీడా దినోత్సవం ఘనంగా జరిగింది ముందుగా ఇంచార్జ్ హెచ్ఎం తెంటు వెంకట లక్ష్మి గిడుగు రామమూర్తి చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతీ ఏడాది ఆగష్టు 29న గిడుగు వెంకటరామమూర్తి జన్మదినోత్సవమే తెలుగు భాషా దినోత్సవం, అలాగే ఇదేరోజున హాకీ క్రీడా మంత్రికుడు ధ్యాన్చంద్ పుట్టినరోజున జాతీయ క్రీడాదినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులందరికీ తెలుగు డిపార్ట్మెంట్ హెడ్ ఉత్తరావల్లి రామారావు ఆధ్వర్యంలో వ్యాసరచన, పద్య పఠనం, తెలుగులో అనర్గళంగా మాట్లాడడం, డిబేట్, డ్రాయింగ్, వంటి పోటీలు తెలుగు సాహిత్య గొప్పదనాన్ని విద్యార్థులు తెలుసుకొనేటట్లు అవగాహనా కలిగేటట్లు కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు తెలుగు గొప్పతనాన్ని వివరిస్తూ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు కోలాటం, నృత్యం, నాటిక, తెలుగు తల్లి వేసధారని విశేషంగా కట్టుకున్నాయి. వ్యాయామ ఉపాధ్యాయుడు రాము క్రీడా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు విజయమ్మ,స్టాఫ్ సెక్రటరీ శ్రీనివాసరావు ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధి ఏపీవోగా ఈశ్వరమ్మ బాధ్యతలు స్వీకరణ

### ఎంపీడీవో జి.పైడితల్లిని కలిసిన ఏపీవో ఉపాధి సమస్యలు పరిష్కారానికి చర్యలు పాలకొండ నుంచి బదిలీపై వచ్చిన ఏపీవో ఈశ్వరమ్మ

గరుగుబిల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త



మండల ఉపాధి హామీ పథకం ఏపిఓగా మామిడి ఈశ్వ రమ్మ శుక్రవారం బాధ్యతలు స్వీక రించారు. ఇంతవరకు మం డల ఉపాధి హామీ పథకం ఏపీవోగా పనిచేసిన మండల గౌరీ నాథ్కు పాలకొండ మండల ఏపీఓగా జిల్లా డుమా అధికారులు బదిలీ చేశారు. పాలకొండ ఏపీఓగా పనిచేస్తున్న మామిడి ఈశ్వరమ్మను గరుగుబిల్లి మండల ఏపీఓగా జిల్లా డుమా అధికారులు నియమించడం జరిగింది. మండలం ఉపాధి హామీ పథకం నూతన ఏపీఓగా బాధ్యతలు స్వీకరించిన ఈశ్వరమ్మ మండల పరిషత్ అభివృద్ధి అధికారి జివి పైడి తల్లిని ఎంపీడీవో కార్యాలయంలో కలిశారు. అనంతరం ఏపీవో ఈశ్వరమ్మ మాట్లాడుతూ మండలంలో ఉపాధి హామీ పథకంకు సంబంధించిన సమస్యలు పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. అదేవిధంగా ఉపాధి హామీ పథకంకు సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే తనకు తెలియజేస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

## దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల ఆరోగ్యంపై పర్యవేక్షణ

### జిల్లా ఎన్.సి.డి. పిఓ డాక్టర్ తెర్లి జగన్మోహనరావు - వర్షాకాలంలో కాచి చల్లార్చిన నీటిని త్రాగాలి

గరుగుబిల్లి, ఆగస్టు29, ప్రభాతవార్త

సరైన జీవనశైలి, ఆహార నియమావళితో దీర్ఘకాలిక వ్యాధులు అదుపులో ఉంటాయని పార్వతీ పురం మన్యం జిల్లా ఎన్.సి.డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ తెర్లి జగన్మో హనరావు పేర్కొ న్నారు. మండల పరిధిలోని చినగుడబ గ్రామంలో శుక్రవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. వైద్య సిబ్బంది చేపడుతున్న ఆరోగ్య పర్యవేక్షణను పరిశీలించారు. బిపి, షుగరు మొద లగు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల వివ రాలపై తెలుసుకున్నారు. ఆన్ లైన్ నమోదును పరిశీలించారు. మాత్రలు వేసుకున్నాక ఏమేరకు బిపి, షుగరు అదుపులో ఉంటున్నాయో వైద్య సిబ్బందిచే పరీక్షలు చేయించారు. నిర్దేశించిన మోతాదు ప్రకారం క్రమం తప్పకుండా మాత్రలు వేయాలని సూచించారు. తదనుగుణంగా ఆహార నియమావళి ఉండాలన్నారు.దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల ఆరోగ్యం మెరుగు తీరును ఎప్పటికప్పుడు పరిశీలించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. అనంతరం డాక్టర్ తెర్లి జగన్మోహనరావు మాట్లాడుతూ గ్రామంలో సీజనల్ వ్యాధులపై అడిగి తెలుసుకున్నారు. త్రాగు నీరు పరిశు భ్రంగా ఉండాలని, వర్షాకాలంలో కాచి చల్లార్చిన నీరు తీసుకోవడం మేలని తెలియజేశారు. నీటి స్వచ్ఛత పరీక్షల నివేదికలపై సిబ్బందిని అడిగి తెలు సుకున్నారు.ఆరోగ్య పరంగా ఏ చిన్న సమస్య వచ్చినా గ్రామంలో ఉన్న ఆరోగ్య కేంద్రాన్ని వినియోగించు కోవాలని స్థానికులకు సూచించారు. ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది మౌనిక, పున్నమి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## డీఎస్సీలో మూడు ఉద్యోగాలు సంపాదించిన యువ కిరణం : వెంకటేష్

పాచిపెంట,ఆగస్టు29, ప్రభాతవార్త



మెగా డీఎస్సీలో ఉమ్మడి జిల్లా పాచిపెంట మండలం, పాచిపెంట గ్రామానికి చెందిన సుతాపిల్లి వెంకటేష్కు(శ్రీనివాసరావు) జిల్లాలో ఐదో ర్యాంక్ సాధించి ప్రభంజనం సృష్టించి, స్కూల్ అసిస్టెంట్, మోడల్ స్కూల్, గురుకుల పాఠశాలలో మూడు పాఠశాలలో ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన ఘనత వెంకటేష్కు దక్కిందని గ్రామస్తులతోపాటు ఆయన కుటుంబ సభ్యులు అభినందన తెలియజేశారు. నిరుపేద కుటుంబంలో జన్మించి తన తండ్రి శ్రీనివాస రావు చిన్నప్పటి కష్టం మీద జీవించి కొడుకుని అంత ప్రయోజ కుడునీ చేసిన ఘనత ఆయనకు దక్కిందని పలువురు అభినందించారు. ఆర్థికంగా వెనకబడినప్పటికీ వెంక టేష్ని ఒకటో తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రైవేట్ పాఠశాలల్లో చదివించి ఇంటర్ డిగ్రీ తిరుపతిలో చదివించి పీజీ హైదరాబాదులో చదివించారు. కర్నూల్లో తెలుగు పండిట్ శిక్షణ పొందారు. డిఎస్సిలో జిల్లాలో ఐదో ర్యాంక్ సాధించి మూడు పాఠశాలల్లో ఉద్యోగం సాధించిన వెంకటేష్కు అభినందనలు తెలియజేశారు.

## ములగాంలో స్మార్ట్ కార్డులు పంపిణీ



చీపురుపల్లి ఆగస్టు 29 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులును శుక్రవారం చీపురుపల్లి మండలం గొల్లల ములగాంలో స్థానిక తెలుగు దేశం పార్టీ నాయకులు నిర్వహించారు. చీపురుపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు కళా వెంకటరావు ఆదే శాలు మేరకు రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు సూచనలతో పంపిణీ చేశారు. గొల్లల ముల గాం తెలుగుదేశం ప్రెసిడెంట్ గడే సన్యాసప్పలనాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు గంట్యాడ సత్య నారాయణ, గడే సత్యనారాయణ, కలిశెట్టి రామునాయుడు గడే అప్పలనాయుడు, గొర్లె బోగియ్య,పిసిని సత్య నారాయణ,గడే రమేష్ గుణుపూరు కాంతారావు, గుణుపూరు ఆదినారాయణ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ముగ్గుల పోటీలు..

చీపురుపల్లి ఆగస్టు 29 ప్రభాతవార్త



గరివిడి మండలం చుక్కవలస గ్రామంలో వినాయక నవరాత్రుల్లో భాగంగా శనపతి వారి వీధి యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. ఎంతో ఉత్సాహంతో మహిళలు పాల్గొని అందమైన రంగవల్లులతో అలరించారు. మొదటి బహుమతి విజేతగా శనపతి నీలవేణి చందక ఇందు ప్రసన్నకుమారి నిలిచారు. రెండవ బహుమతి శనపతి లలిత మూడవ బహుమతి అరసవల్లి పావని నాలుగవ బహుమతి శనపతి ఊర్మిళ గెలుచుకున్నారు. ఈ కార్యక్రమాన్ని శనపతి వారివీధి యువకులంతా ముందుండి నడిపించారు.

## కురుపాం జిజె కళాశాలలో వైభవంగా మాతృభాషా దినోత్సవం



కురుపాం, ఆగస్ట్29 ప్రభాతవార్త

కురుపాం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాతృభాషా దినోత్సవం వైభవంగా నిర్వహించారు.శుక్రవారం తెలుగు వ్యవహారిక భాషా ఉద్యమ కారులైనటువంటి గిడుగు రామ్మూర్తి పంతులు జన్మదినాన్ని వైభవంగా నిర్వహించారు. కళాశాల అధ్యక్షులు కుమారస్వామి ఆధ్వర్యంలో ఉత్సవాన్ని నిర్వహించారు. తెలుగు భాషకు ఎంతో కీర్తి తెచ్చినటువంటి రామ్మూర్తి పంతులు సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తెలుగు భాషను అభివృద్ధి చేసి మరింత ఉన్నతంగా తెలుగు భాషను వ్యాప్తిచేయలని కోరారు. అలాగే రామ్మూర్తి పంతులు సవర భాషా ఉద్యమాన్ని నిర్వహించారని సవర భాషలో లిపిని కూడా తయారు చేసి ఉత్తమమైన వ్యక్తి అని కొనియాడారు. ప్రిన్సిపాల్ ఎం కుమారస్వామి, తెలుగు అధ్యాపకులు ఎన్. మురళీకృష్ణ, ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2, వ ప్రోగ్రాం అధికారులు ఏ రామ్మోహన్ రావు ఎం రమేష్ కుమార్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ను పరిశీలించిన కలెక్టర్ అంబేద్కర్

నెల్లిమర్ల, ఆగస్టు 29. ప్రభాతవార్త



నెల్లిమర్లలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎం) గోడౌన్ను జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్ అంబేద్కర్ శుక్రవారం పరిశీలించారు. నెలవారీ తనిఖీల్లో భాగంగా ఆయన గోడౌన్ సీళ్లను తనిఖీ చేశారు. రిజిస్టర్లపై సంతకం చేశారు. ఈవీఎం గోడౌన్ పై నిరంతర నిఘా ఉండాలని సూచించారు. కట్టుదిట్టమైన భద్రత కొనసాగాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి, ఎన్నికల విభాగం జిల్లా సూపరింటెండెంట్ భాస్కరరావు, నెల్లిమర్ల తహసీల్దారు కే.శ్రీకాంత్, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసీల్దారు వివిఆర్ జగన్నాధ రావు, పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల నిర్వహణకు ఉపాధి హామీ పథకం కార్యాలయ భవనం పరిశీలించిన కలెక్టర్



నెల్లిమర్ల, ఆగస్టు 29. ప్రభాతవార్త

నెల్లిమర్ల ఫ్లైఓవర్ వంతెనకు సమీపంలో ఖాళీగా ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రాజెక్ట్ డైరెక్టర్ భవనాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ శుక్రవారం పరిశీలించారు. విజయనగరంలో ప్రస్తుతం అద్దె భవనంలో నడుస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్వహణ కోసం జిల్లా కలెక్టర్ డాక్టర్ అంబేద్కర్ ఈ భవనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట డి ఆర్ ఓ శ్రీనివాసమూర్తి, నెల్లిమర్ల తహసిల్దార్ కే శ్రీకాంత్, భాస్కరరావు,డిప్యూటీ తహసిల్దార్, వివిఆర్ జగన్నాధ రావు తదితరులు ఉన్నారు.

## పది ఎకరాలకు ప్రాథమిక నివేదిక

మక్కువ, ఆగస్టు 29, ప్రభాతవార్త



మండలంలోని ఇటీవల వీచిన ఈదురుగాలులకు 10 ఎకరాల మొక్కజొన్న దెబ్బతిన్నట్లు గుర్తించి ప్రాథమిక నివేదిక ఉన్నతాధికారులకు పంపించామని మండల వ్యవసాయ అధికారిని చింతల భారతి తెలిపారు. చప్పబుచ్చంపేట పంచాయతీ మూకవలసలో ఐదు ఎకరాలు, పనసభద్ర పంచాయతీ మూలవలసలో ఐదు ఎకరాలు మొక్కజొన్న పంట నష్టం జరిగినట్లు నివేదిక అందించామన్నారు.

## ఎస్సీ వర్గీకరణతో దళితుల ఐక్యతపై బిజెపి కుట్ర



### మాల మహానాడు నేషనల్ ప్రెసిడెంట్ డా.ఆర్.ఎస్.రత్నాకర్

పార్వతీపురం, ఆగస్టు29, ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణతో దళితుల ఐక్యతపై బిజెపి, ప్రధాని నరేంద్ర మోడీ కుట్ర పన్నుతున్నారని, ఈ కుట్రలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు భాగస్వాములుగా ఉన్నారని మాల మహానాడు నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ ఆర్.ఎస్. రత్నాకర్ ఆరోపించారు. శుక్రవారం స్థానికంగా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు మాల సామాజిక వర్గంపై పగబట్టి తొక్కేసే కార్యక్రమాన్ని భుజాన్ని వేసుకుని నడిపిస్తున్నారన్నారు. అన్ని రాజకీయ పార్టీలు మాల సామాజిక వర్గంపై తెలుగు రాష్ట్రాల్లో కత్తిగట్టాయని, దళితులను, మాలలను వాడుకున్నరన్నారు. దీనిపై జగన్మోహన్ రెడ్డి కూడా కనీసం నోరు మెదపకపోవడం ఈనాటికి తన స్టాండ్ ఏంటో చెప్పకపోవడం అత్యంత బాధాకరమన్నారు.మాల మహానాడు నాయకులు రేగిడి రామకృష్ణ, దుర్గా ప్రసాద్, సూర్ల వెంకట రమణ, మజ్జి సతీష్, నెల్లి సూరిబాబు పాల్గొన్నారు.

## పారసాం ఉన్నత పాఠశాలలో ఘనంగా తెలుగు, క్రీడా దినోత్సవాలు

నెల్లిమర్ల, ఆగస్టు 29, ప్రభాతవార్త



మండలంలోని పారసాం ఉన్నత పాఠశాలలో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం కార్యక్ర మాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలను మండల విద్యాశాఖ అధికారి 1 ఉపాధ్యాయుల సూర్యనారాయణమూర్తి లాంఛనంగా ప్రారంభించారు. తొలుత తెలుగు భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు, హాకీ పితామహుడు ధ్యాన్ చంద్ చిత్రపటాల వద్ద సూర్యనారాయణ మూర్తి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిద్ధాంతం త్రినాధ రావు పర్యవేక్షణలో తెలుగు ఉపాధ్యాయిని కెవి ఎంలక్ష్మి, ఫిజికల్ డైరెక్టర్ దమయంతిల ఆధ్వర్యంలో జరిగాయి.ఉపాధ్యాయులు, సిఆర్పి అచ్చం నాయుడు, పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన భాషా దినోత్సవ, కీడా దినోత్సవాలు



రామభద్రపురం,ఆగస్టు 29, ప్రభాతవార్త

స్థానిక రామభద్రపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని, హాకీ క్రీడాకారుడు ధ్యాన్చంద్ జయంతి సందర్భంగా క్రీడా దినోత్సవాన్ని ప్రధానోపాధ్యాయులు వి.గోపాల నాయుడు నిర్వహించారు. గిడుగు వెంకట రామమూర్తి మాట్లాడేది రాసేది ఒకటే భాషగా ఉండాలని, రాతలు గ్రాంథికం, మాట్లాడినప్పుడు వాడుకు భాష రెండు వేరువేరుగా రాయవలసిన అవసరం లేదని ఉద్యమాన్ని నిర్వహించారని పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు, కవి, రచయిత కె.దాలినాయుడు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయ కార్యదర్శి ఆర్. ప్రభాకరరావు, పిడి డి శ్రీదేవి, పిఈటి రామారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇంచార్జ్ పాలన వద్దు రెగ్యులర్ సిబ్బందే ముద్దు..

శృంగవరపుకోట,ఆగస్టు29,ప్రభాతవార్త




మండలంలోని మూల బొడ్డవర గ్రామ పంచాయతీకి ఇంచార్జ్ పాలన వద్దని రెగ్యులర్ కార్యదర్శి, వీఆర్వోలను నియమించాలని గ్రామ ప్రజలు కోరు తున్నారు. పంచాయతీ పరిధిలో దాదాపు 15గ్రామాలు ఉన్నాయి. ఇందులో 12గ్రామాలకు పైగా గిరిజన గ్రామాలే ఉన్నాయి. పంచాయతీ మొత్తం జనాభా 4126మంది ఉన్నారు. 2726మంది ఓటర్లు ఉన్నారు. ఇంత పెద్ద పంచాయతీకి రెగ్యులర్ కార్యదర్శి, వీఆర్వోలు లేకపోవడం వలన పాలన సక్రమంగా జరగడం లేదని ప్రస్తుతం పంచాయతీకి కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఇంచార్జీలు వేరొక పంచాయతీల నుంచి రావడం కష్టంగా మారుతుందని అలాగే రోజు రెండు పంచాయతీలకు ఒకేసారి విధులు నిర్వహించాలన్నా సిబ్బంది ఇబ్బందులకు గురవుతారని అందువలన బొడ్డవర పంచాయతీకి వెంటనే రెగ్యులర్ కార్యదర్శి, వీఆర్వోలను నియమించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## షాపు నెంబర్ 20 అద్దె ఏమైందో మీకు గుర్తుందా !

సాలూరు ఆగస్ట్ 29 ప్రభాతవార్త



సాలూరు పట్టణ మున్సిపాల్టీ కాంప్లెక్స్లో ఉన్న 20 నెంబర్ షాపు అద్దె సుమారు 3.5 లక్షలు గోల్ మాల్ వ్యవహారం గతంలో అధికార పార్టీ వైస్ చైర్మన్ ఇంకా కౌన్సిలర్లు తెరపైకి తెచ్చిన ఇంత వరకు దానిపై యాక్షన్ ఏమైందో అని పట్టణంలో పెద్ద టాక్ నడుస్తుంది.విచిత్రం ఏమంటే ఐదేళ్లపాటు షాపును అద్దెకు తీసుకున్న వ్యక్తి అద్దె చెల్లించడం లేదని దీనిపై ఆరాతీసిన వారు అనధికారంగా చార్టడ్ అకౌంట్ ఆధీనంలో ఉందని తెలుసుకుని హడవడిచేసిన ఫలితం శూన్యం. అప్పట్లో పాలకవర్గం పెద్దలు అలాగే మున్సిపల్ అధికారులు ఈ అద్దె బాగోతాన్ని కప్పిపుచ్చడానికి ఎన్నో ప్రయత్నాలు చేశారని పలు విమర్శలు గట్టిగా వినిపించాయి. మున్సిపాలిటీ నిధులను రాజాలా కాలరెగరేసి కొల్లగొట్టే వారిపై ఇప్పటి వరకు ఏవిధమైన చర్యలు తీసుకోక పోవడం పాలకవర్గం, అధికారులు చేతకానితనం బయట పడుతుంది. అలాగే మున్సి పాల్టీలో జరిగిన అక్రమాలు ఓపెన్ సీక్రెట్గా ఉన్నా చర్యలు తీసుకుంటామని పేరుతో ఇంతవరకు కాలయాపన చేసిన అధికారులు పాలకవర్గం పైన పట్టణంలో విమర్శలు గుప్పుమంటూన్నాయి. శనివారం జరిగే కౌన్సిల్ సాధారణ సమావేశంలో అయినా వీటిని ప్రస్తావించి ఓకొలిక్కి తీసుకువస్తారని పట్టణ ప్రజలు గట్టిగా కోరుకుంటున్నారు.

## మద్యం సీసాలతో ఒకని అరెస్టు..

గజపతినగరం, ఆగస్టు 29, ప్రభాతవార్త



మండలంలోని పిడిశీల, కాలంరాజుపేట, సీతారాంపురం గ్రామాలలో శుక్రవారం స్థానిక ఎక్సైజ్ సీఐ జె.జనార్ధనారావు ఆధ్వర్యంలో ధాడులు చేపట్టారు. ఈ దాడుల్లో సీతారాంపురం గ్రామంలో 9 మద్యం సీసాలతో కలగర్ల సత్యారావు అను వ్యక్తి పట్టుబడ్డాడు. సత్యారావుపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. ఈ దాడుల్లో ఎస్ఐ పి.సరేంద్ర కుమార్, హెడ్ కానిస్టేబుల్ జె.భాషా, కానిస్టేబుల్లు అప్పారావు, వి.అప్పారావు పాల్గొన్నారు.



## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

లక్కవరపుకోట, ఆగస్ట్ 29 ప్రభాతవార్త

మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం తెలుగు బాషా దినోత్సవంను ఆయా పాఠశాలల ఎచ్ఎంల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. తెలుగు బాషా ఉదయం పితామహుడు గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఉపాధ్యాయులు విద్యార్థులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తెలుగు బాష అభివృద్ధి కోసం అయన చేసిన త్యాగం వివరించారు. అలాగే తెలుగు బాషపై పలు పోటీలు నిర్వహించడం జరిగింది. అలాగే తెలుగు ప్రజల వాస్తవ వేసాధారణపై విద్యార్థులకు పోటీలు నిర్వహించగా ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థులు పంచె లుంగీ అమ్మాయిలు లంగా వోణిలు ధరించి తెలుగుదనం ఉట్టి పడేలా తయారై వచ్చి చూపరులను కట్టి పడేసారు ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## ఘనంగా క్రీడా, తెలుగు భాష దినోత్సవాలు

గజపతినగరం, ఆగస్టు 29 ప్రభాతవార్త



మండలంలోని పలు ఉన్నత పాఠశాలలలో శుక్రవారం జాతీయ క్రీడా, తెలుగు భాష దినోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా, తెలుగు భాష దినోత్సవం సందర్భంగా విద్యార్థినీలు పలు నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. వ్యాయామ కసరత్తులు, ఆటలు, యోగా, పిరమిడ్ విన్యాసాలతో కూడిన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలుగు తల్లి, గిడుగు రామ్మూర్తి వేషధారణలో విద్యార్థినీలు ఆకట్టుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్. రమేష్ కుమార్, ఉపాధ్యాయులు,పాల్గొన్నారు.



## ఫోర్ట్ సిటీ పాఠశాలలో ఘనంగా తెలుగు భాషోత్సవం, క్రీడాదినోత్సవం

విజయనగరం, ఆగస్టు 29, ప్రభాతవార్త ప్రతినిధి

ఫోర్ట్ సిటీ పాఠశాలలో గిడుగు వేంకట రామమూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాష దినోత్సవం, అలాగే ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా క్రీడాదినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో గతవారం రోజులపాటు తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ తెలుగుభాషా వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు వ్యాస రచన క్విజ్, వకృత్వం, పాటలు వేషాధారణ తదితర అంశాల్లో పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు.పాఠశాల వైస్ చైర్మన్ చంటి, ప్రిన్సిపల్ డాక్టర్ రో యినాఖాన్ డైరెక్టర్లు మధు, అశోక్, నీలిమ,ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన తెలుగు ఉపాధ్యాయులకు, వ్యాయామోపాధ్యాయులను అభినందించారు.

## యూరియా కోసం రైతులు ఆందోళన

దత్తిరాజేరు, ఆగస్టు 29, ప్రభాతవార్త



మండలంలోని పాచలవలస సచివాలయం వద్ద మరడాం రెవెన్యూ పరిధిలో భూములున్న రైతులకు యూరియా కోసం అన్నదాతలు. అగచాట్లు పద్దారు గ్రామ వ్యవసాయ సహాయకురాలు ముందు రోజు సచివాలయం వద్దకు వచ్చి ప్రతి రైతుకు పాసుబుక్కు ఆధార్ కార్డు నమోదు చేసుకుని ఎన్ని ఎకరాలు భూమి ఉన్న ఒక్కొక్క రైతుకు ఒక్క బస్తా డిఏపి ఒక బస్తా యూరియా ఇస్తామని పేర్ల నమోదు చేసుకొని తీరా ఒక్కొక్క రైతుకు అర బస్తాచొప్పున యూరియా ఇస్తాను అండంతో రైతులందరూ ఆందోళన చెందారు. చాలామంది రైతులు కనీసం మొదటి దఫా ఎరువులు అయినా వేయలేదని అన్నదాతలు ఆందోళన చెందారు రైతే దేశానికి వెన్నుముక రైతే రాజు రైతులు లేనిదే రాజ్యాలు ప్రభుత్వాలు ఉండవని గొప్పలు చెప్పిన కూటమి ప్రభుత్వం రైతు తిండి కోసం వరి పంట పండించిన రైతుకు కనీసం ఎరువులు కూడా సకాలంలో అందించకపోవడంతో రైతులు పంటలు ఎలాగ పండించుతామని మనస్థాపానికి గురవుతున్నారు రైతులు ఎకరాకి 10 12 వేలు చొప్పున. పెట్టుబడి ఖర్చు పెట్టామని వరి నాట్లు వేసి 20 రోజులు దాటిన ఎరువులు వేయకపోవడంతో ఉడిచిన దుబ్బులు ఎలా ఉన్నాయి ఇప్పుడు కూడా అలాగే ఉండడంతో వరి పంట దెబ్బతింటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి రైతులకి ఎరువులు ఇప్పించాలని కోరుచున్నారు.

శ్రీకాకుళం వార్త



## పశువైద్య కళాశాలలో ఘనంగా క్రీడా, తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

గరివిడి ఆగస్టు,29 ప్రభాతవార్త



స్థానిక పశువైద్య కళాశాలలో క్రీడా, తెలుగు భాషా దినోత్సవ వేడుకలు వేడుకగా జరిగాయి. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మక్కెన శ్రీను ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ రచయిత మానాపురం రాజా చంద్రశేఖర్, సిరియాల సన్యాసి రావు, ఓఎస్ ఏ డా.అంబేద్కర్, అసోసియేట్ డీన్ మక్కెన శ్రీను లు మాట్లాడుతూ తెలుగు భాష ఔన్నత్యాన్ని, ప్రాముఖ్యతను వివరించారు. క్రీడల ప్రాముఖ్యత తను వక్తలు వివరించారు. క్రీడల్లో రాణించాలని వారు కోరారు. వకృత్వ,ఆంగ్ల అనువాదంపై జరిగిన పోటీల్లో విజేతలగా నిలిచిన వివేక్, మానస,గౌతమ్,ప్రత్యుష, నీరజలకు బహుమతులు ప్రధానం చేశారు. ప్రొఫెసర్లు డా.మురళీ ధర్, డా. గంగునాయుడు, డా.మూల రవి, డా.సుధారాణి, డా.జ్యోతి, ప్రభృతులు పాల్గొన్నారు.

### గరివిడి ఉన్నత పాఠశాలలో..

గరివిడి ఉన్నత పాఠశాలలో క్రీడా, తెలుగు దినోత్సవ వేడుకలు ఘనంగా పాఠశాల హెచ్ ఎం.నిర్మల ఆధ్వర్యంలో జరిగాయి. విద్యార్థులు ప్రదర్శించిన క్రీడా విన్యాసాలు సభికులను ఆకట్టుకున్నాయి. గిడుగు రాం మూర్తి, ధ్యాన్ చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో క్రీడలు, తెలుగు ప్రాధాన్యతను వక్తలు వివరించారు. కార్యక్రమంలో తెలుగు నిష్ణాతులైన సాహితీ, యశోద, పిడి ఉదయ్ కుమార్, బంగార్రాజు, ఏ.సత్య శ్రీనివాస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్ను కలిసిన టిడిపి నేత రవిశేఖర్ దంపతులు

నెల్లిమర్ల, ఆగస్టు 29, ప్రభాతవార్త



విశాఖపట్నం పర్యటనకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబును పార్టీ ఆఫీసులో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పరిశీలకులు (విశాఖ ఉత్తర నియోజకవర్గం) సువ్వాడ రవిశేఖర్, మాజీ ఎంపీపీ విజయనగరం జిల్లా పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం సూపర్ సిక్స్ హామీలను వంద శాతం నెరవేర్చినందుకు లోకేష్ బాబుకి పుష్పగుచ్చం ఇచ్చి అభినందించారు.

## తవ్వేకొద్దీ అక్రమాలే : ఎమ్మెల్సీ



శృంగవరపుకోట,ఆగస్టు29, ప్రభాతవార్త

జిందాల్ వ్యవహారంలో తవ్వేకొద్దీ అక్రమాలు బయట పడు తున్నాయని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు ఆరోపించారు.శుక్రవారం మండలంలోని బొడ్డవరలో ఆయన నివాసంలో విలేఖరులతో మాట్లాడుతూ జిందాల్ వ్యవహారంలో రోజు తవ్వే కొద్దీ అక్రమాలు బయట పడుతున్నాయని తెలిపారు. భూములు తీసుకున్నప్పుడు సర్వేనెంబర్ లేకుండా 15 రోజుల్లో అభ్యంతరాలు తెలియజేయాలంటూ ఇచ్చిన ఏ1 నోటీసుల తీరును ఆయన ఎండగట్టారు. కిల్తం పాలెం, ముషిడిపల్లి గ్రామ పంచాయితీలలో ఇచ్చిన ఏ1 నోటీసులలో సర్వేనెంబర్లు మెన్షన్ చేయకుండా అభ్యంతరాలు తెలియజేయమనడం హాస్యాస్పదంగా ఉందన్నారు.జిందాల్ కంపెనీ,రెవెన్యూ సిబ్బంది కలిసి ఈకుట్రలో భాగస్వాములయ్యారని పేద రైతులు దగ్గర భూములు అన్యాయంగా తీసుకున్నారని ఆరోపించారు. భూములు తీసుకున్నప్పుడు పంచాయతీ సర్పంచులు, పెద్దలు కలిసి ఏవైతే తీర్మానాలు ఇచ్చారో వాటిని నెరవేర్చకుండా పక్కన పెట్టి కంపెనీకి నాటి అధికారులు నేటి అధికారులు కూడా వత్తాసు పలకడం దురదృష్టకరమన్నారు. అధికారులు చేసిన తప్పిదాలపై విచారణ చేసి రైతులకు న్యాయం చేయాలని ఎమ్మెల్సీ డిమాండ్ చేశారు.

## ఘనంగా తెలుగు భాష దినోత్సవ వేడుకలు..



శృంగవరపుకోట,ఆగస్టు29, ప్రభాతవార్త

తెలుగు బాష పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా తెలుగు బాష దినోత్సవ వేడుకలు మండలంలోని అన్ని స్కూల్,కళాశాల్లో శుక్రవారం అత్యంత ఘనంగా జరుపుకున్నారు. ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల,కౌముది స్కూల్, మండల పరిధిలో భవానీ నగర్ డాక్టర్ వరలక్ష్మీ స్కూల్లో ఘనంగా వేడుకలు జరిగాయి.ముందుగా ఏర్పాటు చేసిన గిడుగు రామ్మూర్తి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం గిడుగు రామ్మూర్తి తెలుగుబాషను ప్రాచుర్యంలోకి తీసుకువచ్చిన కృషి ప్రాధాన్యతను పలువురు కొనియాడారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ కేశవరావు పలువురు అధ్యాపకులు, డీవీఎల్ ప్రిన్సిపాల్ జానకీ దేవి, కౌముది స్కూల్ ప్రధానోపాధ్యాయులు శాంతి మహంతి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యంతో పంచాయతీ ఆదాయానికి గండి

మక్కువ ఆగస్టు 29 ప్రభాతవార్త



మక్కువ మేజర్ పంచాయతీలో వారపు సంత, రోజువారి మార్కెట్ ఆశీలు వసూలు చేయడానికి బహిరంగ వేలంకు సెప్టెంబర్ 8వ తారీఖున 11 గంటలకు నిర్వహించనున్నట్లు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీనివాస్ బెహరా ప్రకటన విడుదల చేశారు. వేలం పాటలో పాల్గొనాలి అనుకునేవారు పదివేల రూపాయలు ధరావత్తు, 1,50,000 పూచికత్తులు సమర్పించాల్సిందిగా తెలిపారు. అయితే 2025- 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వేలంపాట ఈ ఏడాది మార్చి నెలలో జరగాల్సి ఉండగా అప్పుడు ఉన్న అధికారులు నిర్లక్ష్య వైఖరితో వ్యవహరించడం వలన వేలంపాట నిర్వహణ జరగలేదన్నట్టు తెలిసింది. అయితే వేలంపాట నిర్వహించవలసిన అధికారులు నిర్లక్ష్య వైఖరి వలన పంచాయతీకి ఆదాయం కనీస ఆదాయం 150000 గండి పడిందని పలువురు చర్చించుకుంటున్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మందస బ్రాంచ్ (03121), శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్- 532242

**స్వాధీనత ప్రకటన** (చర / స్థిరాస్తుల కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నెం.3 ఆఫ్ 2002) ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మందస బ్రాంచ్ (కోడ్ - 03121), శ్రీకాకుళం జిల్లా** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) : 1. మెస్సర్స్ మేఘన క్యాష్యూ ఇండస్ట్రీస్,** ఎస్.నెం.24/4పి, రట్టి గ్రామం, బేతాళపురం పంచాయితీ, మందస మండలం, శ్రీకాకుళం జిల్లా - 532243. **2. శ్రీమతి దొక్కరి భవిష్య,** భర్త: ఆందాల డిల్లీ రావు, రట్టి గ్రామం, బేతాళపురం పంచాయితీ, మందస మండలం, శ్రీకాకుళం జిల్లా - 532243. **3. శ్రీమతి దొక్కరి భవిష్య,** భర్త : ఆందాల డిల్లీ రావు, హరిపురం, వీరభద్ర హరిపురం, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్ - 532243. **4. శ్రీ ఆందాల డిల్లీ రావు,** తండ్రి : ఆందాల లచ్చయ్య, ఎమ్. గంగువాడ, హరిపురం, బేతాళపురం, రట్టి, హరిపురం, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్ - 532243 వారు **తేది.15.04.2025** నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.7,83,526/-** (అక్షరాల ఏడు లక్షల ఎనభై మూడు వేల ఐదు వందల ఇరవై ఆరు రూపాయలు మాత్రమే) + **తేది: 16.04.2025** నుండి ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు మొదలగునవి కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.15-04-2025న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది. (డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత ఋణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు ఏవైనా చెల్లించినచో తీసివేయబడును).

ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4)కు అనుబంధమైన సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్మెంట్ రూల్సు నందలి రూలు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.25-08-2025న స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.15.04.2025** నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.7,83,526/-** (అక్షరాల ఏడు లక్షల ఎనభై మూడు వేల ఐదు వందల ఇరవై ఆరు రూపాయలు మాత్రమే) + **తేది.16.04.2025** నుండి ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మందస బ్రాంచ్ (కోడ్ - 03121), శ్రీకాకుళం జిల్లా** వారి ఛార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) యొక్క నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా అస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**ఆస్తుల వివరములు**

**పార్ట్-1:** శ్రీకాకుళం జిల్లాలో గల హైపోథికేషన్/ప్లెడ్జ్ లో ఉన్న కంపెనీ యొక్క ప్రస్తుత మరియు భవిష్యత్తు ప్లాంట్ & మెషినరీ & మొత్తం గూడ్స్, చరాస్తులు మరియు ఇతర ఆస్తులు, ప్రస్తుత మరియు భవిష్యత్తు వస్తువులు మరియు ఇతర ఆస్తులకు సంబంధించిన హక్కు పత్రాలు, అనగా బుక్ - డెట్స్, బకాయి మొత్తం, రావలసిన బకాయిలు, క్లెయిమ్లు, బిల్లులు, ఇన్వాయిస్లు, పత్రాలు, ఒప్పందాలు, ఎంగేజ్మెంట్స్, సెక్యూరిటీలు, పెట్టుబడులు మరియు హక్కులతో సహా.

**పార్ట్-2: స్థిరాస్తి వివరములు:** శ్రీకాకుళం జిల్లా, మందస సబ్-రిజిస్ట్రేషన్ పరిధిలో, మందస మండలం, బేతాళపురం గ్రామ పంచాయితీ, రట్టి గ్రామం వద్ద సర్వే నెం.24/4 లోని ఎ.1.04 సెంట్లు లోని పడమర వైపున ఎ.0.50 సెంట్లు ఏరియా విస్తీర్ణంలో నిర్మించిన మెస్సర్స్ మేఘన క్యాష్యూ ఇండస్ట్రీస్ అను పేరు గల జి.సి.ఐ షీట్ / ఆర్.సి.సి. స్లాబ్డ్ రూఫ్డ్ క్యాష్యూ ఫ్యాక్టరీ భవనం యావత్తు ఆస్తి రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.1046/2015, తేది.13.11.2015 ప్రకారం శ్రీమతి దొక్కరి భవిష్య గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు:** ఆందాల చిన్న లచ్చయ్య గారి భూమి, **దక్షిణం :** పూలారి లచ్చయ్య గారి భూమి, **పడమర:** రాజమార్గం, **ఉత్తరం :** ఆందాల పెద్ద లచ్చయ్య గారి భూమి.

తేది : 25-08-2025
ప్రదేశం : మందస

సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మందస బ్రాంచ్


































# విద్యార్థులే మన భవిష్యత్, ఆస్తి, సంపద!

విశాఖపట్నం, ఆగస్టు 29 ప్రభాతవార్త

విద్యార్థులే మన భవిష్యత్, మన ఆస్తి, సంపద అని.. భవిష్యత్ లో వచ్చే ఏఐ ఇండస్ట్రియల్ రివల్యూషన్ ను సద్వినియోగం చేసుకోవాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. విశాఖ రాడిసన్ బ్లూ రిసార్ట్ లో ప్రముఖ ఐటీ సంస్థ సైయెంట్ ఫౌండేషన్ సహకారంతో రూ.8 కోట్లు వెచ్చించి విశాఖ జిల్లా వ్యాప్తంగా 50 ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటుచేసిన ఏఐ(ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్) ల్యాబ్స్, స్టెమ్, రోబోటిక్స్ ల్యాబ్స్ ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ రోబో సాయంతో వర్చువల్ గా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విశాఖ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పెద్దఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. మిమ్మల్నందరినీ చూస్తుంటే నా స్కూల్ డేస్ గుర్తుకువస్తున్నాయి. నేను కూడా మీలా రౌడీని. మీలో ఎవరెవరు ఇంజనీర్లు, డాక్టర్లు, ఐఏఎస్, ఐపీఎస్, టీచర్, రాజకీయ నేతలు కావాలనుకుంటున్నారో చేతులు పైకి ఎత్తాలి. ఎంతమంది అంత్రపెన్యూర్స్ కావాలనుకుంటున్నారు? అంత్రపెన్యూర్ అంటే ఉద్యోగాలు కల్పించే వ్యక్తి. ఈ రోజు మనం ఇక్కడ సమావేశం అయ్యామంటే దానికి కారణం బీవీ మోహన్ రెడ్డి గారు. గురువు గారు నన్ను చిన్నప్పటి నుంచి చూశారు. నా అల్లరి పనులన్నీ చూశారు. 1991లో సైయెంట్ అనే కంపెనీకి ఆనాడు ఇన్ఫోటెక్ అని పేరుండేది. బీవీ మోహన్ రెడ్డి గారిని అందరూ ఇన్ఫోటెక్ మోహన్ రెడ్డి అని పిలిచేవారు. 1991లో ఇప్పుడున్న సైయెంట్ కంపెనీని స్థాపించి ఈ రోజు 16వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తున్న వ్యక్తి మోహన్ రెడ్డి . కేవలం మన దేశంలోనే కాకుండా 22 దేశాల్లో సైయెంట్ కంపెనీని నడిపిస్తున్నారు. ఆయన కంపెనీ సీఎస్ఆర్ నిధుల నుంచి సుమారు రూ.8కోట్లు వెచ్చించి 50 ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ ల్యాబ్స్ ను ఏర్పాటుచేసిన వ్యక్తి మోహన్ రెడ్డి.

## విద్యార్థులే మన భవిష్యత్.. భవిష్యత్‌లో ఏఐ ఇండిస్ట్రియల్ రివల్యూషన్ రాబోతోంది

ఏఐ వల్ల మనకేంటి ఉపయోగం అని అందరూ అనుకోవచ్చు. ఇక్కడున్న విద్యార్థులే మన భవిష్యత్. గతంలో పారిశ్రామిక విప్లవం వల్ల అనేక మందికి ఉద్యోగాలు వచ్చాయి. ఐటీ వల్ల దేశం, ప్రపంచంలో తెలుగువారికి మెరుగైన అవకాశాలు వచ్చాయి. ఇప్పుడు ఏఐ ఇండస్ట్రియల్ రివల్యూషన్ రాబోతోంది. ఈ ఏఐ వల్ల మన రెగ్యులర్ పనులను టెక్నాలజీ సాయంతో చేయవచ్చు.

## ఏఐ ద్వారా మనం ఎదుర్కొంటున్న ఏ సమస్యకైనా పరిష్కారం దొరుకుతుంది

ఏఐ ద్వారా మనం ఎదుర్కొంటున్న ఏ సమస్యకైనా పరిష్కారం దొరుకుతుంది. ఏఐ టెక్నాలజీ వినియోగించి ఎలాంటి మార్పు తీసుకురావచ్చో మనం ఒక్కసారి ఆలోచించాలి. చంద్రంపాలెం స్కూల్‌లో విద్యార్థులు ఏఐ వినియోగించి నీటిని మొక్కలకు ఏవిధంగా అందిచవచ్చో చూపించారు. సాంకేతిక పరిజ్ఞానం ఏవిధంగా మన జీవితాల్లో మార్పు తీసుకువస్తుందో వారు నాకు చెప్పడం జరిగింది. జీవితంలో అందరూ ఒక లక్ష్యం పెట్టుకోవాలి.

## కఠినమైన పనులు చేయాలంటే నాకు చాలా ఇష్టం

2019 ఎన్నికల్లో పోటీచేసి ఓటమి చవిచూశాను. ఓడిపోయిన రోజు నాలా బాధ, ఆవేదన కలిగింది. రెండో రోజు నుంచి నాలో కసి పెరిగింది. ఐదేళ్లు అక్కడే కష్టపడి 91వేల మెజార్టీతో ఆ సీటును నేను గెలుచుకున్నా. మనలో కసి చాలా అవసరం. విద్యాశాఖ వద్దని కూడా నాకు చాలామంది చెప్పారు. కఠినమైన పనులు చేయాలంటే నాకు చాలా ఇష్టం. విద్యాశాఖ తీసుకుని మార్పు తీసుకువస్తానని చెప్పా.

## ఉపాధ్యాయుల సహకారం వల్లే విద్యలో సంస్కరణలు తీసుకురాగలిగాం

ఉపాధ్యాయుల సహకారం వల్లే సంస్కరణలు తీసుకురాగలిగాం. ఇకపై కేవలం లెర్నింగ్ అవుట్ కమ్స్ పైనే మనం శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉంది. మన పిల్లలే మన భవిష్యత్, మన ఆస్తి, సంపద. నాన్ టీచింగ్ యాక్టివిటీస్ ను తగ్గించాలని ఇప్పటికే ఆదేశించాను. అసర్ నివేదిక గమనిస్తే.. దక్షిణ భారతదేశంలోనే లెర్నింగ్ అవుట్ కమ్స్ యావరేజ్‌లో ఏపీ దిగువన ఉంది.

## మన సమస్యలు మనమే పరిష్కరించుకుందాం..

విద్యా వ్యవస్థలో ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. రండి.. కలవండి.. మన సమస్యలు మనమే పరిష్కరించుకుందాం. మెరుగైన విద్యావ్యవస్థను రూపొందించుకుందాం. పిల్లలందరూ బాగా చదవాలి. ప్రపంచమే మీది. వేరే స్టోరీలు అవసరం లేదు. మోహన్ రెడ్డి గారే అనేక మందికి స్ఫూర్తి. అనుకున్నది సాధించే సత్తా మనందరిలో ఉంది. భవిష్యత్ లో సైంటిస్ట్ గా, ఒక డాక్టర్, ఐఏఎస్ అధికారిగా, ఐపీఎస్, కొంతమందైనా రాజకీయ నాయకులుగా ఎదగాలని కోరుకుంటున్నా.

## పాఠశాల విద్య బలోపేతం కోసం అడ్వైజరీ కౌన్సిల్‌కు మోహన్ రెడ్డి ఛైర్మన్‌గా ఉండాలని కోరుతున్నా..

తల్లిదండ్రులు గర్వపడే విధంగా విద్యార్థులు రాణించాలి. ఉపాధ్యాయులను మర్చిపోవద్దు. వారు క్రమశిక్షణ నేర్పించడం వల్లే నేను విద్యాశాఖ మంత్రిగా మీ ముందు ఉన్నా. ప్రభుత్వ విద్యా వ్యవస్థను ఏవిధంగా బలోపేతం చేయాలి, లెర్నింగ్ అవుట్ కమ్స్ ను ఎలా తీసుకురావాలనేది గురువు మోహన్ రెడ్డితో నేను చర్చించాను.

## రాబోయే రోజుల్లో ఏఐ వినియోగం పెరుగుతుంది

సైయెంట్ లిమిటెడ్ ఫౌండర్ ఛైర్మన్, బోర్డు మెంబర్ బీవీఆర్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. భవిష్యత్ లో ఏఐ వినియోగం పెరుగుతుంది. విద్యార్థులకు ఇప్పటి నుంచే నేర్పిస్తే భవిష్యత్‌లో బాగా రాణిస్తారు. అందుకే ఏఐ ల్యాబ్స్ ను పాఠశాలల్లో ఏర్పాటు చేస్తున్నాం.

## అంతకుముందు విశాఖ చంద్రంపాలెం జడ్పీ హైస్కూల్‌లో సైయెంట్ ఏఐ ల్యాబ్స్‌ను లాంఛనంగా ప్రారంభించిన మంత్రి

అంతకుముందు విశాఖ చంద్రపాలెం జడ్పీ హైస్కూల్ లో సైయెంట్ ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటుచేసిన ఏఐ, స్టెమ్, రోబోటిక్స్ ల్యాబ్స్ ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ లాంఛనంగా ప్రారంభించారు. ఏఐ, స్టెమ్, రోబోటిక్స్ టూల్స్ తో విద్యార్థులు రూపొందించిన పలు ప్రాజెక్టులను మంత్రి ఆసక్తిగా పరిశీలించారు. విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏఐ రోబోటిక్స్, స్టెమ్ రోబో, టింకర్ ఆర్బిట్స్, బేసిక్ బ్రెడ్ బోర్డ్ కిట్, ఏఐ ఎక్స్ ప్లోరర్ కిట్ లను పరిశీలించారు. వీటితో పాటు ప్రాజెక్ట్ కిట్, మెకాట్రాన్ కార్, స్మార్ట్ ఫార్మింగ్, రోబోటిక్ ఆర్మ్, డిజిటల్ డైస్ ప్రాజెక్టులను ఆసక్తిగా పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులు అరుణశ్రీ, భాగ్యలక్ష్మిలు రూపొందించిన స్మార్ట్ ఫార్మింగ్ ప్రాజెక్టును పరిశీలించి సదరు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సైయెంట్ లిమిటెడ్ ఫౌండర్ ఛైర్మన్, బోర్డు మెంబర్ బీవీఆర్ మోహన్ రెడ్డితో పాటు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, మంత్రులు డోలా బాలవీరాంజనేయస్వామి, కొండపల్లి శ్రీనివాసరావు, ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్సీలు గాదె శ్రీనివాసులు నాయుడు, వేపాడ చిరంజీవిరావు, ఇతర ఎమ్మెల్యేలు గణబాబు, వెలగపూడి రామకృష్ణ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఫిల్మ్ నగర్ భూ కేటాయింపుపై లోకేష్ హామీ

మధురవాడ, ఆగస్టు 29 ప్రభాతవార్త

వైజాగ్ ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ భూ కేటాయింపు దస్త్రంలో దొర్లిన పొరపాటు సరి చేస్తామని ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు. మధురవాడ వి కన్వెన్షన్ లో ఫిల్మ్ నగర్ ప్రతినిధులు శుక్రవారం లోకేష్ ను కలిశారు. ఫిల్మ్ ఇండస్ట్రీ విశాఖ రావాలనే ఉద్దేశంతో 2015లో ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ కు ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారని చెప్పారు. తిమ్మాపురం రామానాయుడు స్టూడియో వద్ద 5 ఎకరాల భూమిని లీజు పద్ధతిన ఏడాదికి రూ.10 లక్షలకు కేటాయించారు. అయితే లీజు గడువును ఆ ఉత్తర్వుల్లో ఎక్కడా పేర్కొనకపోవడంతో సాంకేతక సమస్య వచ్చింది. దీనిపై భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఇప్పటికే తనతో మాట్లాడారని.. లీజు గడువును నిర్దేశిస్తూ 5 ఎకరాల భూమిని కేటాయిస్తామని లోకేష్ ప్రకటించారు. లోకేష్ ను కలిసిన వారిలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ అధ్యక్షుడు చంద్రమౌళి ప్రసాద్ (కిన్ను), కోశాధికారి బాలాజీ, కమిటీ ప్రతినిధులు శ్రీహరి, హరివర్మ ఉన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత

నర్సీపట్నం ఆగస్టు 29 ప్రభాతవార్త

స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన ఆరుగురు లబ్ధిదారులకు మొత్తం రూ.2.40 లక్షల చెక్కులు అందజేశారు. ఇందులో గొలుగొండ మండలానికి 2, నాతవరం మండలానికి 1, మాకవరపాలెం మండలానికి 1, నర్సీపట్నం మండలం మున్సిపాలిటీకి 2 చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ప్రజలకు సహాయం చేయడం కూటమి ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యం. ముఖ్యమంత్రి సహాయనిధి పేద కుటుంబాలకు ఆపద సమయంలో ఉపయోగపడుతోంది. గత ఏడాది కాలంలో నర్సీపట్నం నియోజకవర్గంలో 65 మందికి పైగా లబ్ధిదారులకు సుమారు రూ.48.40 లక్షల సహాయం అందేలా చర్యలు తీసుకున్నాం అని అన్నారు. అనారోగ్యం లేదా ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్న వారికి ఇది ఉపయోగపడింది. ఇకపై కూడా ప్రతి అర్హుడికి ఈ సహాయం అందేలా నేను కృషి చేస్తాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సింహాచలం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో సి.సి. కెమెరాలు

సింహాచలం, ఆగస్టు 29, ప్రభాతవార్త

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి శుక్రవారం సింహాచలం ఆర్టీసీ కాంప్లెక్స్ సి.సి. కెమెరాలు, వాటర్ ఫ్లాంట్ ప్రారంభించారు. జిల్లాలో ప్రతిభ కనబర్చిన సిబ్బంది కి మంత్రి చేతులు మీదగా ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం విలేకురులు తో మాట్లాడుతూ రాష్ట్రము లో స్త్రీ శక్తి పథకం విజయవంతం అవుతుంది అని, స్త్రీ శక్తి పథకం రాష్ట్రము కి భారం కాదు అని బాధ్యత అని, రాష్ట్రము లో 2లక్షల, 40వేల మంది ప్రయాణం చేసారని, 96కోట్ల రూపాయలు ప్రభుత్వం చెల్లించింది అని అన్నారు. స్త్రీ శక్తి పథకం విజయవంతం అవ్వడంలో రాష్ట్ర ముఖ్యమంత్రికి, ఆర్టీసీ యాజమాన్యంకి, కార్మికులు దక్కుతుంది. గ్రామంలో తిరిగే పల్లెవెలుగు బస్సులో ఏసీ బస్సులో ప్రయాణం చేయాలి అనేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన అని, ఆర్టీసీ ప్రమోషన్‌లు కూడ త్వరలో పరిస్కారం కాబోతుంది అని, ఆర్టీసీ బస్సు కొరత ను కుడా అధికమించడానికి రాబోయే రోజుల్లో 2000 ఎలక్ట్రికల్ బస్సులు కొనుగోలు చేస్తాం అని తెలిపారు. స్త్రీ శక్తి పథకం వలన ఆటో డ్రైవర్‌లుకి ఉపాధి కోల్పయారు అని 20 దినాలులో కొత్త పథకంతో ముందుకి రావడానికి ముఖ్యమంత్రి ఆలోచన చేస్తున్నారు అని అన్నారు. ఈ.డి. బ్రహ్మానంద రెడ్డి, ఆర్. ఎమ్ అప్పలనాయుడు, సింహాచలం డిపో మేనేజర్ శరత్ బాబు, అసిస్టెంట్ మేనేజర్ జి వి ఆర్ మూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.




# రుషికొండ ప్యాలెస్‌ను సందర్శించిన పవన్‌కళ్యాణ్

విశాఖపట్నం, ఆగస్టు 29, ప్రభాతవార్త

విశాఖ పర్యటనలో ఉన్న జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శుక్రవారం గత ప్రభుత్వ హయాంలో రుషికొండపై నిర్మించిన ప్యాలెస్‌ను పరిశీలించారు. జనసేనకు చెందిన మంత్రులు ఎమ్మెల్యేలతో కలిసి రుషికొండ తిలకించారు. సంవత్సరానికి 7కోట్లు రాష్ట్రానికి ఆదాయం వచ్చే రుషికొండపై కోటి రూపాయలు కేవలం కరెంటుకే వెచ్చించే స్దితికి తెచ్చారని పేర్కొన్నారు. ఈ ప్యాలెస్ నిర్మాణంలో అవకతవకలు జరిగాయిని తెలుగుదేశం, జనసేన పార్టీలు గతంలో ఆరోపణలు చేశాయన్నారు. గతంలో హరిత రిసార్ట్స్ ఉన్నప్పుడు రూ.7కోట్ల ఆదాయం వచ్చేదని మంత్రి దుర్గేష్ తెలిపారు. నిర్వహణ కింద రూ.కోటి బకాయిలున్నాయన్నారు. ఎన్జీటీలో కేసు నడుస్తుందని అధికారులు తెలిపారు. రుషికొండ భవనంపై అసెంబ్లీలో చర్చ జరగాలని పవన్ సూచించారు.


















# 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ కూటమి ప్రభుత్వ లక్ష్యం!

విశాఖపట్నం, ప్రభాతవార్త

దార్శనిక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఎపిలోని కూటమి ప్రభుత్వం నాలెడ్జ్ బేస్డ్ ఎకానమీని నిర్మిస్తోంది... ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను 2047నాటికి డాలర్2.4ట్రిలియన్ డాలర్లకు చేర్చాలన్నది మా లక్ష్యం. ఈ ప్రయాణంలో చార్టర్డ్ అకౌంటెంట్లు కంట్రిబ్యూటర్లుగా మాత్రమే కాకుండా మార్గదర్శకులుగా నిలవాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఐసిఎఐ ఆధ్వర్యాన అర్థసమృద్ధి 2025 పేరిట వైజాగ్ కన్వెన్షన్స్‌లో జరిగిన సదస్సులో మంత్రి లోకేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ప్రతి పారిశ్రామిక విప్లవానికి రెండు పార్శ్వాలు ఉంటాయి, ప్రతి పారిశ్రామిక విప్లవం కొత్త అవకాశాలను సృష్టిస్తుంది, గతంలో ఐటి విప్లవం వచ్చినపుడు భారతదేశం అత్యధికంగా లబ్ధిపొందింది, అదేతరహాలో ప్రస్తుతం ఎఐ విప్లవంతో లబ్ధిపొందబోతున్నాం. రాజకీయ పార్టీగా మేం డిజిటల్ లైబ్రరీ, విశ్లేషణాత్మక సమాచారం కోసం ఎఐ వినియోగిస్తున్నాం, అసెంబ్లీలో అర్థవంతమైన చర్చల కోసం ఎఐ టూల్‌ను ఉపయోగిస్తాం. ఎఐ ఆధారిత గవర్నెన్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషిచేస్తున్నాం.

**ఈజ్ ఆఫ్ లివింగ్‌కు ప్రాధాన్యతనిస్తున్నాం**

ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా నినాదం. ఇందులో భాగంగానే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్నాం. రాయలసీమలోని అనంతపురంలో ఆటోమోటివ్, కర్నూలులో రెన్యువబుల్ ఎనర్జీ, చిత్తూరులో ఎలక్ట్రానిక్స్, ప్రకాశం జిల్లాలో సిబిజి, గుంటూరు కృష్ణా జిల్లాలో క్వాంటమ్ వ్యాలీ, గోదావరి జిల్లాల్లో ఆక్వా, ఉత్తరాంధ్రలో ఐటి, ఫార్మా, లాజిస్టిక్స్ పరిశ్రమలకు ప్రాధాన్యత నిస్తున్నాం (చార్టర్డ్ అకౌం టెంట్స్) నైతికతతో మెరుగైన పాలసీలను అమలు చేయడంలో మాకు సహాయం అందిం చాలి. పాలసీలను సరైన దిశలో నడిపించడంలో, అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడంలో ముఖ్యమైన పాత్ర పోషించాలి.

**భోగాపురం ఎయిర్ పోర్టుతో అనూహ్య అభివృద్ధి**

ఎపిలో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాల వల్ల గూగుల్, టిసిఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రఖ్యాత సంస్థలు విశాఖకు రాబోతున్నాయి. ఐసిఎఐ అంటే కేవలం బ్యాలెన్స్ షీట్లు సరిచూసే సంస్థ మాత్రమే కాదు, సమసమాజాన్ని నిర్మించే ఒక వేదిక. సిఎలు అంటే కేవలం ఖాతాపుస్తకాలను చూసే ఆడిటర్లు మాత్రమే కాదు, బాధ్యత, జవాబుదారీతనానికి ప్రతిరూపం.

**సిటీ ఆఫ్ డెస్టినీ మాత్రమే కాదు...**

మీరు కేవలం రికార్డు కీపర్లు మాత్రమే కాదు... భారతదేశ నిర్మాణ రూపశిల్పులు. విశ్వసనీయమైన గణాంకాలు ఉన్న దేశం అన్నివిధాల అభివృద్ధి సాధిస్తుంది. ఆ విశ్వాసానికి ప్రతిరూపం ఆడిటర్లు. ఈ సమావేశాన్ని సిటీ ఆఫ్ డెస్టినీ విశాఖపట్నంలో జరపడం సముచితమైన నిర్ణయం. ఆంధ్రప్రదేశ్ కు డీప్ వాటర్ పోర్టు, ఐటి, ఫార్మా, మెడిటెక్ పరిశ్రమలు మణిహారం లాంటివి.

**సంపదసృష్టి మార్గాలను అన్వేషించండి**

ఈరోజు దేశం మీ నుంచి ఆశిస్తున్నది కేవలం కంప్లయెన్స్ నివేదికలు మాత్రమే కాదు. ఎఐ ఆధారిత ఆడిట్లు, బ్లాక్ చెయిన్ ట్రాన్సపరెన్సీ, ఎన్విరాన్ మెంటల్, సోషల్ అండ్ గవర్నెన్స్ ఆధారిత సుస్థిర నివేదికలు, ప్రపంచ పెట్టుబడులు, రిస్క్ మేనేజ్ మెంట్, స్టార్టప్‌లు, ఎంఎస్ఎంఇలకు మార్గదర్శకత్వం వహించడం వంటి అంశాలపై దృష్టిసారించండి. సంపదను పరిరక్షించడమే కాదు... దానిని సృష్టించే మార్గాలను అన్వేషించండి. కంప్లయన్స్‌ను నిర్ధారించడమే కాకుండా పోటీతత్వాన్ని మరింత పెంచండి. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, పారదర్శకత, ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలతో ముందుకు సాగుతోంది. ఐటి, గ్రీన్ ఎనర్జీ, ఏరోస్పేస్, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తోంది. ఎంఎస్ఎంఇ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఐసిఎఐ ఉపాధ్యక్షులు ప్రసన్నకుమార్, సదరన్ రీజియన్ వైస్ చైర్మన్ ముప్పాళ్ళ సుబ్బారావు, ఐసిఎఐ విశాఖ బ్రాంచి ప్రతినిధులు అందవరపు శ్రీధర్, రామానాయుడు, పట్నాల లోకేష్, ఉజ్వల, లీలా వరప్రసాద్, గురుమూర్తి, రాంబాబు, సభ్యులు, వృత్తి నిపుణులు పాల్గొన్నారు.






















# ఏపీలో పుష్కలంగా..

విశాఖపట్నం, ఆగస్టు 29 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌ను ఫుడ్ ప్రాసెసింగ్, ఆక్వా, వ్యవసాయ ఆధారిత పరిశ్రమల గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వచ్చే ఐదేళ్లలో రూ.1 లక్ష కోట్ల పెట్టుబడులను ఈ రంగాల్లో సాధిస్తామని సీఎం పేర్కొన్నారు. శుక్రవారం విశాఖలో ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిర్వహించిన ఇండియా ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ సమ్మిట్‌కు ముఖ్యమంత్రి హాజరయ్యారు. వ్యవసాయ, అనుబంధ రంగాలను లాభదాయకంగా సుస్థిరంగా మార్చటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని సీఎం అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ప్రపంచ వ్యాప్తంగా ఈ పరిశ్రమ విలువ ప్రస్తుతం 8 ట్రిలియన్ డాలర్లుగా ఉందని.. భారత్ కూడా 2030 నాటికి 700 బిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా వేస్తోందని అన్నారు. ఈ రంగంలో భారత్ మరింత వేగంగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఫుడ్ ప్రాసెసింగ్ లో ఏపీ 9 శాతం వాటాతో 50 బిలియన్ డాలర్ల విలువను కలిగి ఉందని అన్నారు. అలాగే జీఎస్డీపీలో వ్యవసాయం సహా అనుబంధ రంగాల వాటా 35 శాతంతో రూ.5.19 లక్షల కోట్లుగా ఉందన్నారు. త్వరలోనే ఏపీ ఫ్రూట్ కేపిటల్ ఆఫ్ ఇండియాగా అవతరిస్తుందని.. దేశంలోని ఉత్పత్తిలో 25 శాతం వాటాకు చేరుకుంటామని సీఎం తెలిపారు. అలాగే 2.26 లక్షల హెక్టార్లలో ఆక్వా కల్చర్ సాగు చేస్తున్న ఆంధ్రప్రదేశ్ దేశానికి ఆక్వా హబ్ గా ఉందని స్పష్టం చేశారు.

**ఫుడ్ ప్రాసెసింగ్‌లో అవకాశాలు- ప్రోత్సాహకాలు**

ఆంధ్రప్రదేశ్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులకు అపారమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. అలాగే విస్తృతమైన మౌలిక సదుపాయాలు కూడా ఏపీ సొంతమని పెట్టుబడి దారులు, ఎగుమతిదారులకు వివరించారు. రాష్ట్రంలో 9 ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్కులు, 17 లక్షల మెట్రిక్ టన్నుల కోల్డ్ స్టోరేజ్, 33 లక్షల టన్నుల సరకు నిల్వ చేసేందుకు గోదాములు ఉన్నాయని అన్నారు. ఫుడ్, బెవరేజ్ యూనిట్లను ఏర్పాటు చేసుకునేందుకు అవకాశాలు కల్పిస్తూ 175 నియోజకవర్గాల్లో పారి శ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. చిత్తూరు, గుంటూరు, కోస్తాంధ్ర, విశాఖ జిల్లాల్లో పండ్లు, మసాలా దినుసులు, ఆక్వా, కోకో, కాఫీ క్లస్టర్లు ఉన్నాయని చెప్పారు.

**ఆహారపు అలవాట్లు- మారుతున్న జీవన శైలితో పెట్టుబడులకు అవకాశాలు**

ప్రజల ఆహారపు అలవాట్లు, మారుతున్న జీవనశైలితో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో అపారమైన అవకాశాలు వస్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. పెట్టుబడులకు ఇదే సరైన సమయం అని సీఎం పిలుపునిచ్చారు. ఈ రంగంలో వచ్చే ఎంఎస్ఎంఈలను కూడా ప్రోత్సహించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంపూర్ణ సహకారం అందిస్తున్నాయని అన్నారు.భారత్‌లో తయారయ్యే ఉత్పత్తులు అంతర్జాతీయ ప్రమాణాలతో గ్లోబల్ బ్రాండ్స్‌గా ఎదగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ఏపీలో ఫుడ్ ప్రాసెసింగ్ సహా వ్యవసాయాధారిత పరిశ్రమలకు సంబంధించిన పెట్టుబడులను ప్రోత్సహించేందుకు అమరావతిలో ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చాప్టర్ ఏర్పాటు కానుండటం సంతోషదాయ కమని ముఖ్యమంత్రి అన్నారు.

**ఏపీలో ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ పై చర్చలు**

ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఇండియా ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ సమ్మిట్ మూడో ఎడిషన్ లో ఏపీలో విలువ జోడించిన ఆహార ఉత్పత్తుల తయారీ, ప్రాసెసింగ్ చేసిన ఆక్వా ఉత్పత్తుల ఎగుమతులు తదితర అంశాలపై విస్తృత చర్చ జరిగింది. ఈ సమావేశానికి ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజ నేయ స్వామి, టీపీసీఐ చైర్మన్ మోహిత్ సింగ్లా, కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ కార్యదర్శి అవినాశ్ జోషి, రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ చిరంజీవి చౌదరి, ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సీఈవో జి. శేఖర్ బాబు, ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ డిప్యూటీ డైరెక్టర్ జెనరల్ డి. దాసు, జాయింట్ డైరెక్టర్ బాయ్ పాయ్, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ జీఎం హనుమా నాయక్, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పారి శ్రామిక ప్రతి నిధులు, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, ఎగుమతి దారులు, నిపుణులు హాజరయ్యారు.

# విశాఖ బీచ్‌లో డబుల్ డెక్కర్ బస్సులు

విశాఖపట్నం, ఆగస్టు 29 ప్రభాతవార్త

విశాఖలో పర్యాటకానికి మరింత ఆకర్షణ జోడిస్తూ డబుల్ డెక్కర్ బస్సులను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. విశాఖ బీచ్ రోడ్డులో హాప్ ఆన్- హాప్ అఫ్ డబుల్ డెక్కర్ పర్యాటక బస్సులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇవాళ జెండా ఊపి ప్రారంభించారు. ఆర్కే బీచ్ నుంచి తొట్లకొండ వరకు 16 కిలోమీటర్ల మేర పర్యాటక ప్రాంతాల్లో తిరగనున్న ఈ ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సుల్లో స్వయంగా ప్రజా ప్రతినిధులతో కలిసి సీఎం కొంత దూరం ప్రయాణించారు. బస్సు నుంచే బీచ్‌లో ఉన్న పర్యాటకులకు అభివాదం చేశారు. పర్యాటకులకు కొత్త అనుభవం కలిగేలా ఈ బస్సులో ప్రయా ణం ఉంటుందని సీఎం అన్నారు. టికెట్ ఛార్జీ రూ.500గా నిర్ణయించగా, అందులో సగం మొత్తాన్ని ప్రభుత్వం భరించనుంది. కేవలం రూ.250 లకే 24 గంటల పాటు హాప్ ఆన్ -హాప్ ఆఫ్ బస్సులో పర్యాటకులు ప్రయాణం చేయవచ్చని సీఎం చంద్రబాబు ప్రకటించారు. మరో వైపు గత పాలకులు విశాఖ ను రాజధాని చేస్తామని చెప్పినా, వారి అవసరం లేదని ప్రజలు తీర్పు ఇచ్చారని అన్నారు. రోడ్లపై గుంతలు పెట్టిన పాలకులు వాటిలోనే కొట్టుకుపోయారని విమర్శించారు. ప్రస్తుతం విశాఖ ఆర్థిక రాజధానిగా, ఆసియా టెక్నాలజీ హబ్‌గా ఎదగబోతోందని సీఎం చంద్రబాబునాయుడు ప్రకటించారు.

**మహిళలకు సురక్షిత నగరంగా విశాఖ**

మహిళలకు సురక్షిత నగరంగా విశాఖ ఎంపిక కావడం రాష్ట్ర ప్రజలందరికీ గర్వ కారణమని సీఎం తెలిపారు. ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై వంటి మెట్రో నగరాలతో పోటీ పడుతూ విశాఖ మహిళలకు సురక్షిత చిరునామాగా మారిందని పేర్కొన్నారు. జిల్లా ఇన్ఛార్జి మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, హోంమంత్రి వంగలపూడి అనిత, టూరిజం శాఖ మాత్యులు కందుల దుర్గేష్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు, వెలగపూడి రామకృష్ణ బాబు, విఎంఆర్డిఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, కార్పొరేషన్ల చైర్మన్లు, పాల్గొన్నారు.







# విశాఖలో ఆర్టీసీ బస్సు దగ్ధం

## షార్ట్ సర్క్యూట్‌తో జాతీయ రహదారిపై ప్రమాదం -డ్రైవర్ అప్రమత్తంతో తప్పిన ప్రాణ నష్టం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖలో ఆర్టీసీ బస్సు దగ్ధమైన ఘటన నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. శాంతి పురం వద్ద గల జాతీయ రహదారి వద్ద శుక్రవారం తెల్లవారు జామున ఈ ఘటన జరిగింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం జరిగినట్టు భావిస్తున్నారు. కూర్మన్నపాలెం నుంచి విజయనగరం వెళ్తున్న ఆర్టిసి బస్సు శాంతిపురం నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ జాతీయ రహదారి వద్దకు రాగానే బస్సు నుండి ఆకస్మాత్తుగా మంటలు చెలరేగా యి. అప్రమత్తమైన డ్రైవర్ బస్సును నిలిపివేసి ప్రయాణికులను కిందకు దింపేశారు. మంటలు వేగంగా వ్యాపించడంతో బస్సు పూర్తిగా దగ్ధమైంది. తామంతా పెను ప్రమాదం నుంచి బయట పడ్డామని ప్రయా ణికులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సంఘటన జాతీయ రహదారి వద్ద గల స్థానిక పెట్రోల్ బంకు పక్కనే జరగడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. బస్సులోని ఇంజిన్ నుంచి పొగలు వచ్చి తర్వాత మంటలు రావడం గుర్తించి ప్రయాణికులను అప్రమత్తం చేసి కిందకి దింపేసామని ఆర్టీసీ డ్రైవర్ తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సహాయంతో మంటలను అదుపులోకి తీసుకున్నారు.
















CLASSIFIEDS
VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, GONNABATTULA APPALA RAJU S/O PAIDAYYA, previously called GUNNABATTULA APPALA RAJU R/O 4-134, SIVALAYAM VEEDHI, RRV PURAM, VIZAG now changed my name from GUNNABATTULA APPALA RAJU to GONNABATTULA APPALA RAJU . Henceforth I will be called as GONNABATTULA APPALA RAJU for all purposes.
(Ro.No.20440)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

ఇండియన్ బ్యాంక్

సీతమ్మధార బ్రాంచ్
డి.నెం: 50-96-8/5, మొదటి అంతస్తు, ప్లాట్ నెం. ఎమ్ఐజి-23 ఎస్ఎఫ్ఎస్ స్కూల్ వెనుకవైపు, సీతమ్మధార, విశాఖపట్నం-530013.

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన**

"APPENDIX - IV-A" (రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డు క్రెడిటార్ అయిన ఇండియన్ బ్యాంక్, సీతమ్మధార బ్రాంచ్ వారికి ఋణగ్రహీత: శ్రీ కంటిమహంతి నాగేంద్ర, తండ్రి: కె.ఎల్. ప్రసాదరావు, డి.నెం. 50-1-57/2, ప్లాట్ నెం. 160, ఎయస్ఆర్ నగర్, సీతమ్మధార, విశాఖపట్నం-530013 మరియు సహ-ఋణగ్రహీత: శ్రీమతి కంటిమహంతి రాధిక, భర్త: కంటిమహంతి నాగేంద్ర, డి.నెం. 50-1-57/2, ప్లాట్ నెం. 160, ఎయస్ఆర్ నగర్, సీతమ్మధార, విశాఖపట్నం-530013 వారు తేది. 27.08.2025 నాటికి చెల్లించవలసిన బకాయి రూ. 2,48,55,880/- (అక్షరాల రెండు కోట్ల నలభై ఎనిమిది లక్షల యాభై ఐదు వేల ఎనిమిది వందల ఎనభై రూపాయలు మాత్రమే) + తేది 28.08.2025 నాటికి తదుపరి వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు ఇండియన్ బ్యాంక్, సీతమ్మధార బ్రాంచ్ అధీకృత అధికారిచే లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జ్‌చేసిన దిగువ వివరించిన స్థిరాస్తిని తేది. 30.09.2025న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలాగే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా పైన తెలిపిన ఋణగ్రహీత(లు) మరియు హామీదారులకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి :

| ఆస్తి యొక్క పూర్తి వివరణ | రిజర్వు ధర | ఇఎమ్‌డి (ధరావత్తు) | ఇ-వేలం తేది మరియు సమయం | ఆస్తిపై ఎన్‌కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| శ్రీ కంటిమహంతి నాగేంద్ర & శ్రీమతి కంటిమహంతి రాధిక గార్ల పేరున ఉన్న ఆస్తి : విశాఖపట్నం ఉమ్మడి రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, భీమునిపట్నం, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ యొక్క పరిధి, భీమునిపట్నం గ్రామం యొక్క సర్వే నెం.809 నందు విస్తీర్ణం 846 చ॥గు॥లు లేదా 707.365 చ॥మీ॥లులోని గ్రౌండ్ ఫ్లోర్ విస్తీర్ణం 2000 చ॥అ॥లు & మొదటి అంతస్తు విస్తీర్ణం 550 చ॥అ॥లుతో ఆర్‌సిసి ఇల్లు డి నెం.15-11-6, అసెస్‌మెంట్ నెం.1089000369, ఎలక్ట్రిసిటీ సర్వీస్ కనెక్షన్ నెం. 116680B005004682 తో కలదు. ఆస్తికి హద్దులు : డాక్యుమెంట్ ప్రకారం : తూర్పు : బీచ్ రోడ్డు, దక్షిణం: డోర్ నెం.15-11-18 గల ఆస్తి, పడమర : శ్రీ పి. అచ్యుత రావు గారి ప్రహరీ గోడ, ఉత్తరం : పి. మోహన రావు గారికి చెందిన డోర్ నెం.15-11-16 తో ఉన్న ఆస్తి. భౌతిక పరిశీలన ప్రకారం : తూర్పు : బీచ్ రోడ్డు, దక్షిణం : ఇతరుల ఆస్తి, పడమర : ఇతరుల ఆస్తి, ఉత్తరం : హోటల్ అతిథి బీచ్. | రూ. 3,88,41,000/- (అక్షరాల మూడు కోట్ల ఎనభై ఎనిమిది లక్షల నలభై ఒక్క వేల రూపాయలు మాత్రమే) | రూ. 38,84,100/- (అక్షరాల ముప్పై ఎనిమిది లక్షల ఎనభై నాలుగు వేల ఒక వంద రూపాయలు మాత్రమే) | తేది: 30.09.2025 సమయం: ఉ॥ 11 నుండి సా॥ 4 గం॥ల వరకు బిడ్ పెంపుదల మొత్తం: రూ.1,00,000/- (అక్షరాల లక్ష రూపాయలు) | బ్యాంక్‌కు తెలిసిన మేరకు లేదు |
| ఆస్తి ఐడి నెం.: IDIB30450024388 | | | | |
| ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించడానికి చివరి తేది మరియు సమయం: 29.09.2025 & సాయంత్రం 5:00 గం॥ల వరకు | | | | |

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ M/s PSB Alliance వారి వెబ్‌సైట్ www.psballiance.com నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్లకు సూచించడమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు M/s PSB Alliance హెల్ప్ డెస్క్ నెం. 8291220220 మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్ లైన్ నెంబర్లను సంప్రదించండి. M/s PSB Alliance రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి psba@psballiance.com మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి https://ebkray.in/eauction-psb/bidder-registration సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫొటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://ebkray.in ను సందర్శించండి మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరాలకోసం హెల్ప్ లైన్ నెంబర్ 8291220220 నందు సంప్రదించండి. https://ebkray.in/eauction-psb/bidder-registration లో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి చూడగలరని బిడ్డర్లకు సూచించడమైనది.

గమనిక: ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంప్ డ్యూటీ, బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరాలు మరియు చట్టపరమైన / నాన్ స్టాట్యుటరీ బకాయిలు, పన్నులు, అసెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరాలు విజయవంతమైన బిడ్డరు/కొనుగోలుదారే భరించవలెను.

ప్రదేశం: విశాఖపట్నం, తేది: 28.08.2025
సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

